అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 30-1-2024

సంపుటి : 10 | సంచిక : 29 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

మోడీని మించిన నటుడు లేడు
ప్రకాశ్ రాజ్



3లో..

బీహార్‌లోకి రాహుల్ యాత్ర
నేడు భారీ ర్యాలీ, మహాకూటమి నాయకుల హాజరు



13లో..

FEBRUARY 27న రాజ్యసభ ఎన్నికలు
షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

- 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు ఎన్నిక
- తెలంగాణ, ఏపీలో మూడేసి స్థానాలు ఖాళీ

తెలంగాణ నుంచి వీళ్లే

తెలంగాణ నుంచి మొత్తం 7 రాజ్యసభ స్థానాలుండగా.. ప్రస్తుతం మూడు ఎంపీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఇందులో బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ రావు, వద్దిరాజు రవిచంద్రల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. అయితే ఈ ...13లో

ఆంధ్రప్రదేశ్ నుంచి వీళ్లే...

ఆంధ్రప్రదేశ్ నుంచి సిఎం రమేష్(బీజేపీ), కనకమేడల రవీంద్ర కుమార్(టీడీపీ), వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి(వైసీపీ)ల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనుంది. ఏపీలో పార్టీల బలాబలాలను పరిగణనలోకి తీసుకుంటే మూడు స్థానాలను వైసీపీనే సొంతం చేసుకునే అవకాశముంది. ఇదే ...13లో



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

త్వరలో ఖాళీకానున్న రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 15 ఆఖరు తేదీ. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16, నామినేషన్ల ఉపసంహరణకు 20 చివరి తేదీ. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల ...13లో

అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపులు వేగవంతం

మెడికల్ కాలేజీ ఉన్న ప్రతి చోటా నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు

పూర్తి స్థాయిలో సేవలందించేలా బీబీనగర్ ఎయిమ్స్ : వైద్యారోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంబంధించిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును అత్యవసర పరిస్థితిలో సరైన వైద్యం అందించేందుకు వీలుగా ఒక యూనిక్ నెంబర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఈ కార్డుతో ఆరోగ్యశ్రీని అనుసంధానం చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆయన కోరారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతున్నదని తెలిపారు.



సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చోంగ్తు, కమిషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి పాల్గొన్నారు.

వరంగల్, ఎల్బీనగర్, సనత్ నగర్, అల్వాల్‌లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా చూసేందుకు మెడికల్ కాలేజీలను ఆస్పత్రులకు అనుసంధానం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇంకా ప్రారంభానికి నోచుకోని మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని అధికారులకు సూచించారు.

బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం అన్నారు. ఆ ఆస్పత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ ...5లో

రేపటి నుంచి బడ్జెట్ సమావేశాలు



నేడు అఖిలపక్ష భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వ చివరి పార్లమెంట్ (బడ్జెట్) సమావేశాలు జనవరి 31 (రేపటి) నుంచి జరుగనున్నాయి. ఈ క్రమంలో కేంద్రం నేడు (మంగళవారం) అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశముంది. ఇవి లోక్‌సభ చివరి సమావేశాలు. జనవరి 31న ప్రారంభమై.. ఫిబ్రవరి ...13లో

విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ఉద్వాసన
నిబంధనలకు విరుద్ధంగా ఉన్నారని పేర్కొన్న ప్రభుత్వం

- 11 మందిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ
- కొత్త డైరెక్టర్లను నియమించే వరకూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో నియమితులైన 11 మంది విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ప్రభుత్వం ఉద్వాసన పలికింది. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(టీఎస్ఎస్‌పీడీసీఎల్)కు చెందిన ఏడుగురు, తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన ఐదుగురు డైరెక్టర్లను తొలగిస్తూ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్ల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు 18, 45 ప్రకారం వారి పదవీ కాలం రెండేండ్లుగా పరిగణిస్తారు. సంస్థ అవసరాల దృష్ట్యా ఆ కాలాన్ని ఒక సంవత్సర చొప్పున రెండు సార్లు పొడగించడానికి అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఏ డైరెక్టరయినా గరిష్టంగా 4 ఏండ్లకు మించి పదవిలో కొనసాగడానికి వీలు లేదు. అయితే గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వారి పదవి కాలాన్ని ఇష్టానుసారంగా పొడిగించింది. సదరన్ సంస్థకు చెందిన టి.శ్రీనివాస్, నార్తన్ సంస్థకు చెందిన బి.వెంకటేశ్వర్ల నియామకమే నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ప్రభుత్వం పేర్కొంది. వారు ఏకంగా పదేండ్లకు పైగా కొనసాగుతున్నారని తెలిపింది. వీరిద్దరి తర్వాత జె.శ్రీనివాస్ రెడ్డి తొమ్మిదేండ్ల రెండు నెలలు పదవిలో ఉన్నారు. జి.పర్వతం, సీహెచ్. మదన్‌మోహన్ రావు, ఎస్.స్వామిరెడ్డి, పి.మోహన్‌రెడ్డి, పి.సంధ్య, పి.గణపతి ఐదేండ్ల ...13లో

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ల ముట్టడి
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీలు

- మెస్‌చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్
- అధికారులకు వినతులు

వివరాలు 3లో..



పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
ఉప ముఖ్యమంత్రికి ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సోమవారం హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, విశ్వవిద్యాలయాలకు జూన్ నుంచి డైట్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయలేదని తెలిపారు. తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ. 7,200 స్కాలర్‌షిప్, ఫీజు ...3లో

ప్రక్షాళనలో భాగంగా నూతన కమిటీలు
బలోపేతం కోసం బీఆర్ఎస్ నిర్ణయం

- కీలకాంశాలపై అధ్యయనం కోసం రీసెర్చ్ వింగ్స్
- ప్రభుత్వ నిర్ణయాలు, వైఫల్యాలపై సమీక్షకు ప్రత్యేక టీమ్‌లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై సమీక్షల అనంతరం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధిష్టానం.. పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు సన్నద్ధమవుతున్నది. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఉన్న పలు కమిటీల్లో మార్పులు చేర్పులు చేయనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



సీనియర్లు, ముఖ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపీ ఎన్నికల సన్నద్ధత కోసం ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను పూర్తి చేసిన గులాబీ పార్టీ.. ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షలను నిర్వహిస్తోంది. వీటికి సమాంతరంగా నూతన కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ముఖ్యంగా నైపుణ్యాలున్న యువత ...13లో



ప్రమాణ స్వీకారం కోసం ఎమ్మెల్సీల

ఎదురు చూపు
సమాచారం లేకుండానే వచ్చారు : మండలి చైర్మెన్ గుత్తా

- ఆరోగ్యం బాగా లేకపోవడంతో మండలికి రాలేక పోయానంటూ వివరణ
- సోషల్ మీడియాలో ఈ అంశమే హాట్ హాట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనేది చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఆ ఇద్దరు మండలిలో రెండు గంటలకు పైగా ఎదురు ...13లో

అటవీ, రెవెన్యూ భూసమస్యలు కొలిక్కి వచ్చేనా?
ధరణి కమిటీ నిర్ణయించిన ఉమ్మడి సర్వేపై అనుమానాలు

- గతంలోనూ ఫలితమివ్వని జాయింట్ సర్వే
- సమగ్ర భూ సర్వేనే పరిష్కారం అంటున్న నిపుణులు
- కమిటీ సభ్యుల మధ్య కొరవడిన సమన్వయం
- మధ్యంతర నివేదిక మరింత ఆలస్యమయ్యే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టా ఉంది. కాని మోఖమీద భూమి లేదు. ఎందుకంటే ఈ భూమి మాదంటూ అటవీ అధికారులు సదరు పట్టాదారున్ని తరిమి, కందకం తవ్వి కంచె కట్టారు. ఎదురు తిరిగితే కేసులు పోలీసు స్టేషన్లు.. అయినా పంచాయితి తెగలేదు. చివరికి ఉమ్మడిగా రెండూ శాఖల అధికారులు సర్వే చేపట్టారు. ఇది మా భూమని రెవెన్యూ శాఖ

- కమిటీ తీరుపై సర్కార్ అసంతృప్తి

అధికారులు, ఇది మా భూమని అటవీ శాఖ అధికారులు.... మా సర్వే కరెక్టంటే... మా సర్వే కరెక్టని ఇరు వర్గాల వాదులాట... పాతికేండ్ల క్రితం పలు గ్రామాల్లో అటవీ రెవెన్యూ భూ వివాదాల పరిష్కారం కోసం చేపట్టిన జాయింట్ సర్వే సంగతులివి.... కొంత మంది స్థానిక అధికారులను మేనేజ్ చేసుకుని ఉపశమనం పొందారే తప్ప ఇప్పటికీ గ్రామాల్లో సమస్య అలాగే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ ఈ సమస్య పరిష్కారానికి గతంలో విఫలమైన ఉమ్మడి సర్వేనే చేపడుతామని ప్రకటించింది. ఈ సర్వేపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమగ్ర భూ సర్వే చేపడితే గాని సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావని భూ ...13లో





అప్రమత్తంగా

లేకుంటే
కేరళలోనూ మణిపూర్ తరహా హింస

- మోడీ పాలనలో అంతా వినాశనమే
- వారు చెప్పేవన్నీ అబద్ధాలే
- పేదరికం, నిరుద్యోగం, రుణభారం పెరిగిపోతున్నాయి : రాజకీయ ఆర్థికవేత్త పరకాల హెచ్చరిక

వివరాలు 5లో..

ఈవీఎంలను రద్దుచేసి బ్యాలెట్లను పునరుద్ధరించాలి

- కే.శ్యాం ప్రసాద్, డైరెక్టర్ జనరల్ (ఐఐఎస్)



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం)లను రద్దు చేసి బ్యాలెట్లను పునరుద్ధరించాలని ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ కె.శ్యామ్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాటి వినియోగంపై సాంకేతికంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈవీఎంల వినియోగంపై ఎన్నికల సంఘం పునరాలోచించాలని కోరారు. అగ్రరాజ్యమైన అమెరికాతో పాటు నిరుపేద దేశమైన బంగ్లాదేశ్‌లాంటి చిన్న చితక దేశాలు సైతం బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఎలక్షన్ కమిషన్ ఈవీఎంలపై వస్తున్న సందేహాలను నివృత్తి చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతుందని అన్నారు. దేశంలోని ప్రసిద్ధ ఐఐటీలకు చెందిన సాంకేతిక నిపుణులతో నాణ్యత, భద్రతపై పరీక్ష చేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టంలో మార్పులు తేవాలని సూచించారు. వీటి సాధన కోసం

ఈ నెల 31న ఇందిరాపార్కు వద్ద ఒక రోజు నిరసన దీక్ష చేపడుతున్నట్టు వెల్లడించారు. ప్రజాస్వామ్య వాదులు తన ఆందోళనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనాథ్, ఆనందరావు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ పేరుతో నకిలీ ఎఫ్‌బీ ఖాతాలు

- సైబర్ క్రైమ్‌లో కేసు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోజుకో తీరులో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు సృష్టించారు. రెండు అకౌంట్లను సృష్టించిన దుండగులు డబ్బులు వసూలు చేసేందుకు పలువురికి షేర్ చేశారు. వెంటనే గుర్తించిన అధికారులు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీఎస్ ఏసీపీ మారుతి ఆదేశాలతో సోమవారం కేసు నమోదు చేసిన అధికారులు నకిలీ ఖాతాలను తొలిగించారు. ఐపీ అడ్రస్‌ల ఆధారంగా విచారణ ప్రారంభించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో సమాచారం పంపించినా, షేర్ చేసినా వాటిని క్లిక్ చేయొద్దని ఏసీపీ సూచించారు. ఎవరైనా డబ్బులు పంపించాలని కోరితే వెంటనే అనుమానించాలని, అలాంటి ఖాతాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు.

హామీలు వంద రోజుల్లో అమలు

- సునీతా పాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఏఐసీసీ మీడియా ఇన్ ఛార్జి సునీతా పాల్ తెలిపారు.

సోమవారం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు కాకముందే తమ పార్టీపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని ఎద్దేవా చేశారు.

పదేండ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలంటూ మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. అధికారం పోవడంతో ఆయన మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని చురకలంటించారు.

బీజేపీతో బీఆర్ఎస్‌కే అవగాహన

- జ్ఞాన సుందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీతో బీఆర్ఎస్‌కే అవగాహన ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ మత రాజకీయాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ యాత్ర చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ వాస్తవాన్ని విస్మరించి కాంగ్రెస్, బీజేపీకి అవగాహన ఉందంటూ కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తమ మధ్య అవగాహన ఉంటే కాంగ్రెస్ నాయకులపై ఈడీ కేసులు ఎందుకు నమోదు చేస్తుంది? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు, బీజేపీకి మధ్య అవగాహన ఉండటం వల్లే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై నమోదు చేసిన లిక్కర్ కేసు ముందుకెళ్లడం లేదని విమర్శించారు.

హామీలు అమలు చేయకుండా ఆటోల్లో డ్రామాలు

- భవాని రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీరెడ్డి విమర్శించారు.

సోమవారం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. తమ హయంలో30 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామంటూ ఎమ్మెల్సీ కవిత చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పదేండ్లుగా ఏమీ చేయని మాజీ మంత్రి కేటీఆర్ ఆటోల్లో తిరుగుతూ డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు.

మధుయాష్కీ మాటలు అర్థరహితం

- గెల్లు శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ ఫాం హౌజ్‌పై దాడులు చేస్తామంటూ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మాట్లాడటం చాలా దారుణమని టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఆయన మాటలు అర్థరహితమంటూ కొట్టిపారేశారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ మీడి యాతో మాట్లాడారు.

కాంగ్రెస్ నేతల తీరు మారకపోతే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలే వారికి కర్రుకాల్చి వాత పెడతారంటూ హెచ్చరించారు. కేసీఆర్ ఫాం హౌజ్‌ను ముట్టుకుంటే ముక్కలు ముక్కలు చేస్తామంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌తో పాటు ఆయన మంత్రివర్గ సహచరులు ఇలాంటి విమర్శలు మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని కోరారు.

అది కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనం

- బీఆర్ఎస్ సీనియర్ నేత రావుల శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు రకరకాలుగా మాట్లాడటం వారి అహంకారానికి నిదర్శనమని బీఆర్ఎస్ సీనియర్ నేత, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మాటలు కాంగ్రెస్ అధికారానికి నిదర్శనమంటూ కొట్టిపారేశారు. బీఆర్ఎస్‌కు చెందిన నేతలను, కార్యకర్తలను అవమానించటం మంత్రులకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అలవాటైపోయిందని విమర్శించారు. పోలీసులు సైతం ప్రయివేటు సైన్యంలా కాంగ్రెస్‌కే వత్తాసు పలుకుతున్నారంటూ విమర్శించారు. ఇప్పటికైనా సందీప్ రెడ్డిపై దౌర్జన్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

నార్సింగిలో డ్రగ్స్ కలకలం

- యువతి నుంచి 4 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా నార్సింగిలో డ్రగ్స్ పట్టుబడింది. ఓ యువతి వద్ద పోలీసులు 4గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకు న్నారు. అయితే ఈమెకు టాలీవుడ్ హీరోతో పరిచయం ఉన్నట్టు తెలు స్తోంది. నార్సింగి ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగర శివారు కోకాపేట్‌లోని ఓ అపార్టుమెంట్‌లపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో లావణ్య అనే యువతిని పోలీసులు అదుపులోని తీసుకుని విచారించగా ఆమె వద్ద 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ లభించింది. గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి నగరంలో విక్రయిస్తున్నట్టు గుర్తించారు. అయితే నిందితురాలు ఓ టాలీవుడ్ హీరో ప్రియురాలిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమెకు సినీ ఇండస్ట్రీలో ఎంత మందితో పరిచయాలు ఉన్నాయి అనే విషయంపై కూపీ లాగుతున్నారు. లావణ్యను రిమాండ్‌కు తరలించారు.

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ల ముట్టడి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీలు మెస్‌చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ : అధికారులకు వినతులు



నల్లగొండ లో


కరీంనగర్‌లో

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం కలెక్టరేట్లను ముట్టడించారు. భారీ ప్రదర్శనలు నిర్వహించారు. వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లుఅద్దె భవనంలో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

నవతెలంగాణ- విలేకరులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాల నుంచి నూతన కలెక్టరేట్ భవనం వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట బైటాయించారు. లోనికి అనుమతించాలని నినాదాలు చేయడంతో పోలీసులు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం కలెక్టర్ ప్రియాంక అలాకు సమస్యలపై మెమోరాండం అందజేశారు.

నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం కలెక్టర్ హరిచందన దాసరికి వినతిపత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. విద్యారంగ సమస్యలపై అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్‌లో తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీసి, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా అనంతరం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి నేతృత్వంలో అధ్యక్షుడు లెనిన్ గువేరా, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య తదితరులు వినతిపత్రం అందజేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి.. ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ములుగు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌తోపుకు వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు.


మహబూబ్‌నగర్‌లో


భువనగిరిలో

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ వసతిగృహాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని కోరారు. పెరిగిన ధరలకనుగుణంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. హాస్టళ్ల మరమ్మత్తుల భాధ్యతను గురుకులాల తరహాలో ఇంజినీరింగ్ శాఖకు ఇవ్వాలని సూచించారు. ప్రీమెట్రిక్ విద్యార్థులకు నెలకు రూ.రెండు వేలు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.నాలుగు వేలు వృత్తి విద్యా, విశ్వవిద్యాలయ విద్యార్థులకు నెలకు రూ.ఐదు వేలు అందించాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వందెకరాల భూమిని హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 55ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



రాముని పేరిట రాజకీయాలా..?

- అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాహుల్ మాటను నిజం చేయడానికి కసరత్తు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ - ముషీరాబాద్

"రాముడు అందరి దేవుడు. కానీ, మతం పేరిట ప్రజలను విభజించి.. రాముడి పేరిట రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని రాంనగర్ వీఎస్టీ ఫంక్షన్ హాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరి కోసం పని చేసే వారిని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తే హైదరాబాద్‌కు అవమానం అన్నారు. అన్ని వర్గాలు, మతాలకు చెందిన.. అందరి కోసం పనిచేసే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. స్వేచ్ఛగా, స్వతంత్రంగా, ధైర్యంగా బతుకొచ్చన్న నమ్మకాన్ని కల్పించే విధంగా లా అండ్ ఆర్డర్‌ను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆస్తులు సృష్టించి ప్రపంచ పర్యాటక కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తే.. విలువైన భూములను గత బీఆర్ఎస్ పాలకులు కొల్లగొట్టారని విమర్శించారు. విలువైన భూములను ఆక్రమించుకుని, లక్షల కోట్ల రూపాయల దోపిడీ చేసి ఫామ్‌హౌజ్‌లు కట్టుకోవడం తప్ప హైదరాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. అది సరిపోనట్టు అధికారం కోల్పోగానే కాంగ్రెస్ ప్రభుత్వంపైన బీఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా నోరు పారేసుకుంటున్నారన్నారు. పరిపాలించే నాయకులు ప్రజలకు ఆదర్శవంతంగా ఉండాలే తప్ప వీధి రౌడీల్లా మాట్లాడటం ఏం సంస్కారం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి నాణ్యమైన కరెంటు ఉత్పత్తి అయ్యేవిధంగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. దేశంలో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి పునాదులు వేసిందే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని వెల్లడించారు. బీసీ జనగణనపై క్యాబినెట్, అసెంబ్లీలో చర్చించి తీసుకుంటామని ప్రకటించారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే బీజేపీకి వేసినట్టే అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ యాదవ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడం సంతోష్‌కుమార్, ఏఐసీసీ మాజీ సభ్యులు ఆడం ఉమాదేవి, నాయకులు ఆడం సృజన్, వాజీద్ హుస్సేన్, అభిషేక్, బ్రహ్మాజీ, గణేష్, రవికుమార్, హిందమతి, అనిత, ఉదయ్‌కాంత్, ఎలిజబెత్, దీపక్ జాను పాల్గొన్నారు.

విద్యుత్‌పై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

- గతేడాది కంటే ఈ సారి ఎక్కువ సరఫరా చేశాం
- వేసవిలో విద్యుత్ కొరత లేకుండా చర్యలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యుత్ సరఫరాపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తాము అధికారం చేపట్టినప్పటి నుంచి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం చీకట్లో ఉండాలని కలలు కంటున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా వీరుల నిజ స్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2023 డిసెంబర్‌లో ప్రతి రోజు సగటున 207.7 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామనీ, 2022 డిసెంబర్‌లో సగటున 200 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా చేశారని చెప్పారు. 2024 జనవరి 1 నుంచి 28 వరకు, రాష్ట్రంలో సగటున 242.43 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. గతేడాది ఇదే కాలంలో సగటున 226 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా అయ్యిందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు విద్యుత్తు డిమాండ్‌ను తీర్చడానికి తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ రాష్ట్రాలతో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం 1200 మెగావాట్ల విద్యుత్‌ను ముందస్తుగా రిజర్వు చేసుకున్నామని చెప్పారు. వారికి కొరత ఉన్నప్పుడు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తుగా నిర్వహణ పనులు పూర్తి చేశామని తెలిపారు. విద్యుత్ సరఫరా విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలు, వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆ ఉద్యోగులకు కనీస వేతనమివ్వాలి

- కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్రశిక్ష,గిరిజన సంక్షేమ కాంట్రాక్టు ఉద్యోగులపై టీఎస్‌యూటీఎఫ్
- పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి
- పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి
- బీసీ గురుకులాల పనివేళలు మార్చాలి : ఉపముఖ్యమంత్రి భట్టికి వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యాశాఖలో కేంద్ర ప్రాయోజిత పథకం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు (యూఆర్ఎస్), సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖలో సీఆర్టీలకు కనీస వేతనాలను అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి, సీనియర్ నాయకులు పి మాణిక్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును కూడా అమలు చేయలేదని తెలిపారు. వచ్చేనెలలో జరిగే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పీఏబీ) సమావేశంలో సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ వారు పనిచేస్తున్న పోస్టుకు మినిమం టైం స్కేల్/బేసిక్ పే అమలు చేసేలా ప్రతిపాదనలను సమర్పించి ఆమోదింపజేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీలకూ బేసిక్ పే ఇవ్వాలని సూచించారు. ట్రెజరీలో ఆమోదం పొంది ఏడాది కాలంగా ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని కోరారు. బీసీ గురుకులాల పనివేళలు ఇతర గురుకులాలతో సమానంగా మార్చాలని సూచించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కా రానికి ప్రయత్నిస్తానంటూ ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

సందీప్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి తీరు దారుణం

- ఖండించిన కేటీఆర్, హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి జిల్లా జడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించిన తీరు సరికాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సందీప్ రెడ్డిపై మంత్రి నోరు పారేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు.

కోమటిరెడ్డి అహంకారంతో అన్న మాటలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సందీప్ రెడ్డిని అడ్డగోలుగా దూషించడం తగదని వారు పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి తక్షణం ఆయనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న రైతు బంధు అడిగిన రైతులను చెప్పులతో కొట్టాలంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యానించటం ఆయన అహంభావానికి నిదర్శనమని కేటీఆర్, హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

- ఎస్సీ,ఎస్టీ,బీసీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు : సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రత్యేక రాయితీలు కల్పిస్తామన్నారు. పరిశ్రమలు, ఐటీ శాఖపై సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కొన్ని చిన్న, మధ్య తరగతి ఐటీ సంస్థలు, యానిమేషన్, గేమింగ్, వీఎక్స్‌ఎఫ్ సంస్థలకు ప్రోత్సాహకాలు అందించేలా బడ్జెట్ కేటాయింపులుంటాయని వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమల వ్యాప్తి జరుగుతున్న నేపథ్యంలో డ్రై పోర్టుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువుల ఎగుమతులు పెంచుకోవడానికి డ్రై పోర్టుల ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పరిశ్రమల భూ కేటాయింపులపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటు కోసం రైతుల నుంచి సేకరిస్తున్న భూమికి పరిహారం సముచితంగా ఇస్తామన్నారు. లిడ్ క్యాప్‌ను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. దీని పునరుద్ధరణకు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో లెదర్ పార్కుల ఏర్పాటుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఇండస్ట్రియల్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు కనెక్టివిటి పెరిగి రవాణా సమస్య లేకుండా ఉండటంతోపాటు ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో పారిశ్రామికవేత్తలకు చేసే భూ కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం దీన్ని విస్మరించిందన్నారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు ఉపాధి కల్పన పెంచడమే ప్రధానమైన ఆలోచనతో నూతన ఎంఎస్ఎంఈ విధానాన్ని తెస్తున్నామని చెప్పారు. చిన్నస్థాయి నుంచి మధ్య స్థాయి ఉండే పారిశ్రామికవేత్తలను ఆదుకోవాలంటే నూతన ఎంఎస్ఎంఈ విధానంలో ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నూతన ఎంఎస్ఎంఈ విధానం ఆర్థిక స్వావలంబన తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తొమ్మిది జిల్లాల్లో నూతనంగా ఇండస్ట్రియల్ జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికీ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించబోతున్నామనీ, ఇప్పటికే ఫైబర్ కేబుల్ పనులు 90 శాతం పూర్తయ్యాయని వివరించారు. గ్రామ పంచాయతీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవల ఉపయోగం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాల్లో ఏర్పాటవుతున్న ఐటీ హబ్‌ల్లో సంస్థలను ఏర్పాటు చేసేలా తోడ్పాటునందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, టీఎస్ఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల శిక్షణను రెండు వారాల్లోగా పూర్తి చేయండి

మాస్టర్ ట్రైనర్లకు సీఈవో వికాస్‌రాజ్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పీఓలు, ఏపీఓలకు మినహా అన్ని రకాల శిక్షణలను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని మాస్టర్ ట్రైనర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. డీఎల్ఎంటీల కోసం సోమవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో వచ్చిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పొరపాట్లు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. డేటా ఎంట్రీ, స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలు, వీవీపాట్ల తరలింపు, పోలింగ్ తర్వాత వాటిని మళ్లీ సరైన స్థలంలో సురక్షితంగా ఉంచడం, ఎంసీసీ రిపోర్టింగ్, వెబ్‌కాస్టింగ్ వంటి కొన్ని కీలకమైన అంశాల శిక్షణలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి దాని విజయంలో కీలక పాత్రది పోషిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది కాబట్టి కిందిస్థాయిలోని సబార్డినేట్ సిబ్బందిని అన్ని రకాలుగా సన్నద్ధం చేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ఎవరి ప్రాము ఖ్యత వారు తెలుసుకుని ఉండాలంటూ తొలుత డిప్యూటీ సీఈవోలు అబ్దుల్, హరి సింగ్ శిక్షకులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణ బృందం పాత్ర, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్ నిర్వహణపై హెచ్ఎం కృష్ణ కుమార్ వివరించారు. ఎంసీసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, ఈ-రోల్ మొదలైన వాటిపై ఆర్డీవో సాయిరామ్ మాట్లాడారు. జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక, వల్నరబిలిటీ మ్యాపింగ్‌పై చాలా అంశాలను ఆర్డీవో వెంకట్‌రెడ్డి వివరించారు.

మోడీని మించిన నటుడు లేడు : ప్రకాశ్ రాజ్

త్రిసూర్ : భారత రాజకీయాల్లో అత్యుత్తమ నటుడు ప్రధాని నరేంద్ర మోడీ అని నటుడు ప్రకాష్ రాజ్ సోమవారం వ్యాఖ్యానించారు. ఇక్కడ ఇంటర్నేషనల్ లిటరరీ ఫెస్టివల్‌లో 'ఆర్ట్ అండ్ డెమోక్రసీ' అనే అంశంపై జరిగిన డిబేట్‌లో ఆయన మాట్లాడారు. 'మోడీని మించిన నటుడు భారతదేశంలో లేడు. కాబట్టి నటీనటులకు రాజకీయాల్లో అవకాశం లేదు' అన్నారు. 'మనం మన శత్రువులను గుర్తించాలి. మన భయమే వారి బలమని గ్రహించాలి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ఈ కాలంలో ఇలాంటి విమర్శలు తప్పవు. నేను దేవుడిని నమ్మేవాడిని కాదు. నా తల్లి క్రిస్టియన్, నా భార్య హిందూ. ఎవ్వరికి ఇష్టమైన దేవుళ్లను వారు ప్రార్థనలు చేసుకోవడానికి ఎలాంటి ఆటంకం ఉండదు. అయితే అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠకు ముందు ప్రధాని 11 రోజుల పాటు దేశం నుంచి గైర్హాజరయ్యారు. ఆలయ సందర్శనలు, ఉపవాస దీక్షలు చేశారు. దేశం ప్రజాస్వామ్య వ్యవస్థ నుండి మెజారిటీ హిందూ రాజ్యానికి దారి తీస్తోంది. మౌనంగా ఉండటమే దేశానికి మనం చేస్తున్న అతి పెద్ద నేరం' అని ప్రకాష్ రాజ్ అన్నారు.

పీసీసీ మాజీ అధ్యక్షులు పి.నర్సారెడ్డి మృతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పి.నర్సారెడ్డి (92) హైదరాబాద్ లో కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం ఉదయం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. 1931 సెప్టెంబర్ 22న నిర్మల్ జిల్లాలో జన్మించిన ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బీఏ ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆయన 1971 నుంచి 1972 వరకు పీసీసీ అధ్యక్షునిగా, 1978లో మాజీ సీఎం జలగం వెంగళరావు మంత్రి వర్గంలో నీటి పారుదల, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల మంత్రిగా పని చేశారు. 1991లో ఆదిలాబాద్ ఎంపీగా ఎన్నికై సేవలందించారు. నర్సారెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలిపారు. . సీఎంతో పాటు మంత్రి సీతక్క తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. నర్సారెడ్డి మరణం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు సంతాపం తెలిపారు. అనంతరం ప్రజల సందర్శనార్థం ఆయన పార్థీవ దేహన్ని గాంధీభవన్‌కు తరలించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు జగ్గారెడ్డి తదితరులు నివాళులు అర్పించి నర్సారెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సాగర్ ఆయకట్టు పంటను కాపాడండి

- ఎడమ కాల్వ నీటిని విడుదల చేయాలి : రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు, మైనవారిగూడెం, ఉట్లపల్లి గ్రామాల్లో ఎండిపోతున్న పంట పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. సాగర్ ఎడమ కాల్వ పరిధిలో పంట పొలాలను, పడిపోతున్న భూగర్భ జలాలను కాపాడాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు ఎకరానికి దాదాపు రూ.25 వేలు ఖర్చు పెట్టి పంట వేశారని, కంటికి రెప్పలాగా కాపాడుతూ వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి నుంచి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకుంటే రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, గీతసంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతుసంఘం మండల అధ్యక్షులు గోవిందరెడ్డి, నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు, నాగ్‌హుస్సేన్, గజ్జి శేఖర్, నాగయ్య ఉన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం 16న సమ్మెలోకి


కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం వచ్చే నెల 16న తలపెట్టిన సమ్మెను కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అధ్యక్షతన బీహెచ్ఇఎల్, బీఇఎల్, బీడీఎల్, మిథాని, ప్రాగా టూల్స్ తదితర కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల రాష్ట్ర సదస్సు జరిగింది. అందులో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ. యూసఫ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, ఏఐటీయూసీ సీనియర్ నేత వీఎస్. బోస్, తదితరులు మాట్లాడారు. మోడీ సర్కారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థల వల్ల కోట్లాది ప్రజల ప్రజా ధనానికి భద్రత లభిస్తున్నదనీ, కొంతమేర సామాజిక న్యాయం అమలవుతున్నదని చెప్పారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవటానికి 30 ఏండ్లలో కార్మికవర్గం 22 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించిందని తెలిపారు. ప్రభుత్వరంగాన్ని కాపాడుకోవడానికి దేశవ్యాప్త గ్రామీణ బంద్ - సమ్మెలో సీపీఎస్‌యూ కార్మికులు పాల్గొనాలని కోరారు. సదస్సులో రవికుమార్, జె. రాఘవరావు, బాపూరావు, నారాయణరావు, విజయకుమార్ యాదవ్, యాదగిరి, సత్తయ్య పాల్గొన్నారు.

సంపాదకీయం

అ'నీతి'ష్

ఇది అనూహ్య పరిణామమేమి కాదు. వారాల్లో అవుతుందనుకున్న పనిరోజుల్లోనే పూర్తయింది. ఈ విషయంలో అధికారపక్షం ఎంత ఆనందపడిందో, విపక్షమూ అంతే ఉపశమనం పొందడం విశేషం. బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని, 'మహా ఘట్‌బంధన్'తో బంధం తెగిపోయిందని ఉదయం ప్రకటించి సాయంత్రం బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు నితీష్‌కుమార్. బీజేపీని మతతత్వ పార్టీ అని విమర్శిస్తూనే, అవకాశం వచ్చినప్పుడల్లా ఆ పార్టీవైపే చూడటం ఆయన అవకాశవాద రాజకీయానికి నిదర్శనం. ఇన్నిసార్లు దోస్తీలు మార్చి, ఊసరవెల్లితో పోటీపడుతూ అధికార పీఠాన్ని అట్టిపెట్టుకోవడం ఈ దేశంలో ఆయనకే చెల్లుతోంది.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభంజనాన్ని నిలువరించే పటిష్ట కూటమి ఏర్పాటుకు పాట్నా వేదికగా తొలుత చొరవచూపింది నితీశ్‌కుమారే. ఆ దశలో ఆయన ఇచ్చిన బిల్డప్ అంతా ఇంతా కాదు. తీరా ఇండియా కూటమి ఏర్పాటయ్యాక.. కాంగ్రెస్‌కు, ప్రధాన విపక్షాలకు హ్యాండ్ ఇచ్చారు. 'విపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిగా తాను మోడీని ఢీకొట్టే వీలు లేనప్పుడు ఎన్‌డీఏ గూటికే చేరిపోతే పోలా' అన్న ఆలోచనతో వడివడిగా పావులు కదిపారు. ఎంతైనా పదవీలాలస అలాంటిది మరి..!

జేడీ(యు), బీజేపీ, ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీల నాలుగు స్తంభాలాట సాగే బీహార్ యవనిక మీద అవసరానుగుణంగా కూటములు మార్చే కుటిల నీతికి కేరాఫ్ అడ్రస్ నితీశ్. 2005 మొదలు ఇప్పటిదాకా మధ్యలో తొమ్మిది నెలలు మినహా బీహార్ ముఖ్యమంత్రిగా చక్రం తిప్పుతున్న ఒకనాటి 'సుశాసన్ బాబు', తాజాగా తొమ్మిదోసారి ప్రమాణస్వీకారం చేశారు. రాజకీయ పుట్టి మునగకుండా కాచుకోవడంలో దిట్టగా, గాలివాలుకు తెరచాపలెత్తే కళలో ద్రష్టగా 'ఫాల్టు రామ్' అన్న పేరునూ సంపాదించుకొన్నారు.



సార్వత్రిక ఎన్నికల ముంగిట 40 లోక్‌సభ స్థానాలున్న బీహార్‌లో మహా ఘట్‌బంధన్‌కు గండికొట్టి నితీష్ కుమార్ ఎన్‌డీఏ తీర్థం పుచ్చుకోవడం విపక్ష 'ఇండియా' బృందానికి ఒకింత గట్టి దెబ్బే. అయినా, ఇలాంటి వారితో ఎప్పటికైనా కష్టమే. 2013లో ప్రధాని అభ్యర్థిగా మోడీని అంగీకరించక ఎన్‌డీఏ నుంచి వైదొలిగి, అప్పటిదాకా తిట్టిపోసిన ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లతో 'మహా ఘట్ బంధన్' ఏర్పాటు చేసి 2015లో పునరధికారం చేపట్టిన పెద్దమనిషి, 2017 నాటికి ఆ పొత్తును పెటాకులు చేసి కమలనాథులతో మళ్లీ దోస్తీ కట్టారు. 2020 ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి గెలిచాక 2022లో మళ్లీ కమలం పార్టీకి 'కటీఫ్' చెప్పి, వద్దనుకున్న లాలూ బంధాన్నే ముద్దుచేసి ఇప్పుడు మరోసారి అర్ధాంతరంగా ముంచేశారు. భిన్న కూటములతో నితీశ్ రాజకీయ కోలాటమిది! తన రాజకీయ జీవిత చదరంగంలో ఆయన ఇప్పటిదాకా వేసిన ఎత్తులు ఒక ఎత్తయితే, ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో 'పల్టీ మాస్టర్'గా పేరుపడ్డ ఆయన వేసిన రాజకీయ పిల్లిమొగ్గలను చూసి ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే.

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులంటూ ఎవరూ ఉండరనే సూత్రాన్ని తన అవకాశాల కోసం చక్కగా వాడేసుకున్నారు నితీశ్‌కుమార్. చొక్కా మార్చినంత ఈజీగా కూటమి మార్చేయడం, గెలుపు ఎటు మొగ్గుతుందో అటు జంప్ అయిపోవడం అంతా క్షణాల్లోనే! మిత్ర ధర్మం అనేది లేదు.. రాజకీయ లక్ష్యాలు, నైతికత వంటివి అసలే పట్టవు. పదవి కోసం ఎవరితోనైనా జతకట్టే తత్వం.. కాదు కాదు ఎంతకైనా దిగజారే నైజం ఆయన సొంతం. 'నిన్నటివరకు తిట్టిన వారిపై.. ఇవాళ సిగ్గు లేకుండా ప్రశంసలు గుప్పిస్తారు. నిన్న ప్రశంసలు గుప్పించిన వారినే ఇవాళ నిర్లజ్జగా తిట్టి... దటీజ్ నితీష్.. దటీజ్ హిజ్ నిజాయితీ' అంటూ.. ఫైర్ అవుతున్నారు నెటిజన్లు. అదేదో బూమరాంగ్ ఆడినట్టు.. షటిల్ బస్సు తిరిగినట్టు.. అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు తిరుగుతూ.. అవసరాలు తీర్చేసుకోవడంలో ఆయన ఒక ద్రష్ట.

ఎన్‌డీఏలోకి మళ్లీ వెళ్లే ప్రసక్తే లేదని నితీష్ భీష్మ ప్రతిజ్ఞ చేస్తే... ఆయన ప్రాధేయపడినా చేర్చుకునేందుకు సిద్ధంగా లేమని అమిత్‌షా కౌంటర్. ఇది జరిగి నేటికి సరిగ్గా ఏడాది. తాజాగా అదే బీజేపీ నుంచే ప్రతిపాదన వచ్చిందే తడవుగా నేడు సంకీర్ణానికి సై అంటూ ఆ గొడుగు కిందకు చేరటం నితీష్ కుటిల రాజకీయాలకు నిదర్శనం! వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభంజనాన్ని నిలువరించే పటిష్ట కూటమి ఏర్పాటుకు పాట్నా వేదికగా తొలుత చొరవచూపింది నితీశ్‌కుమారే. ఆ దశలో ఆయన ఇచ్చిన బిల్డప్ అంతా ఇంతా కాదు. తీరా ఇండియా కూటమి ఏర్పాటయ్యాక.. కాంగ్రెస్‌కు, ప్రధాన విపక్షాలకు హ్యాండ్ ఇచ్చారు. 'విపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిగా తాను మోడీని ఢీకొట్టే వీలు లేనప్పుడు ఎన్‌డీఏ గూటికే చేరిపోతే పోలా' అన్న ఆలోచనతో వడివడిగా పావులు కదిపారు. ఎంతైనా పదవీలాలస అలాంటిది మరి..! దీర్ఘకాలంగా అధికారం చెలాయిస్తున్నా బీహార్‌ను అభివృద్ధి పథాన నడపటంలో విఫలమైన ఆయన ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకోవడమే విస్మయకరం. 2020 ఎన్నికల్లో సొంత పార్టీకి కేవలం 43 సీట్లే వచ్చినా తన వైఫల్యాలను, గ్రహించలేదు. ఇప్పుడు ఈ తాజా కప్పగంతులు ఆ పార్టీ భవిష్యత్తును మరింత ప్రమాదంలోకి నెట్టాయి. తన దారి.. అడ్డదారి అని ప్రూవ్ చేశారు బీహారీ 'సుశాసన్ బాబు'.

నిరుద్యోగపు కొరడా దెబ్బలు



ప్రభాత్ పట్నాయక్

స్వతంత్రం వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేనంత ఘోరంగా నిరుద్యోగం నేడు నెలకొని వుంది. ఈ పరిస్థితి దాపురించడానికి రెండు స్పష్టమైన కారణాలున్నాయి. మొదటిది: కరోనా మహమ్మారి కాలంలో విధించిన లాక్‌డౌన్ సమయంలో తీవ్రంగా ఉత్పత్తి పడిపోయింది. ఉద్యోగాలూ పోయాయి. ఆ తర్వాత కాలంలో ఉత్పత్తి కోలుకుంది కాని ఆ మేరకు ఉద్యోగాలు తిరిగి కల్పించడం జరగలేదు. 2019-20 (కరోనాకి ముందరి ఏడాది)తో పోల్చితే 2023-24లో జిడిపి వృద్ధి 18 శాతం దాకా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాని 2019 నుండీ ఇప్పటిదాకా ఉపాధి కల్పనలో వృద్ధి మాత్రం సున్నా. ఇది సిఎంఐఇ సంస్థ ప్రకటించిన గణాంకాలను బట్టి కనిపిస్తోంది. ఇలా ఎందుకు జరిగింది? కరోనా అనంతర కాలంలో ఉత్పత్తి కోలుకోవడం అనేది భారీ పరిశ్రమల్లో, పెద్ద సంస్థల్లో ఎక్కువగా జరిగింది. వాటితో పోల్చితే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో వృద్ధి బాగా తక్కువగా జరిగింది. ఉపాధి అవకాశాలు భారీ పరిశ్రమల్లో తక్కువగా ఉంటాయి. అదే చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో అధికంగా ఉంటాయి. ఉపాధిని ఎక్కువగా కల్పించే పరిశ్రమల్లో ఉత్పత్తి అభివృద్ధి తక్కువగా జరగడంతో ఉపాధి అవకాశాల్లో వృద్ధి సున్నా అయిపోయింది.

ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండడం అతడి లేదా ఆమె తప్పు కాదు. ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆ వ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకి చేతకాదని నిర్ధారణ అవుతోంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి (సోషలిజం కావాలి అని డిమాండ్ పెట్టడం అంటే ఆచరణలో అది నిరుద్యోగ సమస్యకు పరిష్కారాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయడమే ఔతుంది.)? సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి.


ఈ పరిస్థితికి మరో కారణం కూడా ఉంది. కరోనా రాక ముందే 2019 నాటికే దేశంలో నిరుద్యోగం పరిస్థితి తీవ్రంగా ఉంది. 1973లో చమురు ధరలు ఒక్కసారి పెరగడంతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరింది. దాని ఫలితంగా ఆర్థిక మాంద్యం ఏర్పడింది. అది పెద్దఎత్తున ఉద్యోగాల కోతకు, వేతనాల కోతకు దారి తీసింది. అప్పటి నిరుద్యోగం పెరుగుదల రేటు కన్నా కూడా 2019లో నిరుద్యోగం పెరుగుదల తీవ్రంగా ఉంది. నిజానికి ఈ నిరుద్యోగం నయా ఉదారవాద విధానాల అమలు వలన అనివార్యంగా వ్యక్తమయే ధోరణి. దీనికి కరోనా మహమ్మారితో కాని, ఆ తర్వాత కాలంలో కోలుకోవడంతో కాని ఏ సంబంధమూ లేదు. ఇక్కడ కొట్టవచ్చినట్టు మనకు ఒక విషయం కనిపిస్తోంది. నయా ఉదారవాద విధానాల అమలు మొదలుకాక మునుపు కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో జిడిపి వృద్ధి రేటు రెట్టింపు అయింది. ఇదే కాలంలో ఉపాధి కల్పన రేటు మాత్రం సగానికి సగం పడి పోయింది.

దేశంలో శ్రామికవర్గం సంఖ్య పెరుగుదల రేటు కన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిని హరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకుని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగా పెరిగింది కాని ఉపాధి అవకాశాలు దెబ్బ తిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో అంతవరకూ ఇస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మా నుకుని పట్టణాలకు వలసలు పోవడం మొద లుబెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.

నయా ఉదారవాద విధానాలు పెట్టుబడిదారులకు అవధులు లేని స్వేచ్ఛనిస్తాయి. అలా ఇవ్వడం నిరుద్యోగాన్ని పెంచుతుంది. ఇదేవిధంగా జరుగుతుందో పరిశీలిద్దాం. ఉదాహరణకు ఒకానొక ఆర్థిక వ్యవస్థలో వంద యూనిట్ల ఉత్పత్తిని వంద మంది కార్మికులతో చేయిస్తున్నారనుకుందాం. అటువంటి వ్యవస్థలో ఆ వంద యూనిట్ల ఉత్పత్తినే యాభై మంది కార్మికులతోనే చేయించగల కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టారనుకుందాం. అప్పుడు యాభై మంది కార్మికుల ఉద్యోగాలు పోతాయి. తక్కిన యాభై మందికీ వేతనాలు పాత స్థాయిలోనే కొనసాగుతాయి తప్ప రెట్టింపు కావు కదా. ఐతే వేతనాల కోసం చేసే ఖర్చు సగానికి పడిపోతుంది. అప్పుడు పెట్టుబడిదారుడి లాభాల వాటా పెరుగుతుంది. దాని వలన ఆదాయాలలో అసమానతలు పెరుగుతాయి. వేతనాల వాటా తగ్గి లాభాల వాటా పెరగడం అంటే దాని వలన మార్కెట్‌లో సరుకుల వినియోగం ఆ మేరకు తగ్గిపోతుంది. అంతకు మునుపు వందమంది ఖర్చు చేయగల స్థితిలో ఉండేవారు. ఇప్పుడు వారు సగానికి తగ్గిపోయారు. అందుచేత మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ కూడా ఆ మేరకు తగ్గిపోతుంది. ఉత్పత్తి అయిన సరుకులు మిగిలిపో తాయి. పెట్టుబడిదారుడు తన ఉత్పత్తిని ఆ మేరకు తగ్గించుకుం టాడు. దాని వలన మరి కొన్ని ఉద్యోగాలు పోతాయి.

ఐతే, ప్రముఖ ఆంగ్లేయ ఆర్థికవేత్త డేవిడ్ రికార్డో పెట్టుబడిదారుడి లాభాలు పెరిగాయి గనుక అతడు ఆ లాభాలను మళ్లీ పెట్టుబడిగా పెడతాడు అని, దాని వలన అదనంగా ఉద్యోగాలు వస్తాయని భ్రమపడ్డాడు. అందువల్లనే అతడు కొత్త టెక్నాలజీ ప్రవేశపెట్టడం వలన నిరుద్యోగం పెరగదు అని భావించాడు. తాత్కాలికంగా టెక్నాలజీ కారణంగా పోయిన ఉద్యోగాలు అదనంగా పెట్టుబడి పెట్టడం వలన మళ్లీ కల్పించబడతాయని అనుకున్నాడు. అలా లాభాలు పెరుగుతున్న కొద్దీ పెట్టుబడి దారుడు మరింత పెట్టుబడులు పెడుతూనే వుంటాడని, ఆ క్రమంలో టెక్నాలజీ వలన పోయే ఉద్యోగాల కన్నా కొత్తగా వచ్చే ఉద్యోగాలే ఎక్కువగా ఉంటాయని అతడు అనుకున్నాడు. కాని రికార్డో మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ విషయంలో తలెత్తే సమస్యను పరిగణనలోకి తీసుకోలేదు. వేతనాల బిల్లు తగ్గుతున్నకొద్దీ కొనుగోలుశక్తి పడిపోయి డిమాండ్ తగ్గుతుంది. అప్పుడు పెట్టుబడి దారుడు తన పెట్టుబడిని తగ్గించుకుంటాడే తప్ప లాభాలు వచ్చాయి గాబట్టి అదనంగా పెట్టుబడి పెడదాం అని అనుకోడు. అందుచేత నిరుద్యోగాన్ని కలిగించే టెక్నాలజీ రానురాను మరింత నిరుద్యోగాన్ని పెంచుతుందే తప్ప తగ్గించదు.

ఎటువంటి నియంత్రణా లేని పెట్టుబడిదారీ వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగే భారీ నిరుద్యోగాన్ని తీసుకొస్తుంది. ఒక పరిమిత స్థాయిలో రిజర్వుసైన్యంగా నిరుద్యోగం ఉన్నంతకాలమూ పెట్టుబడిదారీ వ్యవస్థ దానిని తట్టుకోగలుగుతుంది. టెక్నాలజీ ఆ పరిమిత నిరుద్యోగాన్ని తీవ్ర స్థాయికి తీసుకుపోతుంది. ఇదే సోషలిస్టు వ్యవస్థలోనైతే కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టడం వలన కార్మికుల పనిభారం తగ్గుతుంది. వారి వెసులుబాటు సమయం పెరుగుతుంది. అంతే కాదు, వారి వేతనాల బిల్లు ఏమాత్రమూ తగ్గదు. ఇందాకా చెప్పుకున్న ఉదాహరణనే సోషలిస్టు వ్యవస్థలో తీసుకుందాం. అప్పుడు కార్మికులు 100 మందికీ ఉద్యోగాలు యథాతథంగా కొనసాగుతాయి. వారి పని గంటలు మాత్రం కొత్త టెక్నాలజీ కారణంగా సగానికి తగ్గిపోతాయి. ఆధునిక కాలంలో పూర్తి స్థాయిలో ఉపాధి కల్పన సాధించినవి సోవియట్ యూనియన్, తూర్పుయూరప్ దేశాలు మాత్రమే (అక్కడ సోషలిస్టు వ్యవస్థ ఉన్న కాలంలో). అదే కాలంలో పెట్టుబడిదారీ దేశాలన్నీ నిరుద్యోగంతో సతమ తమౌతూనే ఉన్నాయి. నయా ఉదారవాద విధానా లు వచ్చాక పెట్టుబడిదారుల మీద ఏ నియంత్ర ణా లేకపోవడంతో ఆ నిరుద్యోగం భారీ స్థాయికి పెరుగుతోంది. భారతదేశం కూడా 2019 నాటికి ఆ స్థాయికి చేరింది.



ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండడం అతడి లేదా ఆమె తప్పు కాదు. ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆ వ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకి చేతకాదని నిర్ధారణ అవుతోంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి (సోషలిజం కావాలి అని డిమాండ్ పెట్టడం అంటే ఆచరణలో అది నిరుద్యోగ సమస్యకు పరిష్కారాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయడమే ఔతుంది.)? సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి.

ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గ్యారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏవిధంగా ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధి హక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో మూడు శాతం కన్నా ఎక్కువ ఖర్చు కాదు. ఒక నిరుద్యోగికి కనీసం వేతనంగా నెలకు రూ.20వేల చొప్పున చెల్లించాలనుకుంటే, ప్రస్తుతం నిరుద్యోగం రేటు పది శాతం ఉందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్లమంది నిరుద్యోగులకూ ఏడాదికి రూ. 9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇది మన జిడిపిలో 3.2 శాతం.

బూర్జువా రాజకీయ పార్టీలు సైతం అయిష్టంగానైనా, ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతే అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెప్తూ ప్రతీ ఒక్కరికీ "కనీస ప్రాథమిక ఆదాయం" కల్పించాలన్న ప్రతిపాదనను అవి ముందుకు తెస్తున్నాయి. ఐతే వాళ్ల ప్రతిపాదిస్తున్న "కనీస ప్రాథమిక ఆదాయం" (బేసిక్ మినిమమ్ ఇన్‌కమ్) అత్యంత స్వల్పంగా ఉంది. అంతేగాక ఎప్పుడైనా దానిని చెల్లించడానికి నిరాకరించవచ్చు. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ఏ ప్రభుత్వమైనా దానిని రద్దు చేయవచ్చు. ఈ కనీస ప్రాథమిక ఆదాయం అనేది ప్రభుత్వం దయతో ఇచ్చే భిక్ష కాదు. నిజానికి ఏ నిరుద్యోగీ యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలే కావాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమైనప్పుడు, ఈ దేశంలో ప్రతీ పౌరుడికీ గౌరవ ప్రదమైన జీవితం గడిపే హక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్ల పొందగలగాలి.

దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటు కన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిని హరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకుని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగా పెరిగింది కాని ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో అంతవరకూ ఇస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకుని పట్టణాలకు వలసలు పోవడం మొదలుబెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.

ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గ్యారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏవిధంగా ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధి హక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో మూడు శాతం కన్నా ఎక్కువ ఖర్చు కాదు. ఒక నిరుద్యోగికి కనీసం వేతనంగా నెలకు రూ.20వేల చొప్పున చెల్లించాలనుకుంటే, ప్రస్తుతం నిరుద్యోగం రేటు పది శాతం ఉందని లెక్క వేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకూ ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇది మన జిడిపిలో 3.2 శాతం.


ఇంతమంది నిరుద్యోగులకు ఈ మొత్తాన్ని అందించడం వలన అది దేశంలో డిమాండ్ భారీగా పెరగడానికి దారి తీస్తుంది. అప్పుడు ఆ మేరకు ఉత్పత్తిని పెంచవలసివస్తుంది. దాని వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అంటే నిరు ద్యోగులు తగ్గుతారు. అప్పుడు ప్రభుత్వం తన ఖజానా నుండి చెల్లించవలసిన మొత్తం తగ్గిపోతుంది. అప్పుడు నిరుద్యోగ భృతిగా చెల్లించవలసినది జిడిపిలో 3.2 శాతం కన్నా తగ్గిపోతుంది. ఒక వ్యక్తికి నిరుద్యోగ భృతి నెలకు రూ.20వేల చొప్పున చెల్లించడం వలన మరొక వ్యక్తికి ఉపాధి కల్పన జరిగిందని అనుకుంటే అప్పుడు ప్రభుత్వం చెల్లించవలసిన నిరుద్యోగ భృతి మొత్తం రూ. 9.6 లక్షల కోట్ల నుండి రూ.4.8 లక్షల కోట్లుకు పడిపోతుంది. అది జిడిపిలో కేవలం 1.6 శాతం మాత్రమే. ఉద్యోగాల కల్పన ద్వారా తక్కినవారికి వచ్చే ఆదాయాల ద్వారా ప్రభుత్వానికి అదనంగా పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది కూడా. అలా పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని కూడా లెక్క వేస్తే అప్పుడు ప్రభుత్వం నిరుద్యోగ భృతి నిమిత్తం చేసే ఖర్చు జిడిపిలో 1.6 శాతం కన్నా కూడా ఇంకా తగ్గిపోతుంది.

ఈ 1.6 శాతం మేరకు ఖర్చు చేయాలంటే దానికి ముందు అదనంగా ఆదాయాన్ని రాబట్టాలి. అందుకోసం అదనపు పన్నులు వేయడం పరిష్కారం. దేశంలోని అత్యంత సంపన్నులుగా ఉన్న ఒక శాతం సూపర్ రిచ్ మీద సంపదపన్ను కేవలం 0.8 శాతం మాత్రం విధిస్తే సరిపోతుంది. ఈ పాటి పని కూడా ప్రభుత్వం చేయలేదంటే అది తన బాధ్యత నుండి దూరంగా పారిపోతున్నదన్నమాటే.

(స్వేచ్ఛానుసరణ)

కీలక ప్రకటన

సురుకు



ఫ్లాష్.. ఫ్లాష్.. ఫ్లాష్.. న్యూస్....... బ్రేకింగ్ బ్రేకింగ్ న్యూస్.... షేకింగ్ షేకింగ్ న్యూస్.....

ముఖ్యమంత్రి కీలక ప్రకటన, మంత్రి కీలక ప్రక టన, ఇంకొకరి ప్రకటన, ఇంకెవరిదో ప్రకటన.... ఫ్లాష్.... బ్రేకింగ్..... షేకింగ్.....

ఫలానా న్యూస్ అని, వే హండ్రెడ్ న్యూస్ అని, ఇంకొకటని వస్తూనే ఉంటాయివి. ఏదో పనిలో ఉంటాం, ఇంకేదో ఆలోచనలో ఉంటాం. అంతలో ఏదో ఉన్నట్టు, ఇంకేదో మునిగిపోతున్నట్టు ఈ ఫ్లాషులు. చూసి తెరవకుండా ఉండలేము, ఏదైనా మిస్ అవుతామేమో, చూడకుంటే అందరికంటే వెనకబడి పోతామేమో, ఏమో, ఏమవుతుందోననే ఒకటే ఆలోచన అది నోటిఫికేషన్లో చూసినప్పటినుండి. ఈ గందర గోళమంతా ఎందుకు, చూస్తే పోలా అని మన లోపలి మనిషి "చూడు" అని ఆదేశిస్తే అప్పుడు చూడక తప్పదు మరి. చూచితిమి అందులో ఏమియు లేదు, ఎప్పటిలాగే గ్యాస్ కబురు, మామూలు వార్త, అందులో బ్రేకింగు లేదు, షేకింగు లేదు, ఫ్లాషు అస్సలే లేదు అని మనసులోని మని షికి చెప్పామనుకొండి, నాకు ముందే తెలు సు, నీకు తెలియాలనే చూడమన్నాను అన్న సమాధానం వస్తుంది. ఒక పక్క ఆ ఛానల్ వాళ్ళు, ఇంకో పక్క నీవు, మరో పక్క ఈ సోషల్ మీడియాలో అసాంఘికమైన మనుషులు నేనెలా తట్టుకోవాలి, అస్సలు ఈ స్మార్టుఫోను ఎవడు కనిపెట్టాడు, డు నే ఎందుకు ఓ మహిళ కూడా ఉండొచ్చు వాళ్ళ మీద కసి పెరుగుతోంది. వాళ్ళేదో కనిపెట్టి పేటెంటు తీసుకొని మార్కెట్లోకి వస్తువు వదిలారే అనుకో, నీ తెలివేమయింది వెంటనే తీసుకోవడమేనా

ఇంతలో ఒక వార్త. మామూలుగానే ఫ్లాష్ ఫ్లాష్ ఫ్లాష్ ఫలానా దేవుడి ప్రార్థనా స్థలంలో వెలుగు చూసిన అంశం, దానికింద ఇంకో మతానికి చెందిన సాక్ష్యాలు ఉన్నాయని తేల్చిన ఫలానా శాఖ. కేసు కోర్టులో ఉన్నందున ఏమీమాట్లాడని ఇరు మతాలు. ఇది వార్త. ఓహెూ ఇంకో ముసలం మొదలయ్యిందన్నమాట

ఇదేనా ఫ్లాష్ అంటే? ఇంతకీ ఇది మెల్లిమెల్లిగా పాకి పాకి సోషల్ మీడియాలో పెద్ద వార్త అయి పోతుంది.



జంధ్యాల రఘుబాబు
9849753298

ప్రధానమంత్రో ము ఖ్యమంత్రో ఉంటారు. వాళ్ళు ఏదో ఒక పార్టీకి చెంది ఉంటారు. అసలు ఆ పార్టీ దేని నుండి వచ్చింది, ఆ పాత రాజకీయ పార్టీకి అంతకు ముందు ఏ పేరుండేది అది దేని నుండి వచ్చింది అని ఎవరైనా కోర్టులో కేసు వేసి, అంతకుముందు అంటే అన్నింటికంటే ముందున్న పార్టీ వారికి ఈ అధికారం అప్పగించాలని కోర్టు కనుక నిర్ణయిస్తే అది నిజంగా కీలక తీర్పు ఫ్లాషు న్యూసు ఐపోతుంది.

ఇంతకుముందు ప్రింటు మీడియా మాత్రమే ఉన్నప్పుడు ముందు పేజీలోనో, వెనుక పేజీలోనో కొంత స్థలం విడిచిపెట్టేవారు. చివరిదాకా చూసి ఏ ఫ్లాషు న్యూసు లేకపోతే మామూలు వార్త వేసేవారు. ఒక వేళ అప్పుడప్పుడే అందిన వేడి వేడి వార్త అయితే బాక్సు కట్టి మరీ ఇచ్చేవారు. మరుసటిరోజు ఆ వార్త ఇంకే పేపరులోనూ రాకపోతే అదో ఆనందం వాళ్ళకి. టీవీలోనో, రేడియోలోనో ఒక వేళ ఆ వార్త ముందే వచ్చినా అప్పుడు ఇన్ని ఛానల్సు లేవు కాబట్టి వార్త మసాలా లేకుండా, ఉప్పు కారం లేకుండా హైబీపీ పేషెంటు తినే తిండిలాగా ఉండేది.

ఇప్పుడు టీవీ ఛానల్సు ఎన్ని ఉన్నాయో ఆ సంఖ్య ఎంతో ఎవ్వరికీ తెలియదు. ఒక్కోదాంట్లో ఒక విధంగా ఉంటుంది వార్త. ఎవరికి కావలసిన కోణంలో వాళ్ళు ఆ "ఫ్లాషు"ను చూపెడతారు.

ఫలానా క్రికెట్ మ్యాచు రసవత్తరంగా ఉంది, పది బంతులు పదహైదు పరుగులు కావాలి, తొమ్మిది బంతులు అవే పదహైదు పరుగులు, మరుసటి బంతి గాల్లోకి కొట్టాడు మన బ్యాట్స్మన్... ఇంకే ముంది అది ఆరు పరుగులో, నాలుగో, లేక క్యాచో.. నరాలు తెగే ఒత్తిడి. ఇవి నిజంగా కీలకమా? ఆ మ్యాచుకు కీలకమే కాని మనందరి బతుకులకు కాదన్న విషయం అందరమూ గ్రహించాలి. దాని కోసం మన మెదళ్ళను పగలగొట్టుకోవలసిన పనేలేదు. ఇవన్నీ చూపించి ఆ ఉత్కంఠలో ప్రజలుంటే అక్కడ చట్టసభల్లో బిల్లులు పాస్ ఐపోతూ ఉంటాయి. అది అక్కడ అతి కీలకం.

ఈ కీలక ప్రకటనలు, అతి కీలక వార్తలు కొన్ని క్షణాల్లో మన డబ్బాలో వచ్చి పడతాయి. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు మనిషి మనసును నిలకడలేకుండా చేస్తాయివి. మెదడు డబ్బాను చెత్త కుండీలాగా నింపేస్తాయి. వాటిని ఎంత తొందరగా ఖాళీ చేస్తే మన మెదడులో అంత స్థలం పనికొచ్చేది తయారవుతుంది. ముందే సెల్లుల వల్ల రేడియేషన్ అని సైన్సు తెలిసిన వాళ్ల చెబుతూనే ఉంటారు. అదే కాక ఒత్తిడి వల్ల మానసిక సమస్యలు కూడా బ్రేకింగు వార్తల్లాగా చెప్పకుండా వస్తాయట. ఇంటిముందు పొద్దున్నే కసవు కొట్టి, నీళ్ల చల్లి, మంచి ముగ్గొకటి వేసుకున్నట్టు, ఇల్లు నీటుగా పెట్టుకున్నట్టు మనమూ మన మెదడుని శుభ్రపరుస్తూ ఉండాలి.

నాయకులకు, ఈ మీడియాకు తాము బాగుపడడం, తమవారు బాగుపడడం, ఉన్నోడికే అన్నీ కట్టబెట్టడం అతి కీలకమని మనం తెలుసుకోవాలి. ప్రజలే కీలకమని వాళ్ల అనుకోరు కాబట్టి అలా అనుకునేవాళ్ళెవరో తెలుసు కోవడం ప్రజలకు కీలకం. గుడి కావాలా, బడి కావాలా, ఆసుపత్రి కావాలా? ఏది అందరికీ పనికొచ్చేది అనే ప్రశ్న అన్నింటికన్నా ఇంకా కీలకం. ఫొటో తీసేటపుడు వచ్చే ఫ్లాష్ లాగే ఈ ఫ్లాష్ న్యూసులెప్పుడూ కొందరి ప్రయోజనానికే కాని అవి ప్రజల జీవితాల్లో వెలుగులనివ్వవు. బ్రేకింగ్ న్యూస్ ఏమో కాని ప్రజల అమాయకత్వాన్ని పగలగొట్టే వార్తలు కావాలి. అందుకే కీలక ప్రకటన అని చదివినప్పుడల్లా అతి మామూలు ప్రకటన అని మనకు కనిపించాలి. అదే మనకు కీలకం.

ఈ కీలక ప్రకటనలు, అతి కీలక వార్తలు కొన్ని క్షణాల్లో మన డబ్బాలో వచ్చి పడతాయి. ఇంతకు ముందే చెప్పుకున్నట్టు మనిషి మనసును నిలకడలే కుండా చేస్తాయివి. మెదడు డబ్బాను చెత్త కుండీలాగా నింపేస్తాయి. వాటిని ఎంత తొందరగా ఖాళీ చేస్తే మన మెదడులో అంత స్థలం పనికొచ్చేది తయారవు తుంది. ముందే సెల్లుల వల్ల రేడియేషన్ అని సైన్సు తెలిసిన వాళ్ళు చెబుతూనే ఉంటారు. అదే కాక ఒత్తిడి వల్ల మానసిక సమస్యలు కూడా బ్రేకింగు వార్తల్లాగా చెప్పకుండా వస్తాయట. ఇంటిముందు పొద్దున్నే కస వు కొట్టి, నీళ్లు చల్లి, మంచి ముగ్గొకటి వేసుకున్నట్టు, ఇల్లు నీటుగా పెట్టుకున్నట్టు మనమూ మన మెదడుని శుభ్రపరుస్తూ ఉండాలి.

జాతీయ లెప్రసీ వ్యాధి నిర్మూలన-అవగాహన



యం. అడివయ్య,
9490098713

లెప్రసీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడానికి జరుపుకుంటున్న ప్రత్యేక దినం. దీన్ని ప్రతి ఏడాది జనవరి చివరి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారు. భారతదేశంలో లెప్రసీ వ్యాధి నిర్మూలనకు నిరంతరం కృషి చేసిన చేసినందున గాంధీ వర్థంతి రోజున జనవరి 30న లెప్రసీవ్యాధి వ్యతిరేక అవగాహనా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము.ఇది లెప్రసీ వ్యాధి బాధితుల కోసం రూపొందించిన ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం. కుష్టు వ్యాధిని సాధారణంగా హాన్సెన్స్ వ్యాధి అని పిలుస్తారు. ఇది మైకో బాక్టీరియం లెప్రే వల్ల కలిగే దీర్ఘకాలికమైన అంటు వ్యాధి. ఇది మానవుల నాడీ వ్యవస్థపై దాడి చేసే నిర్దిష్ట బ్యాక్టీరియా. ఇది ఎక్కువగా చేతులు, పాదాలు, ముఖాన్ని ప్రభావితం చేస్తుంది. ఫ్రెంచ్ దేశంలో తొలిసారిగా రౌల్ ఫోల్లెరో 1953లో ప్రపంచ కుష్టువ్యాధి దినోత్సవాన్ని ప్రారంభించారు. హాన్సెన్స్ వ్యాధి అనే పదాన్ని గెర్హార్డ్-హెన్రిక్ అర్మౌర్ హాన్సెన్ అనే నార్వేజియన్ శాస్త్రవేత్త రూపొందించారు. అతను మైకోబాక్టీరియం లెప్రే వల్ల కుష్టు వ్యాధి వస్తుందని నిర్ధారించారు. లెప్రసీ వ్యాధిపై ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన, ప్రచారాలు, నిర్దిష్ట కార్య కలాపాలను రూపొందించి అమలు చేస్తున్నాయి. ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేసి సరైన చికిత్సను అందించి కుష్టువ్యాధిని నివారించవచ్చని ప్రచారం చేయడం, లెప్రసీ వ్యాధి దినోత్సవం, లెప్రసీ వ్యాధి వ్యతిరేక అవగాహనా దినోత్సవం ప్రధాన లక్ష్యం.

2024- ప్రపంచ లెప్రసీ డే థీమ్‌గా తీసుకున్నారు. కుష్టువ్యాధికి సంబంధించిన కళంకాన్ని తొలగించడం, వ్యాధి బారినపడిన వారిలో ఆత్మగౌరవం పెంపొందించే విధంగా కృషి చేయడం. "బీట్ లెప్రసీ" అనేది కుష్టు వ్యాధి పట్ల సామాజిక చైతన్యాన్ని పెంచడం, అనారోగ్యాన్ని నిర్మూలించడానికి వైద్యపరమైన కృషిని విస్తరింపచేయడం, కుష్టు వ్యాధి ప్రబలిన ప్రతి వ్యక్తి పట్ల ప్రేమ, గౌరవాన్ని చూపించే విధంగా ప్రజలల్లో చైతన్యం తేవడం. ప్రతియేటా ప్రపంచ లెప్రసీ దినోత్సవం సందర్భంగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నా అవేవి అమలుకు నోచుకోవడం లేదు. 2023లో లెప్రసీని అంతం చేయడం, 2022లో యునైటెడ్ ఫర్ డిగ్నిటీ, 2021లో లెప్రసీని ఓడించండి, కళంకాన్ని అంతం చేద్దాం, మానసిక క్షేమం కోసం సహాయం చేద్దాం, 2020లో వివక్ష, కళంకం పక్షపాతాన్ని అంతం చేయడం.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెప్రసీని 2005లోనే నిర్మూలించిన ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా ప్రకటించింది. కానీ ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది రెండు లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. స్త్రీలలో 39.97శాతం లెప్రసీ కేసులు నమోదవుతున్నవి.బ్రెజిల్, ఇండియా, ఇండోనేషియా వంటి ఆఫ్రికన్, సౌత్-ఈస్ట్ ఆసియా ప్రాంతాలలో 2021లో అత్యధికంగా (74శాతం) కొత్త కేసులు నమోదయ్యాయి.

భారతదేశంలో, కుష్టువ్యాధి ప్రాబల్యం 10వేల జనాభాకు 0.4గా ఉంది. ప్రతి రోజు 40 కంటే



ఎక్కువ మంది బాలబాలికలు లెప్రసీ వ్యాధికి గురవుతున్నారు. నైపుణ్యం కలిగిన వైద్యులు లేకపోవడం వలన ముందస్తుగా వ్యాధిని గుర్తించలేకపోతున్నారు. లెప్రసీ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే లెప్రసీ వలన కలిగే వైకల్యాన్ని నివారించవచ్చు. ప్రతి యేటా పద్నాలుగేండ్ల లోపు చిన్న పిల్లల్లో 6.8 శాతం లెప్రసీ వ్యాధి వ్యాపిస్తుంది. లెప్రసీ వ్యాధి వలన పిల్లలు జీవితాంతం అంగవైకల్యంతో బాధపడుతున్నారు. లెప్రసీ వ్యాధి పిల్లలకు సంక్రమించకుండా, కుష్టువ్యాధి కలిగిన వారికి వైకల్యం అభివృద్ధి చెందకుండా నిరోధించడం కోసం వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, మెరుగైన శస్త్ర చికిత్స చేయడం మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. అప్పుడే లెప్రసీవ్యాధి నిర్మూలన కోసం చేస్తున్న కృషి ఫలిస్తుంది.

1983 సంవత్సరంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్ఎల్ఈపీ) ప్రారంభించినప్పటి నుండి లెప్రసీ వ్యాధి భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ప్రజారోగ్య సమస్యగా కుష్టువ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని దేశం సాధించింది. అంటే డిసెంబర్ 2005 నాటికి జాతీయ ఆరోగ్య విధానం, 2002 ప్రకారం జాతీయ స్థాయిలో ప్రతి 10వేల మందిలో ఒక్కరికంటే తక్కువ మందికి వ్యాధి ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించి అమలు చేయడం జరిగింది. జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రాబల్యం తగ్గినప్పటికీ, కొత్త కేసులు నిరంతరం పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం.

1983 సంవత్సరంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్ఎల్ఈపీ) ప్రారంభించినప్పటి నుండి లెప్రసీ వ్యాధి భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ప్రజారోగ్య సమస్యగా కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని దేశం సాధించింది. అంటే డిసెంబర్ 2005 నాటికి జాతీయ ఆరోగ్య విధానం, 2002 ప్రకారం జాతీయ స్థాయిలో ప్రతి 10 వేల మందిలో ఒక్కరికంటే తక్కువ మందికి వ్యాధి ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించి అమలు చేయడం జరిగింది. జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రాబల్యం తగ్గినప్పటికీ, కొత్త కేసులు నిరంతరం పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. జాతీయ లెప్రసీ వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా సున్నా లెప్రసీ కేసులు,సున్నా లెప్రసీ చైల్డ్ కేసులు, కొత్తగా వచ్చే లెప్రసీ కేసుల్లో సున్నా గ్రేడ్ 2 వైకల్యాలు, లెప్రసీ వ్యాధి కలిగిన వ్యక్తులపై ఎలాంటి వివక్షత లేకుండా చూడడం, వంటివి అమలు చేయడం వలన మన దేశంలో 2030 నాటికి లెప్రసీ వ్యాధి రహిత దేశంగా మార్చాలని నిర్ణయించారు. దీని అమలుకు మనవంతు కృషి చేసి వ్యాధిని నిరోధించేందుకు ప్రయత్నించాలి.

(నేడు లెప్రసీ వ్యాధి వ్యతిరేక అవగాహనా దినోత్సవం)

ఫిబ్రవరి 16న సమ్మెలోకి మీ సేవా ఉద్యోగులు

- ఐటీ కార్యదర్శి జయేశ్ రంజన్‌కు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరుగనున్న గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో తాము పాల్గొంటున్నామని తెలంగాణ మీ సేవా ఎంప్లాయిస్ యూనియన్ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఐటీ కార్యదర్శి జయేశ్ రంజన్‌కు ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.వెకంటేశ్ నేతృత్వంలో బృందం సమ్మె నోటీసును అందజేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపింది. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో మీసేవా ఉద్యోగులందరూ పాల్గొంటారని జయేశ్ రంజన్ దృష్టికి తీసుకెళ్లారు.

బిజినెస్

ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ ఆదాయంలో 33% వృద్ధి



హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజీఎల్) ఆదాయం 33 శాతం పెరిగి రూ.342.4 కోట్లకు చేరింది. ఇదే సమయంలో కంపెనీ నికర లాభాలు 77 శాతం పెరిగి 27.11 కోట్లుగా నమోదయ్యాయి. బస్సుల సరఫరా సంఖ్య పెరగటంతో మెరుగైన వృద్ధి రేటును సాధించినట్లు ఆ కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు 1615 విద్యుత్ వాహనాలను డెలివరీ చేయగా 8088 బస్సుల ఆర్డర్‌ను కలిగి ఉన్నట్లు వెల్లడించింది. 2022-23లో తొమ్మిది మాసాల్లో 142 విద్యుత్ బస్సులను సరఫరా చేయగా.. 2023-24లో ఇప్పటి వరకు 178 బస్సులను అందించినట్లు తెలిపింది. సోమవారం జరిగిన బోర్డు సమావేశంలో డైరెక్టర్ల బోర్డు అధికారికంగా ఫలితాలను ఆమోదించించినట్లు ఓలెక్ట్రా తెలిపింది. 2023 డిసెంబరు 31తో ముగిసిన తొమ్మిది నెలలకు కంపెనీ ప్రతి షేరుకు రూ.7.69 ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే సమయానికి రూ.4.70గా ఉంది. 2023-24 తొలి మూడు త్రైమాసికాల్లో ఓలెక్ట్రా ఆదాయం 21 శాతం పెరిగి రూ.865.33 కోట్లుగా చోటు చేసుకుంది. అదే సమయంలో నికర లాభాలు 62 శాతం వృద్ధితో రూ.63.76 కోట్లుగా నమోదయ్యాయి. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికాల్లోని ఆదాయంలో బలమైన వృద్ధిని నివేదించడం మాకు సంతోషంగా ఉంది. మా బస్సుల ఉత్పత్తి సామర్థ్యాన్ని, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తాము. 150 ఎకరాల విస్తీర్ణంలో సీతారాంపూర్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు సాగుతున్నాయి." అని ఒజీఎల్ ఛైర్మన్, ఎండి కెవి ప్రదీప్ తెలిపారు.

బీపీసీఎల్ ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ3లో రూ.3,181.42 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ప్రముఖ చమురు కంపెనీ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 82 శాతం వృద్ధితో రూ.3,181.42 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.1,747.01 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1.33 లక్షల కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన త్రైమాసికంలో రూ.1.33 లక్షల కోట్లుగా నమోదయ్యింది. రెవెన్యూ తగ్గిన లాభాలు పెరగడం విశేషం. గడిచిన అక్టోబర్ - డిసెంబర్ త్రైమాసికంలో సంస్థ వ్యయాలు రూ.1.26 లక్షల కోట్లకు తగ్గాయి. 2022-23 ఇదే క్యూ3లో రూ.1.31 లక్షల కోట్ల ఖర్చులు చూపింది. తాజా ఫలితాలతో మరో త్రైమాసికంలోనూ మెరుగైన ప్రగతిని కనబర్చామని నిరూపణ అయ్యిందని బీపీసీఎల్ ఛైర్మన్, ఎండి జి క్రిష్ణ కుమార్ పేర్కొన్నారు. నిర్వహణలో మరింత ప్రగతి కనబర్చడంతో పాటుగా వృద్ధిలోనూ రాణించడంపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. సోమవారం ఎన్ఎస్ఇలో బీపీసీఎల్ షేర్ ధర 3.92 శాతం పెరిగి రూ.493 వద్ద ముగిసింది.

సలాసర్ టెక్నోకు పీఎస్‌యూల ఆర్డర్లు

హైదరాబాద్ : తమ సంస్థకు ప్రభుత్వ రంగంలోని రైల్వే, విద్యుత్ రంగాల నుంచి పలు ఆర్డర్లు దక్కాయని ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్ సంస్థ సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ తెలిపింది. కొత్త ఆర్డర్ల స్థితిని పంచుకోవడంపై సంతోషంగా ఉందని పేర్కొంది. ఇప్పటి వరకు వివిధ పిఎస్‌యుల నుంచి రూ.731.03 కోట్ల కాంట్రాక్టులను దక్కించుకున్నట్లు వెల్లడించింది. మరిన్ని అదనపు ఒప్పందాలను పూర్తి చేయడానికి ముందస్తు దశలో ఉన్నట్లు పేర్కొంది.

మ్యాన్ ఇన్‌ఫ్రా 3.50 కోట్ల వారెంట్ల కేటాయింపు

MICL LIVE BETTER

హైదరాబాద్ : నిర్మాణ నిర్వహణ, రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ సంస్థ మ్యాన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ నిధుల సమీకరణ కోసం 3,50,46,100 వారెంట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. రూ.155 ధరతో వారెంట్ ఇష్యూ ధరతో మొత్తం రూ.543 కోట్లు నిధులను పొందనున్నట్లు వెల్లడించింది. దీనికి ఆ సంస్థ బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఈ ఇష్యూలో పెట్టుబడులు పెట్టడానికి క్వాంట్ మ్యూచువల్ ఫండ్, ఫోర్బ్స్ ఇఎంఎఫ్, సియోస్ గ్లోబల్ ఆఫర్చ్యునిటీస్ ఫండ్, అరీస్ ఆపర్చునిటీస్ ఫండ్ తదితర సంస్థలు ముందుకు వచ్చినట్లు మ్యాన్ ఇన్‌ఫ్రా తెలిపింది.

పేదలకు రెన్యూ 2 లక్షల దుప్పట్ల పంపిణీ

హైదరాబాద్ : ప్రముఖ డీకార్బనైజేషన్ సొల్యూషన్స్ కంపెనీ అయిన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ 'గిఫ్ట్ ఆర్మ్‌త్' 9వ ఎడిషన్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా 2 లక్షల మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలపింది. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చలికాలంలో మద్దతును ఇచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 19,000 దుప్పట్లను పంపిణీ చేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు తాము 6.25 లక్షల దుప్పట్లను అందించామని.. 2025 నాటికి 10 లక్షల దుప్పట్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ సంస్థకు చెందిన సస్టైనబిలిటీ చైర్‌పర్సన్ వైశాలి నిగమ్ సిన్హా పేర్కొన్నారు.

ఐఐటి కాన్పూర్‌తో సామ్‌సంగ్ ఆర్‌అండ్‌డీ ఒప్పందం

గూర్‌గావ్ : కీలక వృద్ధి రంగాలపై దృష్టి పెట్టడానికి ఐదేళ్ల కాలానికి గాను ఐఐటి కాన్పుర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సామ్‌సంగ్ ఆర్‌అండ్‌డి ఇన్స్‌ట్యూట్ తెలిపింది. విద్యార్థులు, అధ్యాపకులకు విజువల్, ఆరోగ్యం, విజువల్, ఎఐ, క్లౌడ్ తదితర ఇతర అభివద్ధి చెందుతున్న సాంకేతికతలపై పరిశోధనలో సహకరించుకోవడానికి, నైపుణ్యాలను పెంచుకోవడానికి అవగాహన కుదుర్చుకున్నట్లు పేర్కొంది. ఇందుకోసం విద్యార్థులు, అధ్యాపకులకు సహాయం అందించనున్నట్లు తెలిపింది.

టాటా మోటార్స్ నుంచి టర్బోట్రాన్ 2.0 ఇంజిన్

న్యూఢిల్లీ: టాటా మోటార్స్ కొత్తగా వాణిజ్య ట్రక్కుల కోసం టర్బోట్రాన్ 2.0 ఇంజిన్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇవి అధిక ఇంధన పొదుపు సామర్థ్యం కలిగి ఉంటాయని ఆ సంస్థ పేర్కొంది. 19-42 టన్నుల శ్రేణి ట్రక్కులకు వీటిని ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. ఈ ఇంజిన్లను 70వేల గంటల పాటు 30 లక్షల కిలోమీటర్ల మేర పరిశీలిన చేసినట్లు తెలిపింది.

తునికాకు టెండర్లు పిలవండి

- పెండింగ్ బోనస్ వెంటనే చెల్లించాలి : టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్
- డీఎఫ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తునికాకు వెంటనే టెండర్లు పిలవాలని, అప్పటి వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట సోమవారం ఆదివాసులతో కలిసి సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎఫ్‌ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదల పొట్టగొట్టే అటవీ శాఖ ఆలోచనను విరమించుకోవాలని, తునికాకు టెండర్లు వెంటనే పిలవాలని డిమాండ్ చేశారు.

తునికాకు కూలీల పెండింగ్ బోనస్ చెల్లించాలని కోరారు. వ్యవసాయం తర్వాత తునికాకు సేకరణ రెండో పంటగా అటవీ ప్రాంతంలో ఉందని, ఆకు సేకరణ ద్వారా ఆదివాసులు, ఇతర పేదలు ఉపాధి పొందుతారని తెలిపారు. జిల్లాలో 30వేల మంది ఉపాధి పొందుతారని, కూలీలతో పాటు కల్లేదారులు, గోడౌన్ కార్మికులు, కాంట్రాక్టర్లు కూడా ఆదాయం పొందుతారన్నారు. పెద్ద పులులు సంచరిస్తున్నాయన్న పేరుతో ఈ సీజన్‌లో తునికాకు యూనిట్లను రద్దు చేయాలని అటవీ అధికారులు ప్రభుత్వానికి సిఫారసులు చేశారని, ఈ నిర్ణయం వల్ల పేదలు నష్టపోతారని అన్నారు.

జిల్లాలో రెండు డివిజన్ల పరిధిలో మొత్తం 25 యూనిట్లు ఉండగా.. మైనింగ్, కవాల్ టైగర్ కారిడార్, కడంబ టైగర్ కారిడార్ పేరుతో ఇప్పటికే చాలా యూనిట్లను తగ్గించిన పరిస్థితి ఉందని, తగ్గిన యూనిట్ల పరిధిలో కూలీలు ఉపాధి కోల్పోతున్నారన్నారు. పులుల సాకు చూపి పేదల కడుపు కొడితే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు పునరాలోచించాలని, దీనిపై ఎమ్మెల్యేలు స్పందించాలని కోరారు. అదే విధంగా 2016 నుంచి తునికాకు బోనస్ పెండింగ్‌లో ఉందని, ఇంకా 6300 మందికి కోట్ల రూపాయలు రావాల్సి ఉందని..

వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొరెంగ మాలశ్రీ, జిల్లా సహాయకార్యదర్శి నల్లి దామోదర్, తునికాకు కల్లేదారుల సంఘం అధ్యక్షులు చన్నపురి కాశీనాథ్, నాయకులు కమలాకర్, మడే శైలేష్, దిగిడ శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, జిల్లా అధ్యక్షులు గేడం టికానంద్, జిల్లా కోశాధికారి దుర్గం రాజ్ కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు ముంజం ఆనంద్ కుమార్, వివిధ గ్రామాల తునికాకు కూలీలు పాల్గొన్నారు.

అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందనీ, ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని తెలిపారు. ఎయిమ్స్‌ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి వివరిస్తానని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి విస్తరణపై కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఫార్మా కంపెనీలు ముందుకు రావాలి

మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ కోసం పెద్ద పెద్ద ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను ఉపయోగించాలని సీఎం కోరారు. తద్వారా ఆయా సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఏదో ఒక ఆసుపత్రిలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లుల విడుదల

బోధనాస్పత్రులు, ప్రభుత్వాస్పత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాస్పత్రులకు ఇక నుంచి ప్రతి నెలా ఆయా బిల్లులను విధిగా విడుదల చేయాలనీ, అదే విధంగా ప్రయివేటు ఆస్పత్రులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లించేలా ఒప్పందం చేసుకోవాలని సూచించారు. జూనియర్ డాక్టర్లు , ఆశా వర్కర్లు, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆరా తీశారు. వాటి ద్వారా మెరుగైన సేవలు అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఉన్నతస్థాయి సమావేశంలో రాష్ట్ర రైల్వే భద్రతపై డీజీపీ సమీక్ష

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో రైల్వే భద్రతపై ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా సమీక్షించారు. డీజీపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రైల్వే పోలీసు విభాగం అదనపు డీజీ మహేశ్ భగవత్, రాష్ట్ర రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) డైరెక్టర్ జనరల్ అరుణ్ కుమార్, రాష్ట్ర రైల్వే సెక్యూరిటీ విభాగం ఐజీ ఠాకూర్, సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా, రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం డీఐజీ తబ్సీల్ ఇక్బాల్, ఐబీ హైదరాబాద్ ఎస్పీ దామోదర్‌రెడ్డి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి గుప్తా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైల్వే పరిధిలోని అనుమానిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సినవసరమున్నదని నొక్కి చెప్పారు. మరోవైపు, రైల్వే ట్రాక్‌లపై జరుగుతున్న ప్రమాదాలపై మరింత లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉన్నదనీ, కొన్ని ఘటనలపై ఏమరపాటుతో దర్యాప్తు సాగించటం వలన దుష్పరిణామాలు ఎదురయ్యే అవకాశమున్నదని హెచ్చరించారు. జీఆర్పీలో సిబ్బంది సంఖ్యను పెంచటానికి అవసరమైన ప్రతిపాదనలను తనకు పంపితే ఆ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తానని డీజీపీ హామీ ఇచ్చారు. రాష్ట్ర రైల్వే పోలీసు విభాగం అదనపు డీజీ మహేశ్ భగవత్ మాట్లాడుతూ.. నాంపల్లి, ఖాజీపేట్ రైల్వే పోలీసు స్టేషన్లు ప్లాట్‌ఫామ్‌లకు సమీపంగా ఏర్పాటు చేయటం వలన బాధితులకు ఫిర్యాదు చేయటానికి సులువుగా ఉంటుందని అన్నారు. అలాగే, రాష్ట్రంలో 12 రైల్వే పోలీసు స్టేషన్లు, 17 రైల్వే పోలీసు అవుట్ పోస్టులు ఉన్నాయనీ, వీటి సమీపంలో మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సినవసరమున్నదని తెలిపారు. రైల్వే స్టేషన్లు, రైళ్లు, ప్లాట్‌ఫామ్‌లపై ఏదేనీ అనుమానిత వస్తువులు కనిపించినా.. అనుమానిత వ్యక్తుల సంచారం కనిపించినా.. వాటి గురించి రైల్వే పోలీసులకు వెంటనే సమాచారం అందివ్వాలని ఆయన ప్రయాణికులను కోరారు.

ఎన్నికలైనా జరపండి.. సర్పంచులనైనా కొనసాగించండి

- స్పెషల్ ఆఫీసర్లతో ప్రజాస్వామ్యం ఖూనీ : మురళీధర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలనీ, లేనిపక్షంలో, సర్పంచులనైనా బాధ్యతల్లో కొనసాగించాలని బీజేపీ నేత మురళీధర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం, ధరణి, ఔటర్ టోల్‌గేట్ లీజ్ అతి పెద్ద స్కామ్‌లని ఆరోపించారు. కాళేశ్వరంపై విచారణ ఏమైందని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇండియా కూటమి హోటల్, వర్చువల్ మీటింగ్‌లకే పరిమితమనీ, ఆ కూటమికి కామన్ మ్యానిఫెస్టో, కామన్ డిక్లరేషన్ లేదని విమర్శించారు.

భారతీయ రైల్వేలో రికార్డుస్థాయి మూలధన వ్యయం

- దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతీయ రైల్వేలో గతేడాది ఏప్రిల్ ఒకటి నుంచి డిసెంబర్ 31 వరకు తొమ్మిది నెలల వ్యవధిలో రికార్డు స్థాయిలో మూలధన వ్యయం వినియోగించబడిందని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. రైల్వే అంతటా డిసెంబర్ వరకు మూలధన వ్యయం 75 శాతం వినియోగంకాగా దక్షిణ మధ్య రైల్వేలో 83 శాతం వరకు ఉపయోగించామని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది ఇదే కాలంతో పోల్చితే మూలధన వ్యయం వినియోగం సుమారు 33 శాతం అధికమని వివరించారు. భారతీయ రైల్వేలు ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు మొత్తం మూలధన వ్యయం (రూ.2.62 లక్షల కోట్ల)లో 75 శాతం అంటే సుమారు రూ.1.95 కోట్ల వినియోగాన్ని నమోదు చేసిందని తెలిపారు. భారతీయ రైల్వేలు 2022, డిసెంబర్‌లో రూ.1.46 కోట్ల వ్యయం వినియోగించబడిందని పేర్కొన్నారు. ఈ ఏడాది మూలధన వ్యయం వినియోగం గతేడాది ఇదే కాలంతో పోల్చితే సుమారు 33 శాతం ఎక్కువ అని వివరించారు. ఈ పెట్టుబడి నూతన లైన్లు, డబ్లింగ్, గేజ్ మార్పిడి ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడం వంటి వివిధ మౌలిక సదుపాయాల కల్పనలో కనిపిస్తుందని తెలిపారు. రైల్వేలో ప్రయాణికుల భద్రత అత్యంత కీలకమనీ, అందుకు సంబంధించిన పనులను అభివృద్ధి చేయడానికి గణనీయంగా ఖర్చు పెట్టామని పేర్కొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో డిసెంబర్ వరకు సుమారు 83 శాతం మూలధన వ్యయం వినియోగాన్ని చేసిందని వివరించారు. మొత్తం మూలధన వ్యయ బడ్జెట్ కేటాయింపు రూ.16,599 కోట్లలో డిసెంబర్ వరకు రూ.13,690 కోట్లు అంటే సుమారుగా 83 శాతం వినియోగించామని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరం డిసెంబర్ వరకు దక్షిణ మధ్య రైల్వే రూ.5,878 కోట్లు మూలధన వ్యయం చేసిందని పేర్కొన్నారు. ఈ ఏడాది మూలధన వ్యయం గతేడాది ఇదే కాలంతో పోల్చితే సుమారు 43 శాతం అధికమని వివరించారు.

అక్రమ నిర్మాణాలంటూ దళితుల ఇండ్ల కూల్చివేత

- ముషీరాబాద్‌లో గుడిసెలను నేలమట్టం చేసిన జీహెచ్ఎంసీ అధికారులు
- అడ్డుకున్న ప్రజాసంఘాల నాయకులు.. అరెస్ట్
- బస్తీ వాసుల ఆందోళన



నవతెలంగాణ - ముషీరాబాద్

హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్‌లో పేదల గుడిసెలను అక్రమ నిర్మాణాలంటూ జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం కూల్చేశారు. అడ్డుకోబోయిన ప్రజాసంఘాల నేతలను అరెస్టు చేశారు. దాంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

స్వామి వివేకానంద నగర్‌లో కొందరు దళితులు దాదాపు 70 ఏండ్లుగా ఇండ్లను నిర్మించుకొని నివాసముంటున్నారు. సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ అధికారులు తమ సిబ్బంది.. పోలీసులతో వచ్చి ఇండ్లను కూల్చివేశారు. స్థానికులు ఆందోళనలు నిర్వహించే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. కూల్చివేతల సమయంలో ఆందోళన చేసిన పలువురు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. 70 ఏండ్లుగా నివాసం ఉంటున్న తమ గుడిసెలను తొలగించడంపై కాలనీవాసులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. నోటీసులు ఇవ్వడం తప్ప తమ నివాసానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఇండ్లను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇంట్లో సామాన్లను సైతం తీయకుండానే.. ఒకేసారి ఇండ్లను పూర్తిస్థాయిలో నేలమట్టం చేసి తమకు నిలువ నీడ లేకుండా చేశారని తెలిపారు. 1990లో శతాబ్ది అపార్ట్‌మెంట్ వారు ఇక్కడ నాలా పక్కన స్థలాన్ని తీసుకొని, నాలా స్థలాన్ని కూడా కబ్జా చేసి అపార్ట్‌మెంట్ నిర్మించుకున్నారని ఆరోపించారు. దళితులమనే తమను కించపరుస్తూ అపార్ట్‌మెంట్ వాసులు తమపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. వారికి విశాలవంతమైన రోడ్ల కోసం తమ ఇండ్లను కూల్చేశారని ఆరోపించారు. 23 కుటుంబాలు జీవిస్తున్న ఇక్కడ రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నామని, అందరం పనులు కడుతున్నామని తెలిపారు. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వస్తుందని తెలుసుకొని ముందుగానే ఇండ్లను పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారని వాపోయారు. ప్రభుత్వ అధికారులు కూడా శతాబ్ది అపార్ట్‌మెంట్ వారి మాటలు విని తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వివేకానంద నగర్ కాలనీ వాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులు కేటాయించే వరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని బస్తీ వాసులు అన్నారు.

అప్రమత్తంగా లేకుంటే... కేరళలోనూ మణిపూర్ తరహా హింస

- రాజకీయ ఆర్థికవేత్త పరకాల హెచ్చరిక
- మోడీ పాలనలో అంతా వినాశనమే
- వారు చెప్పేవన్నీ అబద్ధాలే
- పేదరికం, నిరుద్యోగం,రుణభారంపెరిగిపోతున్నాయి

కొచ్చి : అప్రమత్తంగా లేకుంటే ఈ రోజు మణిపూర్‌లో జరుగుతున్న హింసే దక్షిణాది రాష్ట్రమైన కేరళలోనే జరగవచ్చునని ఆర్థిక రాజకీయవేత్త పరకాల ప్రభాకర్ హెచ్చరించారు. కేరళలోని కొచ్చిలో ఎస్.రమేశన్ స్మారకోపన్యాసం ఇచ్చిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారు. పరకాల సతీమణి నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తన భార్య కేంద్ర మంత్రి అయినప్పటికీ ఆయన బీజేపీ ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు సంధించడం గమనార్హం.

మణిపూర్‌లో కొనసాగుతున్న మతపరమైన హింసాకాండను పరకాల ప్రస్తావిస్తూ 'దీనికి అడ్డుకట్ట వేయకపోతే ఈ రోజు మణిపూర్‌లో జరుగుతున్నదే ఎక్కడైనా జరగవచ్చు. ఎక్కడైనా, ఏదైనా జరుగుతుంది కానీ కేరళలో జరగదన్న భావనతో ఉండవద్దు' అని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా లేకపోవడం, ఎన్నికల్లో మైనారిటీలకు పార్టీ టిక్కెట్లు ఇచ్చేందుకు కాషాయ పార్టీ నిరాకరించడం వంటి పరిణామాలను ప్రస్తావిస్తూ దేశంలో నివసిస్తున్న మైనారిటీల అవసరమే లేదని వారు స్పష్టం చేస్తున్నారని చెప్పారు.

'ఇవాళ ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి. రేపు క్రైస్తవులు, ఆ తర్వాత జైనులపై జరగొచ్చు. మనం అప్రమత్తంగా లేకపోతే కేరళలోనూ అలా జరగవచ్చు' అని పరకాల హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను, లౌకికతత్వాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. పేదరికం, నిరుద్యోగం, దేశ రుణభారం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. '1947 నుండి 2014 వరకూ మన దేశ రుణం 50 లక్షల కోట్ల రూపాయలు. గత తొమ్మిది సంవత్సరాల్లో అది 150 లక్షల కోట్లకు పెరిగింది. నిరుద్యోగం కూడా పెరిగిపోతోంది. ఇది ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సంక్షోభం. 1990 తర్వాత దేశంలోనే తొలిసారిగా 30 కోట్ల మంది ప్రజలు పేదరికంలోకి వెళ్లిపోయారు. ప్రభుత్వం మాత్రం తాను 23 కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి కల్పించామని చెప్పుకుంటోంది. వరల్డ్ హంగర్ సూచిక మన దేశానికి అతి తక్కువ ర్యాంక్ ఇచ్చింది. ప్రభుత్వమేమో అది తప్పని, ఆ సూచిక ఇచ్చిన వారు భారత వ్యతిరేకులని అంటోంది. వాస్తవాలు మాట్లాడే వారందరూ ప్రభుత్వ దృష్టిలో దేశ వ్యతిరేకులే' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

దేశంలో పేదరిక నిర్మూలనపై ప్రభుత్వ వాదన నిజమే అయితే మరో ఐదేండ్ల పాటు ఉచిత రేషన్ ఇవ్వడంలో అర్థమేముందని పరకాల ప్రశ్నించారు. 'ఇవాళ ప్రభుత్వం ఏం చెప్పినా నమ్మలేము. ఎందుకంటే అది ఇచ్చే సమాచారం విశ్వసనీయమైనది కాదు. వారు అన్నింటినీ మార్చేస్తారు. గతంలో నాలుగు లైన్ల రోడ్డులో ఒక కిలోమీటరు రోడ్డు పూర్తయితే దానిని కిలోమీటరుగా పరిగణించే వారు. కానీ ఇప్పుడు దానిని నాలుగు కిలోమీటర్లు అంటున్నారు. రోడ్లకు సంబంధించి ఎంతో చేశానని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. మీరు ఏదైనా సమాచారాన్ని అడిగితే అబద్ధాలు చెబుతారు లేదా అసలు చెప్పనే చెప్పరు' అని అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తాం

- డైరీ ఆవిష్కరణలో డాక్టర జి.గంగాధర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డు కార్యదర్శి, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ డాక్టర్ జి.గంగాధర్ హామీని చ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని టంగుటూరి అంజయ్యభవన్(కార్మిక శాఖ సంక్షేమ భవన్)లో తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాంమోహన్, ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు, రాష్ట్ర నాయకులు కె.జంగయ్య, తుపాకీ ఆంజనేయులు, ఎం.రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

- ముందస్తు బెయిల్ సవాల్ పిటిషన్ కొట్టివేత
- దర్యాప్తుకు నిరాకరిస్తే బెయిల్ రద్దుకు పిటిషన్ దాఖలు చేయొచ్చు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఊరట లభించింది. ముందస్తు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. చంద్రబాబుకు మంజూరైన ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరుచేయగా.. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. గతంలో సుప్రీంకోర్టు ఇదే కేసులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని రద్దు చేసిన నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది.

బీఆర్ఎస్‌లో ఆ ముగ్గురి పదవీకాలం ఏప్రిల్‌తో పూర్తి

- వద్దిరాజు, జోగినపల్లి, లింగయ్య యాదవ్‌లో ఒక్కరికే మరోదఫా ఛాన్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు ఎంపీల (రాజ్యసభ) పదవీకాలం ఏప్రిల్‌తో ముగియనుంది. వద్దిరాజు రవిచంద్ర, జోగినేపల్లి సంతోశ్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్ వారిలో ఉన్నారు. అయితే బీఆర్ఎస్‌కు రాష్ట్ర శాసనసభ సభలో ప్రస్తుత సంఖ్యాబలాన్ని బట్టి ఒక్కటే ఎంపీ సీటు తిరిగి రానుంది. వద్దిరాజుకు ఆ ఛాన్స్ దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టు సమాచారం.

శ్రీమంతుడు సినిమా దర్శకుడు కొరటాల శివకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

శ్రీమంతుడు సినిమా దర్శకుడు కొరటాల శివకు సుప్రీంకోర్టులో చుక్కెదురు అయింది. స్థానిక కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసు ఎదుర్కోవాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. స్వాతి పత్రికలో ప్రచురించిన కథను కొరటాల కాపీ చేశారని రచయిత శరత్ చంద్ర హైదరాబాద్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. శరత్ చంద్ర పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు దర్శకుడు కొరటాల శివపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దర్శకుడు కొరటాల శివ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కథను కాపీ కొట్టారనేందుకు ఉన్న ఆధారాలను రచయిత శరత్ చంద్ర కోర్టుకు సమర్పించారు. శరత్ చంద్ర సమర్పించిన ఆధారాలను నిర్ధారిస్తూ.... రచయిత సంఘం ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ హైకోర్టు, నాంపల్లి కోర్టు ఉత్తర్వులను సమర్థించింది. దీంతో కొరటాల శివ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

రెండు కుటుంబాల్లో ఆరుగురు మృతి
కుక్కను తప్పించబోయి బోల్తాపడిన కారు

వేగంగా ఢీకొట్టి వెళ్లిన లారీ

- దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా మిర్యాలగూడలో ఘటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మరికొన్ని నిమిషాల్లో ఇంటికి చేరుకుంటామనేలోపు లారీ రెండు కుటుంబాలను కబలించింది. కుక్కను తప్పించబోయి బోల్తా పడిన కారును లారీ వేగంగా ఢీకొట్టడంతో ఆరుగురు మృతి చెందారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానసి కాలనీ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన ఫొటో గ్రాఫర్ చెరుకుపల్లి మహేష్ (35) , అతని భార్య జ్యోతి(30), కుమార్తె రిషిత(8), కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న అతని తోడల్లుడు వలిగొండ మండలం గోల్నేపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మచ్చేందర్(38), అతని భార్య మాధవి, కుమారుడు లియన్సీ(2) ఈనెల 26న దైవదర్శనాలకు కారులో వెళ్లారు. వీరితోపాటు స్నేహితులు కూడా కారులో బయల్దేరారు. ఏపీలోని పెద్దగ్రంచిపోలు, విజయవాడ, ఈనెల 27న మచిలీపట్నం, 28న మోపిదేవి దైవ దర్శనం చేసుకున్నారు. తిరిగి వస్తూ ఆదివారం రాత్రి పది గంటల సమయంలో దామరచర్ల మండలం కొండ్రపోలు వద్ద దాబాలో భోజనం చేశారు. ఆ తర్వాత ఇంటికి కూత వేటు దూరం లో అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై కృష్ణమానస కాలనీ సమీపంలో కుక్కను తప్పించబోయి కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. రోడ్డుకు మరో వైపు పల్టీ కొట్టి పడిపోగా.. అదే సమయంలో గుంటూరు వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో కారులో ఉన్న ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మాధవికి ఏరియా స్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం ఆమె మృతి చెందింది. జ్యోతి, మాధవి సొంత అక్కాచెల్లెళ్లు. లారీ ఆగకుండా వెళ్లగా అద్దంకి వద్ద పోలీసులు పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. డీఎస్పీ వెంకటగిరి, టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలా నికి చేరుకొని ప్రమాదం వివరాలు తెలుసు కున్నారు. మృతదేహాలను ఏరియాస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.


(ఫైల్)

పలువురు పరామర్శ

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు పరామ ర్శించారు. ఏరియా ఆస్పత్రిలో మృతదేహాలను సందర్శించి కుటుంబీకులను ఓదార్చారు. వెంట మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, కాంగ్రెస్ పట్టణా ధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లాధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వ ర్లు, రామ్మూర్తి, నాయుడు ఉన్నారు.

అన్నీ తానైన మేనత్త..

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని నాగులపాడు అన్నారం గ్రామానికి చెందిన నారాయణ - మంగమ్మ దంపతుల కుమార్తెలు జ్యోతి, మాధవి. నారాయణ మద్యానికి బానిసై ఇంటి విషయాలను పట్టిం చుకోకపోవడంతో భార్యాభర్తలు 13 ఏండ్ల కిందట విడిపోయారు. దాంతో మంగమ్మ తల్లి గారైన బేతవుల్లో ఉంటోంది. అప్పటికే 16 సంవత్సరాల వయస్సున్న జ్యోతి, 13 ఏండ్లు ఉన్న మాధవిని మిర్యాలగూడలో ఉంటున్న మేనత్త దేవులపల్లి పద్మ-నాగభూషణం దత్తత తీసుకున్నారు. వారికి అప్పటికే ఒక కుమారుడు ఉన్నాడు. అయినా, ఇద్దరు అమ్మాయిలను మేనత్త చదివించి.. పెండ్లిళ్లు చేసింది. జ్యోతికి మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడుకు చెందిన మహేష్‌తో వివాహం జరిగింది. మాదవికి గోల్నేపల్లికి చెందిన మచ్చేందర్‌తో వివాహమైంది. ఇరు కుటుంబాలు దైవదర్శనం కోసం వెళ్లి ప్రాణం కోల్పోడంతో మిర్యాలగూడలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

కాంగ్రెస్‌ను ఓటుతో కొడదాం



కారు పోయింది సర్వీసింగ్‌కే..

- బీజేపీ వచ్చాకనే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నామా..
- చేవెళ్లలో గులాబీ జెండా ఎగురవేద్దాం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పార్టీ చేవెళ్ల, పరిగి అసెంబ్లీ నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-చేవెళ్ల

రైతులను చెప్పుతో కొడతామంటున్న కాంగ్రెస్‌ను ఓటుతో కొడదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని చేవెళ్ల, పరిగి నియోజకవర్గాల పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 14 ఏండ్లపాటు కారు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉరికిందని, అదేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా తిరిగిందన్నారు. ప్రస్తుతం కారు సర్వీసింగ్‌కు మాత్రమే పోయిందని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారనీ, అందులో బలంగా మన వాణిని వినిపిస్తామనీ అన్నారు. 14 సీట్లలో చాలా తక్కువ మెజార్టీతో ఓడిపోయామని తెలిపారు. ఇప్పటి వరకు రెండెకరాల వరకే రైతుబంధు వచ్చిందని, రేవంత్ ఇస్తానని చెప్పిన రూ.15 వేలు ఎక్కడని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇబ్బందులకు గురి చేయకుంటే రూ. 7,500 కోట్లు 70 లక్షల మంది రైతుల అకౌంట్‌లలో పడేవ న్నారు. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ సామాన్య కార్యకర్త మాట్లాడే దానికంటే అధ్వానంగా ఉందన్నారు. మన నాయకుడు పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వస్తారని తెలిపారు.

బీజేపీ దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీ లేదు

బీజేపీ వచ్చాకే మనం బొట్టు పెట్టుకోవడం నేర్చుకున్నామనేలా ఆ పార్టీ నేతలు మాట్లాడున్నారని కేటీఆర్ విమర్శించారు. ఐటీఐఆర్‌పై బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో మాట్లాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. వ్యక్తిగత విభేదాలు పక్కకు పెట్టి అందరూ కలిసి పని చేయాలని, చేవెళ్లపై గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. వికారాబాద్ జిల్లా పూడూర్‌లో చేపట్టే నేవీ ర్యాడర్ స్టేషన్‌పై ప్రజాభిప్రాయం చేపట్టాలని డిమాండ్ చేశారు. నేవీ ర్యాడర్‌కు 12లక్షల చెట్లు కొట్టేయ డం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఇందుకు వ్యతి రేకంగా పోరాడే వారికి బీఆర్ఎస్ మద్దతుంటుందని చెప్పారు.

సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే దూరం

చేవెళ్లలో నిర్వహించిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరు కాలేదు. రెండ్రోజుల కిందటే ప్రోగ్రామ్ ఫిక్స్ చేశారు. అయితే ఎమ్మెల్యే ఒక రోజు ముందు నుంచే అంటీముట్టనట్టు వ్యవహరిస్తూ వచ్చారు. ఈ విషయంపై ఆరా తీస్తే ఇంట్లో ఎమ్మెల్యే కాలుజారి పడినట్టు కేటీఆర్‌కు సమాచారం ఇచ్చారు. నగరంలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు సభలో పార్టీ శ్రేణులు ప్రకటించారు. కొంతమంది మాత్రం కావాలనే ఎమ్మెల్యే రాలేదాని చర్చించుకుంటున్నారు. ఈ సమావేశాల్లో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, నాయకులు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మానాక్సియా కార్మికుల ధర్నా

- మద్దతు తెలిపిన సీఐటీయూ

నవతెలంగాణ - ఐడీఏ బొల్లారం

తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం మానాక్సియా కార్మికులు ధర్నా చేశారు. ధర్నాకు సీఐటీయూ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య మాట్లాడుతూ.. కలెక్టర్, డీసీల్ జోక్యం చేసుకొని మానాక్సియా పరిశ్రమ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పరిశ్రమ యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. ఏ ఒక్క చట్టాన్నీ అమలు చేయలేదన్నారు. కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం, సెటిల్మెంట్ చేయకుండా యంత్రాలను తరలించడం అత్యంత దుర్మార్గమన్నారు. కార్మికులకు ఎందుకు న్యాయం చేయలేదో బీఎంఎస్ సమాధానం చెప్పాలన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. కార్యక్రమంలో రాజు, విజయ్ న్యాయవాది, లతిప్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

రేపు హన్మకొండలో సీఐటీయూ బహిరంగ సభ

- ఫిబ్రవరి 3 వరకు జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హన్మకొండలో బుధవారం నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు తమ యూనియన్ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగుతాయనీ, 31న వేలాది మంది కార్మికులతో నిర్వహించబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశాల నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేస్తున్నదనీ, 31న హన్మకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుంచి పబ్లిక్ గార్డెన్స్ వరకు వేలాది మందితో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే బహిరంగ సభలో సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బీవీ.రాఘవులు, సీఐటీయూ అఖిల భారత ప్రధన కార్యదర్శి తపన్‌సేన్, కోశాధికారి ఎం.సాయిబాబు ముఖ్య అతిథులు పాల్గొంటారని తెలిపారు. ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, కార్మిక సమ్మెకు ముందు జరుగుతున్న ఈ సమావేశాలకు ప్రాధాన్యత నెలకొందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మోడీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై లోతుగా చర్చించి సమగ్ర కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.

వర్సిటీలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

అంబేద్కర్ వర్సిటీ జాతీయ సదస్సులో హరగోపాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో విశ్వవిద్యాలయాలకు కేటాయించే బడ్జెట్ క్రమంగా తగ్గుతున్నదనీ, తద్వారా పేద పిల్లలకు ఫీజులు భారంగా పరిణమించాయని కేంద్రీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ జి హరగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. విశ్వవిద్యాలయాలను ఆర్థికంగా ఆదుకోకపోగా జీతభత్యాలకు అవసరమైన సొమ్మును కూడా విద్యార్థుల దగ్గర ఫీజుల రూపంలో వసూలు చేసేలా చేస్తున్నాయనీ, దీని ద్వారా పేదలు ఉన్నత విద్యకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'భారతదేశంలో ఉన్నత విద్య-నాణ్యమైన విద్య, సమస్యలు, సవాళు 'అనే అంశంపై రెండురోజులపాటు జాతీయ సదస్సు ముగింపు సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మతం ఓ శక్తి వనరుగా మారి తాజాగా విద్యారంగంలోకి కూడా పాకిందని అన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందన్నారు.

బలహీన వర్గాలు, పేద వర్గాల విద్యార్థులే ఎక్కువ సంఖ్యలో అభ్యసిస్తారనీ, ఇది శుభాపరినామమని చెప్పారు. నేర్చుకునే క్రమంలోనే ప్రశ్నించే తత్వం అలవడాలనీ, తద్వారా జ్ఞానం వస్తుందని వివరించారు. భారతీయ విశ్వవిద్యాలయాలు తమ విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఫీజులను నిర్దేశించాలనీ, ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల్లో నిధుల కోతతో విశ్వవిద్యాలయాలు అల్లాడుతున్నాయని అన్నారు. అంబేద్కర్ వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె సీతారామారావు మాట్లాడుతూ దేశంలో అన్ని ఉన్నత విద్యాసంస్థలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

ఆయా సంస్థలను పర్యవేక్షించే అనేక రెగ్యులేటరీ బాడీలు తీసుకునే అనాలోచిత నిర్ణయాలు, అప్పటికప్పుడు మార్చుకునే నిర్ణయాలతో విద్యాసంస్థలకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ఘంటా చక్రపాణి, సామాజిక శాస్త్రాల విభాగం డీన్ వడ్డాణం శ్రీనివాస్, సెమినార్ డైరెక్టర్ బోజు శ్రీనివాస్, కో డైరెక్టర్ పరకుశం వెంకటరమణ, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్రాల ఆచార్యులు ఎం. హన్మంత రావు, హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ డీన్, ఆర్‌వి రమణ మూర్తి, జంటనగరాల పర్యావరణ ప్రాంతీయ కేంద్రం మాజీ డైరెక్టర్ ఆచార్య వై పార్థసారధి, హెచ్‌సీయూ సామాజిక శాస్త్ర విభాగ అధిపతి జి నాగరాజు, ఓయూ ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ మాజీ అధిపతి ఎం చెన్నబసవయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.



నియంతలా కేటీఆర్ వ్యాఖ్యలు

- సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
- నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలను అవమానించేలా ఆయన వ్యాఖ్యలు
- ఎన్నికల షెడ్యూల్‌లోపు ఢిల్లీలోని ఉమ్మడి భవన్‌పై స్పష్టత వస్తుందని వెల్లడి
- ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి కేటీఆర్ నియంతలా మాట్లాడుతున్నారని ఢిల్లీలోని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి అన్నారు. రాజ్యాంగ బద్ధ హోదాలో ఉన్న సీఎంను అవమానిస్తూ... అప్రజాస్వామికమైన కామెంట్లు చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించిలా ఉన్నాయన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చరణ్ కౌశిక్ యాదవ్, భూపతి రెడ్డి, ఇతర ముఖ్యనేతలతో కలిసి ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే ప్రగతి భవన్ గేట్లు బద్ధలుకొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాంతంత్ర్యం కల్పించారన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అలాంటి వ్యక్తి ఎవరి కాలిగోటికి సరిపోడో కేటీఆర్ చెప్పాలన్నారు. ప్రతిపక్షపార్టీ నేతగా నిర్మాణాత్మకంగా సలహాలు ఇస్తే తీసుకుంటామని, అంతేకాని అహంకార పూరిత వ్యాఖ్యాలు చేస్తే ఊరుకోమన్నారు. సీఎంను విమర్శిస్తూ.... ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఢిల్లీలోని ఉమ్మడి భవన్ విభజన పూర్తవుతుందని మల్లు రవి అన్నారు. భవన్ విభజన అంశానికి సంబంధించి సోమవారం కేంద్ర హోం శాఖ అడిషనల్ సెక్రటరీతో భేటీ అయినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఏపి ప్రభుత్వాల ప్రతిపాదనలపై అధికారులతో చర్చించామన్నారు.

వారం రోజుల్లో సీఏఏ అమలు

- 'గ్యారంటీ' ఇచ్చిన కేంద్ర మంత్రి శంతను ఠాకూర్



కొల్‌కతా : పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) వారం రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు చేస్తామని కేంద్ర షిప్పింగ్, పోర్ట్స్, వాటర్‌వేస్ శాఖ మంత్రి శంతను ఠాకూర్ 'గ్యారంటీ' ఇచ్చారు. ఈ చట్టం 2019లో పార్లమెంట్ ఆమోదం పొందిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లా కాక్‌ద్వీప్‌లో ఠాకూర్ విలేక రులతో మాట్లాడుతూ 'అయోధ్యలో రామ మందిరం ప్రారంభమైంది. ఇప్పుడు నేను మీకు గ్యారంటీ ఇవ్వగలను. రాబోయే ఏడు రోజుల్లో బెంగాల్ లో మాత్రమే కాదు...దేశమంతటా సీఏఏను అమలు చేస్తాం. ఈ చట్టాన్ని ప్రతి రాష్ట్రంలోనూ అమలు చేస్తాం' అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు సంధించారు. తృణమూల్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చినప్పటికీ మతువా తెగకు చెందిన వారికి ఓటు హక్కు, ఆధార్ కార్డులు నిరాకరించిందని చెప్పారు.

'1971 తర్వాత బెంగాల్‌కు వలస వచ్చిన వారికి ఓటర్ ఐడీలు, ఆధార్ కార్డులు ఉన్నాయని ముఖ్యమంత్రి తరచుగా చెబుతూనే ఉన్నారు. వారంతా దేశ పౌరులేనని అంటున్నారు. అయితే వేలాది మందికి ఇప్పటికీ ఓటరు కార్డులు లేవు. వారంతా మతువా తెగకు చెందిన వారు. బీజేపీ మద్దతుదారులు. అందుకే వారికి ఓటర్ ఐడీ కార్డులు నిరాకరిస్తున్నారా? రాజకీయ అజెండాతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేస్తోంది. భవిష్యత్ తరాల వారికి భద్రత కల్పించాలంటే 1971 తర్వాత దేశానికి వలస వచ్చిన వారికి పౌరసత్వం కల్పించాలి. అందుకే కేంద్రం సీఏఏ తీసుకొస్తోంది. అందుకే ఈ చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది' అని ఠాకూర్ తెలిపారు.

సీఏఏ అంటే...

పౌరసత్వ సవరణ చట్టాన్ని వారం రోజుల్లో అమలు చేస్తామని కేంద్ర మంత్రి ఇచ్చిన హామీ ఇప్పట్లో అమలయ్యే అవకాశాలు కన్పించడం లేదు. సీఏఏ అమలుకు సంబంధించిన నియమ నిబంధనల్ని కేంద్రం ఇప్పటి వరకూ రూపొందించనే లేదు. ఈ చట్టాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. చట్టానికి పార్లమెంట్ ఆమోదం లభించిన వెంటనే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి 2014 డిసెంబర్ 31వ తేదీకి ముందు మన దేశానికి వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

ఎవరీ మతువాలు ?

మతువాలు షెడ్యూల్డ్ కులాలకు చెందిన నామశూద్ర తెగ వారు. వీరు మన దేశంలోకి పెద్ద సంఖ్యలో వలస వచ్చారు. దేశ విభజన సమయంలోనూ, ఆ తర్వాత 1971లో జరిగిన బంగ్లాదేశ్ విముక్తి పోరాట సమయంలోనూ వీరు భారత్‌లో ప్రవేశించారు. బెంగాల్‌లో మూడు కోట్ల మంది మతువాలు ఉండగా వారిలో ఎక్కువ మంది ఉత్తర 24 పరగణాలు, నదియా జిల్లాల్లోనే ఉంటున్నారు. వీరు మన దేశానికి రావడానికి దారితీసిన పరిస్థితుల కారణంగా వారిలో చాలా మందికి భారత పౌరసత్వం లభించలేదు.

మతిభ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్‌ను పిచ్చాస్పత్రులో చేర్పించాలి

రేవంత్‌ను కోరిన బండి సుధాకర్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మతిభ్రమించి అవాస్తవాలు మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను పిచ్చాస్పత్రులో చేర్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌ను సీఎం చేస్తాననడం, హైదరాబాద్ ఆటోల్లో తిరుగుతూ చీప్ ట్రిక్స్ చేయడం వంటి వాటితో కేటీఆర్ మానసిక పరిస్థితి బాగాలేదనే అనుమానం కలుగుతుందని తెలిపారు. అందువల్ల మానసిక ఆరోగ్యచట్టం సెక్షన్ 12 (2) కింద కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నుండి ఎల్‌ఓసీ ఇచ్చి చికిత్స చేయించి, హెల్త్ బులెటిన్ విడుదల చేయాలి అని బండి సూచించారు.

" ప్రజా తీర్పుతో ప్రజాస్వామ్యబద్ధంగా రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. ఎన్నికలకు ముందే సీఎంగా ప్రమాణ స్వీకారం తేదీని ప్రకటించిన సత్తా గల నాయకుడు రేవంత్ రెడ్డి. మీ అరాచకాలను, అక్రమాలను ప్రజల ముందుంచి ప్రజాభిమానంతో కాంగ్రెస్ పార్టీని అధికారం వైపు నడిపించి ముఖ్యమంత్రి అయిన ఘనత రేవంత్ రెడ్డిది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాల్సింది పోయి, చౌకబారు విమర్శలు చేస్తున్నారు. తక్షణమే సీఎంకు కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

" కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ నాయకులు ఇష్టారీతిన దోచుకున్నారు. అధికారంలో ఉన్నపుడు కేటీఆర్ చేసిన అవినీతి, అక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర విచారణ జరిపిస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అవినీతిపై అన్ని వాస్తవాలు త్వరలోనే బయటకొస్తాయి. ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి రావటంతో కేటీఆర్‌కు వెన్నులో వణుకు పుడుతున్నది. ఆ భయంతోనే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ఖబడ్దార్ కేటీఆర్... ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకో, మీ అవినీతి బయటపడి, నడివీధిలో నిలబడే రోజు దగ్గర్లోనే ఉంది." అని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. మీడియా సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ చరణ్ యాదవ్ పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,050	▲ 100
22 క్యారెట్లు	57,800	▲ 100
కిలో వెండి	77,700	▲ 200



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 107
రిటైల్ (లైవ్)	రూ. 129
స్కిన్‌తో	రూ. 187
స్కిన్‌లెస్	రూ. 213

ఆ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తాం..

'నారాయణ పేట-కొడంగల్'పై మంత్రి ఉత్తమ్ హామీ

వివరాలు వెల్లడించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నారాయణపేట్, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు వాకేటి శ్రీహరి ముదిరాజ్, చిట్టెం పర్ణికారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీ చందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం వద్దగల మీడియా పాయింట్‌లో వారు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాలనే నినాదంతో నాడు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ నీటి ప్రాజెక్టులకు నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల వద్ద ఫొటోలు దిగి అంతా తామే చేసినట్టు ఫోజులిచ్చారని విమర్శించారు. నారాయణ పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టేందుకు జీవో నెం 69 తీసుకొచ్చినా..గత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా అది మూలన పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష ఎకరాలకు పైగా సాగునీరందించే ఆ ప్రాజెక్టు పూర్తయితేనే ఆ ప్రాంతం పచ్చబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తుత నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వివరించామని తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. వాకేటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కోయల్ సాగర్ ప్రాజెక్టును అదనంగా మరో రెండు టీఎంసీల నీటి సామర్థ్యంతో విస్తరించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు పోయినట్టు తెలిపారు.ఉమ్మడి జిల్లాలో గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులకు పూర్తి చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి ఆంధ్ర కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రాజక్టులను నీరుగార్చారనీ, ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదని విమర్శించారు.

పేద మహిళకు ఆర్థిక సహాయం చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ నిరు పేద కుటుంబానికి చెందిన వెంకటమ్మకు కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి మానవతా హృదయంతో ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం అల్మాస్ గుడలోలోని 5వ డివిజన్ వినాయక హిల్స్‌లో నివసిస్తున్న వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి కార్పొరేటర్ ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పేద ప్రజలకు సహాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులు మిన్న అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాగోల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లోని ఆనంద్ నగర్ చౌరస్తాలో ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ డి .నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహించారు. మద్యం సేవించి వాహనాల నడుపుతున్న 12 మందిని గుర్తించి కేసులు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. 12 మందిలో ముగ్గురు కార్లు నడిపిన వారు, ఒకరు ఆటో, 8 మంది ద్విచక్ర వాహనాల నడిపిన వారని, వాహనాల ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. మద్యం సేవించి వాహనాన్ని నడుపుతున్న వారికి మంగళవారం ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరు పరుచునున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు కానిస్టేబులు పాల్గొన్నారు.



పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు తొలగింపు

నవతెలంగాణ-సంతోష్ నగర్

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని చంపాపేట డివిజన్ విద్యుత్ శాఖ డీఈ పెద్దింటి సురేష్ పేర్కొన్నారు. పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను డీఈ సురేష్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది తొలగించారు. అదేవిధంగా సాహెబ్ నగర్, కలాన్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కలిగిస్తున్న పలు చెట్లకొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు డీఈ సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిలో 138 ఫిర్యాదులు







నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నగర వ్యాప్తంగా వివిధ సమస్యలకు సంబంధించిన 138 ఫిర్యాదులు అందాయి. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

ఎల్బీ నగర్ జోనల్ కార్యాలయంలో

ఎల్బీనగర్ : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలతో ప్రతీ సోమవారం ఎల్బీ నగర్ జోనల్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్టు ఎల్బీ నగర్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ పంకజం తెలిపారు. సోమవారం ఎల్బీ నగర్ జోనల్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించారు. మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయంలోని సెక్షన్ అధికారులందరూ పాల్గొన్నారు.

చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో..

ధూల్ పేట్ : ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో వాటి పై చర్యలతో తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న తెలిపారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి పలు సమస్యలపై నాలుగు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమం లో జోనల్ పరిధిలోని ఆస్తి పన్ను, టౌన్ ప్లానింగ్‌కు చెందిన రోడ్డు విస్తరణ, అక్రమ నిర్మాణాలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు అందాయన్నారు. ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జోనల్ జాయింట్ కమిషనర్ శైలజ, ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, జోన్ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ (యూబి డి) అమీనా బీ, ఎ. యం సీ రాజారావు, టౌ న్ ప్లానింగ్ ఏసీపీ విఠల్, ఎంటమాలజీ ఏఈ రాజా మాని, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



లిఫ్ట్ అడిగి గొలుసు చోరి..

- ఇద్దరు మహిళలు అరెస్టు

నవతెలంగాణ- నాగోల్.

దారిలో లిఫ్టు అడిగి దష్టి మరల్చి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు మహిళలను అరెస్టు చేసిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ రాఘవేంద్ర కాలనీకి చెందిన పసుపులేటి శిరీష, ఎల్బీనగర్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన బాదర్ ఉన్నిస్సా బేగం అలియాస్ సమీరా లు ఆదివారం బండ్లగూడ ప్రాంతంలో ఒక కారును ఆపి లిఫ్ట్ అడిగి ఎక్కారు. అనంతరం కారు యజమానిని మాటల్లో పెట్టి అతని దష్టిని మరల్చి మెడలో ఉన్న గొలుసు ను దొంగిలించారు. వెంటనే బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అప్రమత్తమై వారిని గుర్తించి పట్టుకొని వారి వద్ద ఉన్న రెండు బంగారు గొలుసులను రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఉన్నిసా బేగం ఇప్పటికే మరో వ్యక్తితో కలిసి నేరం చేయడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్టు పోలీసులు తెలిపారు. లిఫ్ట్ అడిగే వారి పట్ల అప్రమత్తం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీసులు సూచిస్తున్నారు.



నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్ నగర్

మలక్‌పేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా అన్నారు. ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో తీగల గూడా రోడ్డు వాహిద్ నగర్‌లో కియోస్క్ అండ్ స్ట్రీట్ ఫ్యూచర్ ఫర్ వెండింగ్ జోన్‌ను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. పలు అభివద్ధి పనులకు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని న్యూ డ్రయినేజీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందించాలన్నారు. సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. స్థానిక కాలనీ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానిక మలక్‌పేట్‌కార్పొరేటర్ ఎండి సైఫుద్దీన్ షఫీ, సీనియర్ నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీకి ఘన సన్మానం

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ మలక్‌పేట డివిజన్ మాజీ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ప్రతినిధి బందం కలిసి శాలువా బోకే లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కోదండరాంకు మంత్రి పదవి దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కోదండరాం ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మెన్ చౌకి రవికుమార్ పటేల్, మలక్‌పేట్ రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహ్మద్ గౌస్, మలక్‌పేట టీజేఎస్ అధ్యక్షులు, ఇన్‌చార్జ్ లక్ష్మణులు ఆయనను అభినందించిన వారిలో ఉన్నారు.

కోదండరాంకు శుభాకాంక్షల వెల్లువ



తుర్కయంజాల్ : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను సోమవారం పూర్వ హయత్ నగర్ మండల జేసీ చైర్మెన్ కందాల బలదేవరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉద్యమ కారుల ఫోరం కన్వీనర్ కొంతం యాదిరెడ్డి లు మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. దివంగత శ్రీ కాళోజి నారాయ ణరావు, ఆచార్య జయశంకర్ సర్ ఆశయాలను వారిరువురి సిద్ధాంతాలను నిలబెట్టాలని కోరారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర వహించి అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ను ఐక్యం చేసి రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా పనిచేశారని కొనియాడారు. సకల జనులను సబ్బండ వర్గాలను ఏకం చేయడంలో కీలకపాత్ర వహించిన తెలం గాణ ఉద్యమనేత కు సముచిత స్థానం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు.



శ్రీసాయి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మీర్ పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 41వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బొక్క రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జనిగే జంగయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా వెలగలేటి విశ్వేశ్వరరావు 14మంది సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీ అభివద్ధి కోసం నిరంతరం కషి చేస్తామని తెలిపారు. ఒకరికొకరం సహకారంతోనే కాలనీ అభివద్ధి జరుగుతుందని అన్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా వారిని ఎన్నుకున్నందుకు కతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రజలకు సమస్య లేకుండా త్వరతగతిన పనులు పూర్తిచేసి అందించాలని అధికారులకు ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. సోమవారం అధికారులతో కలిసి బైరామల్ గూడ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బైరామల్ గూడ చెరువు వద్ద చెరువులోకి యూ.జీ.డి.నీరు రావొద్దు అని ఒక ప్రత్యేకమైన లైన్ గత మూడు సంవత్సరాల క్రితం కష్ణ నగర్ కాలనీ నుంచి బైరామల్ గూడ గ్రామం గుండా శుభం ప్యాలస్ మీదుగా సరూర్ నగర్ చెరువు వరకు నాలుగు ఫీట్ల యూ.జీ.డి.లైన్ వేయించినట్టు తెలిపారు. బైరామల్ గూడ చెరువు వద్ద చిన్న జంక్షన్ కట్టించినట్టు చెప్పారు. అయితే జంక్షన్‌ను ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం వల్ల చెత్త ,చెదారం పేరుకొనిపోయి లైన్స్ ఫ్లో సరిగ్గా వెళ్లక డ్రైన్ నీరు చెరువులోకి రావడం జరుగుతోందన్నారు. సాయి నగర్ కాలనీ, కాకతీయ కాలనీ ప్రజలు కొన్ని రోజుల క్రితం తన వద్దకు రావడం వల్ల చెరువును పరిశీలించినట్టు తెలిపారు. అధికారులకు పలు సూచనలు చేశారు. బైరామల్ గూడ చెరువు వద్ద ఉన్న జంక్షన్ వద్ద ప్రతీ రోజు చెత్తను తీయడానికి ఒక మనిషిని విధిగా ఎర్పాటు చేయాలని తెలిపారు. పక్కన నిర్మించిన యూ.జీ.డి.లైన్ నుంచి సివరేజ్ నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ చెరువు వద్ద ఉన్న గేట్‌ను ఒకసారి మొత్తం మీదకు లేపి మళ్ళీ ఒకసారి కిందకు దింపడం వల్ల ఏమి అయిన అడ్డంకులు ఉంటే తెలుస్తుందన్నారు.

త్వరలోనే చెరువు వాతావరణన్ని మెరుగుపరుస్తామని తెలిపారు. కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మెన్ నల్ల రఘుమరెడ్డి, ఇరిగేషన్ డి.ఈ.పవన్,ఎల్.బి.నగర్ సర్కిల్ కమిషనర్ దశరథ, ఈ.ఈ.కోటేశ్వరరావు,వాటర్ వర్క్స్ అధికారులు, నాయకులు సుంకోజు కష్ణమాచారి, రాజీరెడ్డి, బొంబాయి,మల్లేష్ గౌడ్,ఉమ మహేశ్వర్, వెంకట్ రెడ్డి, చుట్టుపక్కల కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

భూములు కబ్జా చేస్తున్నారని కలెక్టర్‌కు బీఎస్పీ ఫిర్యాదు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అధికారం ముసుగులో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను 59 జీవో ముసుగులో క్రమబద్ధీకరించేందుకు చేస్తున్నారని, సమగ్రమైన సర్వే చేసి, అట్టి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్/అదనపు కలెక్టర్‌కు బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు గ్యార మల్లేష్, చిత్రం కృష్ణ, చంచెల ధనరాజ్, చంచెల చిరంజీవి, రాంబాబు మాట్లాడుతూ పెద్ద అంబర్ పేట గ్రామ రెవెన్యూ సర్వేనెం. 244 / 104, 105 లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుని కుమారుడు, అతని సమీప బంధువు మండలంలోని ఓ గ్రామ పంచాయతీ సర్పంచ్, అతని భార్యతో పాటు, ఓ పాత్రికేయుడు ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్నారని ఆరోపించారు. అట్టి సర్వే నెం. ను సమగ్ర సర్వే చేసి, క్రమబద్ధీకరణను రద్దు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెం. 195, 182, 206 238లోని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణం చేపట్టారని గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు ఇచ్చినా రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. సర్వే నెం. 195 లోని బీఆర్ఎస్ నాయకుడు, బాటసింగారం సహకార సంఘం చైర్మెన్ లెక్కల విఠల్ రెడ్డి దాదాపు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ షెడ్డు, నిర్మాణాలు చేపట్టారన్నారు. గతంలో ఇది ప్రభుత్వం భూమిగా నాటి ఎమ్మార్వో ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారులు సర్వే చేసి పీఓడీ కింద స్వాధీనం చేసుకొని రాజీవ్ స్వగహ కార్పొరేషన్ కు ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా 51 మంది లబ్దిదారులకి ఇండ్ల పట్టాలు మంజూరు చేసి,అందుకు ఆర్డర్ కాపీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సర్వే నెం.206 లో జెడ్పీ రోడ్డుకు ఒక ఎకరం భూమిని కబ్జా చేసిన బీఆర్ఎస్ నాయకులు అక్బర్ అలీ ఖాన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. సర్వే నెం. 206 లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టి 59 జీవోలో దరఖాస్తు చేసుకొని కోట్ల రూపాయల కొల్లగొట్టాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకొని అట్టి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాట సింగారం గ్రామ రెవెన్యూ సర్వే నెం.10 లో జరిగిన అవకతవకలపై,మజీద్ పూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో జరిగిన భూ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నియామక పత్రాలు అందజేత



నవతెలంగాణ-నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగం చీఫ్ అడ్వైజర్ గా మణిమాల, జనరల్ సెక్రెటరీ గా మంజుల, మహిళా విభాగం కోశాధికారిగా జగతి, సీనియర్ ఉపాధ్యక్షులుగా పావని, అడ్వైజర్‌లుగా ఎమ్. శైలజ, అనిత ,అడిషనల్ అడ్వైజర్‌గా అర్చన , ఆధ్యాత్మిక కమిటీ చైర్మెన్ శాంతి, కోఆర్డినేటర్ నళిని, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద, వీఆర్వో సరిత , స్టేట్ వీపీగా పల్లవి, ఈసీగా తులసి లు నూతనంగా నియామకం అయ్యారు. ఈ మేరకు వారికి సోమవారం నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్

చైతన్యపురి ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన ఘట్కేసర్ డీఐగా బాధ్యతలు నిర్వహించారు. అంతకు ముందు చైతన్యపురి ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న నాగార్జున ఓ కేసు విషయంలో నిర్లక్ష్యంగా వహించాడని మల్టీజోన్-2కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు చేపట్టారు.

భారతికి జయచంద్రా రెడ్డి ట్రస్ట్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఎల్‌బీనగర్

ప్రమాదవశాత్తు షోలాపూర్ నందు యాక్సిడెంట్ జరగగా ప్రాణాలతో బయటపడ్డ భారతికి ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు భారతికి జయచంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు.

ప్రజల గొంతుకగా పనిచేస్తా



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన మహేశ్వరం నియోజకవర్గ ప్రజల గొంతుకగా పని చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓ కన్వెన్షన్ హాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో కతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివద్ధిని చూసి తనను గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్నది ఎన్నికల కాలమని, అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, కాలనీ, బస్తీల్లో పర్యటిస్తానని ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతాన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, నియోజకవర్గములోని మహేశ్వరం, కందుకూరు మండలాల, జల్ పల్లి, తుక్కుగూడ మునిసిపాలిటీల, మీర్ పేట్ కార్పొరేషన్ల, సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలయాలను సందర్శించిన ఎమ్మెల్యే

సంతోష్ నగర్

చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ పాలకమండలి చైర్మెన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు దగ్గరుండి ఆలయ అర్చకులతో కలిసి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మ కర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేకల యాదగిరి, సంబరాజు శైలజ, చీర తిరుమల్, బిల్లకంటికిరణ్, చేగొనిసురేష్ గౌడ్, మీర్ పెట్ మున్సిపల్ కార్పోరేటర్లు ,అనిల్ యాదవ్, బొక్కరాజేందర్ రెడ్డి,సిద్దాల లావణ్య తదితరులు పాల్గొన్నారు.



చైతన్యపురి : మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాము నిరంతరం పనిచేశామని, ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు తెలిపారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కే పురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో సబితా ఇంద్రారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకులు సబిత ఇంద్రారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా నిరంతరం పనిచేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో వేలాదిమందికి ఉపాధి కల్పించడంలో భాగంగా హైటెక్ సిటీని తలపించే విధంగా ఫ్యాబ్‌సి టీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మూరుకుంట్ల అరవింద్ శర్మ, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కొంద్ర శ్రీనివాస్, సాజీద్, పుష్పలతరెడ్డి, చామల శైలజారెడ్డి, స్వప్నరెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.



మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులకు ప్రాధ్యాన్యత

- సెట్విన్ ఎండీ. వేణుగోపాల్ రావు



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ప్రాధ్యాన్యత క్రమంలో నిరుద్యోగ యువతీ యువకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు తెలిపారు. సోమవారం సెట్విన్ మోతిగల్లి శిక్షణ కేంద్రంలో సాంకేతిక నిపుణుల సహకారంతో నూతనంగా ప్రవేశపెట్టిన బేసిక్ బయో మెడికల్ ఇక్విప్మెంట్ టెక్నీషియన్, ప్లంబింగ్, బేసిక్ ఫైర్ అలారం సిస్టంకు సంబంధించిన కోర్సులను సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్‌బాబుతో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఆయా కోర్సులలో ప్రధానంగా మెడికల్ ఇక్విప్మెంట్ రిపేర్ అండ్ మెయింటెనెన్స్ ఫైర్ అలారం రిపేర్, బేసిక్ ఎలక్ట్రానిక్స్ బయో మెడికల్ డివైసెస్, హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ మెడికల్ ఎక్విప్మెంట్, బేసిక్ టూల్స్ అండ్ కంపోనెంట్స్ ప్లంబింగ్ బేసిక్స్ బేసిక్స్ ఆఫ్ ఫైర్ అలారం సిస్టం, ఫైర్ అలారం కంట్రోలర్, స్మోక్ డిటెక్టర్స్ వంటివి చేర్చడం జరిగిందని అన్నారు. ఈ కోర్సులను మూడు నెలల కాలవ్యవధిలో పూర్తి చేయబడతాయని, తొలి విడతలో కేవలం మోతిగల్లి సెట్విన్ శిక్షణ కేంద్రంలో మాత్రమే ఈ కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. ఈ కోర్సులతోపాటు అత్యధికంగా డిమాండ్ ఉన్న ప్లంబింగ్ కోర్సును కూడా అదే రోజు ప్రారంభించామని అన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసిన వారికీ ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సహకారాన్ని అందించడం జరుగుతుందని, కోర్సులు పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్ ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సులకు సాంకేతికపరమైన సహకారాన్ని అందిస్తున్న ఆసిమ్ బజాజ్, షేక్ హుస్సేనుద్దీన్, ఖలీముల్లా, మహమ్మద్ ఇబ్రహీం సిద్దికీ, సయ్యద్ ఇర్ఫానుద్దీన్, సయ్యద్ అబ్దుల్ ఖాదర్, సెట్విన్ సిబ్బంది నవీన్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ డీసీపీని కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-నాగోల్



ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్న ఎల్బీనగర్ డీసీపీ సిహెచ్. ప్రవీణ్ కుమార్‌ను సోమవారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ ఎల్బీనగర్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగోల్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌లో తగినంత సిబ్బందిని నియమించాలనిచ కాలనీలలో పెట్రోలింగ్‌ను పెంచాలని కోరారు. డివిజన్‌లో చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నాయని, అదేవిధంగా యువత చెడు అలవాట్లకు పోకుండా వాటిని అరికట్టాలని కోరారు. నాయకులు సిద్దాల ఐలయ్య, పాల్వాయి సంజీవ రెడ్డి, రాము గౌడ్, మనోజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.గురువారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం పహాడి షరీఫ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.గురువారెడ్డి సోమ వారం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేస్తున్న సతీష్‌ను హెడ్ ఆఫీస్‌కు అటాచ్ చేయటంతో ఇక్కడ డిఐగా ఉన్న సత్యనారాయణ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపడుతున్నారు. రాచకొండ స్పెషల్ బ్రాంచ్ లో పనిచేస్తు బదిలీపై పహాడి షరీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవ్వరైనా వ్యవహరిస్తే ఇంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.



ఆవాజ్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ హామీర్ అలీ ఖాన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నగర కార్యదర్శి అబ్దుల్ సత్తార్, నగర నాయకులు షేక్ యాకుబ్, మహమ్మద్ ఖలీముద్దీన్, అయుబ్ ఖాన్, సయ్యద్ అక్బర్, వసీం షకీలా తదితరులు..
నవతెలంగాణ-ధూల్‌పేట్

పెండింగ్ మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి

- ఆరేండ్లుగా స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్ రాక ఆందోళనలో విద్యార్థులు
- హైదరాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో గతేడాది కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్ బిల్లులు సమారు 6,300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో ఈ నిధులు విడుదల చేయాలని కోరిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ప్రజావాణిలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి, అధ్యక్షుడు లెనిన్ గువేరా, రాష్ట్ర కమిటీ సభ్యురాలు రమ్య జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, శ్రీమన్, సునీల్ ప్రశాంత్ స్టాలిన్, భావన, శివ, గణేష్, రమేష్, భరత్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పెంచిన మెస్ చార్జిలూ క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. వార్డెన్లు అప్పులు తీసుకొచ్చి హాస్టల్స్ నడిపించే దుస్థితి నెలకొందని, ఫలితంగా పేద విద్యార్థులు చదువు కుంటున్న వసతి గృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించే పరిస్థితి లేకుండాపోయిందని ఆయన తెలిపారు. ఆరేండ్లుగా రాష్ట్రంలో రూ.7,200 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల కాలేదని, అనేక సార్లు ఉద్యమాలు చేసినప్పటికీ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో హైదరాబాద్ జిల్లా కమిటీ తరఫున పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరఫున అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజా పరిపాలన అంటూ అప్రకటిత నిర్బంధాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు

నవతెలంగాణ-ముషీరాబాద్

భద్రాచలం పట్టణంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్‌కు పోలీసులు అనుమతిని నిరాకరిస్తూ సభను అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ఈ చర్యను ఖండించాలని పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన అప్రకటిత నిర్బంధం అలాగే కొనసాగుతుందని ప్రజా పరిపాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం పట్టణంలోని ఆదివాసి భవన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీడీఎస్‌యు జనరల్ కౌన్సిల్ సభకు విద్యార్థుల ప్రదర్శనకు అనుమతి నిరాకరిస్తూ సభ ప్రాంగణంలోకి వచ్చి సభను అడ్డుకోవడం ఎంత వరకు సరిఅయిన చర్య అని విద్యార్థుల సభని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుండి నడిచి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న పీడీఎస్‌యుని కేసీఆర్ ప్రభుత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పీడీఎస్‌యుని ఐరన్ హ్యాండ్‌తో డీల్ చేస్తా అని కెసిఆర్ నిరంకుశత్వం నియంతృత్వం ప్రదర్శిస్తే విద్యార్థులు ఇంటిదారి పట్టించారని నేడు రాష్ట్రంలో అదే తీరు పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెడుతుందని ఇదే పరిపాలన వ్యవస్థ కొనసాగితే కాంగ్రెస్‌కు కూడా బీఆర్ఎస్ గతే పడుతుందని హెచ్చరించారు. ప్రజా పరిపాలన అంటూ ప్రభుత్వ భవనాలకు మహనీయుల పేర్లు పెట్టడమే కాదు ఆచరణలో ప్రజా పరిపాలన ఉండాలని తక్షణమే నిర్బంధం నియంతృత్వం అమలు చేసే బదులు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఇలాంటి దుశ్చర్యలను చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు.

'అవేర్ గ్రూప్ ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అవేర్ గ్రూప్ ఆధ్వర్యంలో నేడు మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అవేర్ గ్రూప్ డైరెక్టర్ జనరల్ రాజవర్ధన్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరంలోని భగవతిపురంలో నిర్వహించే ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 5,000 మంది పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ తదితరులు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు.అన్ని విభాగాల వైద్యులు ఈ శిబిరానికి రానున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 1975లో తమ సంస్థను ఏర్పాటు చేశామని, రిటైర్డ్ ఐఏఎస్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పీకేఎస్ మాధవన్ నేతృత్వంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజవర్ధన్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సంజన, సీతారామయ్య, రమాకాంత్ రావు, మన్సూర్ అహ్మద్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంత రీహాబిలిలేషన్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బేగంపేటలోని అనంత రీహాబ్ ట్రాన్సిషనల్ కేర్, పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను సోమవారం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులు మాత్రమే వైద్యుల వద్దకు, ఆస్పత్రులకు వెళ్తారు.. కానీ జంతువులు తమకు అనారోగ్యం అనిపించినప్పుడు వాటికవే నయం చేసుకుంటాయన్నారు. ఒక కుక్క గానీ, పిల్లి గానీ ఆరోగ్యం బాగోకపోతే ఏమీ తినకుండా ఉపవాసం చేస్తాయి. పచ్చగడ్డి తిని, తర్వాత వాంతి చేసుకుంటాయి. ఇది ప్రకృతి సహజంగా అందించిన డీటాక్స్ ప్రక్రియ. మనుషులుగా మనం ప్రకృతిని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. మహిళలు వైద్య శిబిరాలకు హాజరై, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. చాలామంది మహిళలు గర్భాశయ ముఖద్వార కేన్సర్ గురించి పట్టించుకోరనీ, అందుకే తాను వైద్యుల వద్దకు వెళ్లి పాప్‌స్మియర్ పరీక్షచేయించుకోవాలని గట్టిగా చెబుతుంటాను అని తెలిపారు. రీహాబిలిటేషన్ కేంద్రాలు ఇప్పుడు చాలా అవసరం అని, హైదరాబాద్‌లో ఇవి క్రమంగా ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు. తాను అన్ని రకాల వైద్యాలను గౌరవిస్తానని తెలిపారు. మంచి ఆహారం, సరైన వ్యాయామం అనేవి తక్కువ ఖర్చుతో కూడుకున్నవి, చికిత్సకు కూడా మంచిదన్నారు. అవయవదానం చాలామంచి ఆలోచన. కానీ, అది శరీరంలోకి మరో డూప్లికేట్‌ను పంపడమే అవుతుంది" అని తెలిపారు. అనంత సహ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ "రీహాబ్ థెరపీ అనేది మన తర్వాతి స్థాయికి సమాధానం లాంటిది. మేం రోగులను నేరుగా చేర్చుకోం. కేవలం ఆస్పత్రి నుంచి రిఫర్ చేస్తేనే తీసుకుని, మళ్లీ తిరిగి పంపుతాం. అనంతలో ఉన్న సమగ్ర సేవల్లో రీహాబిలిటేషన, ట్రాన్సిషనల్ కేర్, నొప్పి నివారణ, పాలియేటివ్ కేర్ లాంటివి ఉన్నాయి. క్రిటికల్ కేర్ ఫిజిషియన్లు, జనరల్ ఫిజిషియన్లు రోజంతా అందుబాటులో ఉంటారు. పాజిటివ్, నెగెటివ్ ప్రెషర్ రూమ్స్‌లో ఇన్ఫెక్షన్లకు ప్రత్యేక చికిత్సలు చేస్తారు. తీవ్రమైన, దీర్ఘకాలిక సమస్యలన్నింటికీ చికిత్స చేస్తూ సమగ్ర సంరక్షణ అందించాలన్నదే మా లక్ష్యం" అని తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ "రీహాబ్ అనేది ఇప్పుడు క్రమంగా విస్తరిస్తోంది. హైదరాబాద్‌లో అన్నిరకాల అత్యాధునిక సదుపాయాలతో కూడిన అత్యుత్తమ కేంద్రం ఏర్పాటు చేసి అనంత చాలా మంచి పని చేస్తోంది. ఇక్కడ రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ మిషన్లు, సి ఆర్మ్, అల్ట్రా సౌండ్ లాంటివి ఉన్నాయి. ఇవన్నీ కలిసి దీర్ఘకాలంగా ఉండే వెన్ను నొప్పి, మోకాలినొప్పి, ముఖం నొప్పులను, కేన్సర్ వల్ల వచ్చే నొప్పులను నివారించగలవు. నొప్పి నివారణ విభాగం కూడా అంతర్జాతీయంగా క్వాలిఫై అయిన పెయిన్ ఫిజిషియన్ల ఆధ్వర్యంలో పని చేస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీజీ వెంకటేష్, ఏఐజీ చైర్మెన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, మైహోం గ్రూప్ చైర్మెన్ జూపల్లి రామేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'మానవాళికి జీవనాడీ పర్యావరణమే'

- పర్యావరణ పరిరక్షణపై అందరూ దృష్టి సారించాలి
- ఎన్విరాన్మెంట్ కౌన్సిల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మానవాళికి జీవనాడీ పర్యావరణమేనని, ఆ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. సోమవారం ఆయన "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్" రూపొందించిన నూతన సంవత్సరం-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యవస్థ, ఏ తరమైన అభివృద్ధి జరగాలంటే ప్రకృతి కరుణ ఉండాల్సిందేనన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి హైదరాబాద్ విభాగం అధ్యక్షులు నర్సయ్య కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

'కుల గణన చేపట్టడం సాహసోపేతమైన నిర్ణయం'

- అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నిజమైన అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు అందించే ఏకైక సత్తా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని, సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో త్వరలో కుల గణన చేపట్టనున్నట్లు సీఎం ప్రకటించడం హర్షణీయమని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐఎన్‌టీయుసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమ వారం నారాయణగూడలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో కుల గణన చేపడుతామని హామీ ఇచ్చిన 100 రోజులలోపే ప్రజలందరి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సీఎం ఎ. రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించి, కుల గణనపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేసి చట్టబద్ధత తీసుకురావాలన్న నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి పెద్దపీట వేయగలిగే శక్తి తమకే ఉందని కాంగ్రెస్ నిరూపించుకుందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి లేక రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలు కడు పేదరికంలో జీవిస్తున్నాయని, కుల గణన చేపట్టి సామాజిక, ఆర్థిక డేటా సేకరించడం ద్వారా విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మెరుగ్గా అందజేయడమే కాకుండా వారి జనాభా ఆధారంగా తగిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. దీని వల్ల 52 శాతం పైచిలుకు ఉన్న బీసీలకు తగిన సామజిక న్యాయం జరుగుతుందన్నారు. కుల గణన చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, కులాల సర్వేకు సంబంధించిన సామాజిక, ఆర్థిక డేటాను బహిరంగంగా విడుదల చేయాలని గుంజ శ్రీనివాస్ సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

వికలాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

- వికలాంగుల ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ముషీరాబాద్

వికలాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వికలాంగుల ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి సన్మానించి వినతి పత్రం అందజేశారు. అనంతరం వికలాంగ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముక్కు నరసయ్య, రాష్ట్ర అధ్యక్షులు హబీబ్ మియా, మాట్లాడుతూ వికలాంగ ఉద్యోగుల ప్రమోషన్ ప్రస్తుతం మూడు శాతం అమలవుతుందని రిజర్వేషన్స్‌ను నాలుగు శాతంకి పెంచి 317 సమస్యలు ట్రాన్స్‌ఫార్ పాలసీ వంటి అంశాలపై ప్రభుత్వానికి విన్నవించాలని ప్రొఫెసర్ కోదండరామను కోరారు. వికలాంగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి వెంకట నర్సయ్య, సంయుక్త కార్యదర్శి వేదకుమారి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బొల్లం మహేందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరమేష్, ఎన్.శ్రీనివాసరావు, సాంబశివరావు, ఎలక్ట్రిసిటీ జనరల్ సెక్రటరీ వెంకన్న, కోటిలింగం, రామ్ లక్ష్మయ్య అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేసిన కేంద్రం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మాదిగలను మోసం చేసిందని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. సోమవారం హనుమాన్ టెక్డి బీసీ సాధికారత భవన్‌లో ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ, మాదిగల సంక్షేమం, రాజకీయ రంగాలలో వాటాకు రౌండ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు కేంద్రం ఎన్నో కమిటీలను గతంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో మూడు కమిషన్‌లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా పార్లమెంటుకు రిపోర్టులు ఇవ్వడం జరిగిందన్నారు. మళ్లీ కమిటీ వేయడం ఏంటని ప్రశ్నించారు. మాదిగలను మోసం చేయడమే బీజేపీ పార్టీ ఎస్సీ వర్గీకరణను పార్లమెంటు చట్టం నుండి తప్పించి సుప్రీంకోర్టుకు నెట్టి వేయడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో ఏ పార్టీ అయినా మాదిగలను మోసం చేసినా, తెలంగాణలో అధిక జనాభా కలిగిన మాదిగలకు సంక్షేమం, రాజకీయంగా వాటా పెంచాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు. గత 30 ఏళ్లుగా మాదిగలు అన్ని రాజకీయ పార్టీలు నమ్మి మోసపోవడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ ఇప్పటికైనా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్ర, తెలంగాణలో ఉన్న మాదిగలు రాజకీయ పార్టీల గుణపాఠం చెబుతారని చెప్పారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు డాక్టర్ నరసింహ, ఓదేలు, పంతంగి, రాజన్న, జగన్, శ్రీనివాస్, ఎం నరసింహ, ధర్మేందర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుంటే

బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొడతాం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ



నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుంటే బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొడతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చలో హైదరాబాద్, చలో ఢిల్లీ చేపట్టనున్న కార్యక్రమానికి సన్నాహక సమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీ వర్గీకరణ చేయాలని ఉషా మెహర, లోకుర్ రామచందర్ రాజు కమిషన్లు చెప్పిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాదిగ, మాదిగ ఉప కులాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడానికే మరోసారి కమిటీ వేశారన్నారు. సికింద్రాబాద్ సభకు విచ్చేసిన మోడీ బీజేపీ సభగా మల్చేందుకు ప్రయత్నించారన్నారు. సికింద్రాబాద్ మాదిగల సభ జరిగి 3 నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. త్వరలో చలో ఢీల్లీ తరలడానికి ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఒకవేళ చట్టబద్ధత చేయకుంటే బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య రాష్ట్ర నాయకులు పులిజాల గెల్వయ్య, జీడి నర్సింహా, మంచాల యాదగిరి, గుర్రాల శ్రీనివాస్, లంక వెంకటేశ్వర్లు, అందె రుక్కమ్మ, కత్తుల తులసీదాస్, మందుల సంజీవ్, విద్యాసాగర్, మేడి రమణ, నాగారం బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి నిధులు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అఫ్జల్ గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ డైరెక్టర్ బీవీ శర్మ సందర్శించారు. గ్రంథాలయ అభివృద్ధికి ఒక కోటి పైచిలుకు నిధులు కేటాయించామన్నారు. ఈ లైబ్రరీలో అరుదైన పుస్తకాలు, పాత పత్రికలు, డిజిటైజేషన్ స్కానింగ్, ఫర్నిచర్ పరికరాలు, కంప్యూటర్లు, సాఫ్ట్వేర్, హార్డ్వేర్, జిరాక్స్ మిషన్లు, ఎయిర్ కండిషన్లు, వివిధ రకాల పరికరాలను కొనుగోలుకు ఈ నిధులను కేటాయించడం సంతృప్తి ఉందన్నారు. నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీ స్కీమ్ ఇన్ ద జిల్లా గ్రంథాలయాల సంస్థ మహబూబ్‌నగర్ జిల్లా కూడా కోటి రూపాయల నిధులు కేటాయించి భవన నిర్మాణానికి పూనుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య గ్రంథా పాలకులు ఏవి ఎస్ రాజు, గెజిటెడ్ గ్రంథా పాలకురాలు పిజివి రాణి, గ్రేడ్ వన్ లైబ్రేరి యన్ కేసరి హనుమాన్, సూపరింటెంట్ ప్రేమ కుమారి, గ్రేట్ త్రీ లైబ్రేరియన్‌లు ధర్మేందర్, ప్రతాప్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, రవి, అత్తర్, ఈశ్వరి, సులక్షణ, వినోద, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత ప్రజాతంత్ర యువ జన సమాఖ్య(డివైఎఫ్ఐ) హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్‌ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు(ఎమ్మెల్సీ) ఎ.నర్సిరెడ్డి ,డివైఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ యువత హక్కుల కోసం పోరాటాలు నిర్వహి స్తున్న డివైఎఫ్ఐ మహనీయుల ఆదర్శాలతో ముందుకెళ్లడం అభినందనీయమ న్నారు. యువత సన్మార్గంలో పయనించాలని ,అన్ని రంగాల్లో యువత రాణించాలన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ యుజిసి ప్రతిపాదించిన నూతన మార్గదర్శకాలతో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి అభ్యర్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.డి.జావీద్, నాయకులు హస్మీ బాబు, నరేష్, లెనిన్, వెంకన్న, శాంతి తదితరులు పాల్గొన్నారు.

'కాంట్రాక్టు ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి'

- హైదరాబాద్ డీఎంహెచ్ఓ ఆఫీస్ వద్ద సీఐటీయూ ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

వైద్య, ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు, అలవెన్స్ వెంటనే విడుదల చేయాలని, వారిపై పని భారం తగ్గించాలని, ఎస్డీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్‌లోని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ కాంట్రాక్టు ఏఎన్ఎంలపై పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించే ఏఎన్ఎం లతో ఆన్‌లైన్ సేవలు చేయించడం సరికాదన్నారు. వారు చదివిన చదువుకు, చేయాల్సిన పనికి సంబంధం లేదని, సంబంధం లేని పనులను వారితో చేయిస్తూ పనిభారం మోపుతున్నారన్నారు. పెండింగ్ వేతనాలు, అలవెన్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్డీ అలవెన్సులు రెండుసార్లు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం కంటి వెలుగు పేరుతో కాంట్రాక్టు ఉద్యోగులతో పని చేయించుకుని అలవెన్స్ మాత్రం ఇవ్వలేదన్నారు. వీరికి వచ్చే చాలీచాలని జీతాలతోనే మెడికల్ క్యాంపులు, ట్రావలింగ్ ఖర్చులు, తదితర భరించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టు ఏఎన్ఎంల ఎస్డీ పనిభారాన్ని తగ్గించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఎ.కవిత, నగర ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నగర నాయకులు రాజేశ్వరి, దైవమని, యశోద, రమ, వాణి, మంగ, శీల, నాగమణి, అమ్మాజీ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మల్లు రవికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
నవతెలంగాణ-నేరేడ్‌మెట్ ప్రత్యేక ప్రతినిధిగా [illegible] సంజీవరావు, అరవింద్ రెడ్డి, చున్ను పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కదిలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-బాలానగర్
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సూచన మేరకు బాలానగర్ డివిజన్ ముఖ్య నాయకులు డివిజన్లలోని ప్రతి బస్తీ, కాలనీలు విస్తృతంగా పర్యటించి, స్థానికంగా నెల కొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల వివరాలను ఇన్‌చార్జి దృష్టికి తీసుకువెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి కొండకింది పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మాజీ కౌన్సిలర్స్ సంజీవ, లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం వైస్ చైర్మెన్ మధుమోహన్, సంజయ్ పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌ను కలిసిన గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్ పల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా నియమింపబడిన, అభిలాష అభినవ్ ఐఏఎస్‌ను, కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస రావు, కార్పొరేటర్ మాధవరం రంగరావులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ,హైదర్ నగర్, కూకట్‌పల్లి (పార్ట్) డివిజన్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లి (పార్ట్) డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్‌తో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశించారు. గతంలో అభివృద్ధి పనులకు నెలకు డివిజన్ల వారిగా రూ. 8 కోట్లు విడుదల అయ్యేవనీ, ఇప్పుడు రూ.4 కోట్లు మాత్రమే మంజూరు అవుతున్నాయనీ, కాబట్టి, సకాలంలో మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పార్కులు అభివృద్ధి చేపట్టాలని, రోడ్డు పనులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతుల ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియచేసారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు.

కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీన కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో జరగబోయే కార్యకర్తల సమావేశానికి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, ప్రభుత్వాలు ఏమైనా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన సూచనలను, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 3వ తేదీ సమావేశంలో వివరిస్తారు. కాబట్టి ఈ సమావేశానికి పార్టీ కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మహేశ్వరి శ్రీహరి, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నూతన పాఠశాల భవనం ప్రారంభం



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్‌పల్లిలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తొలగించి, దాతలు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ సహాయంతో, నూతన పాఠశాల భవనాలను నిర్మిస్తే అధికారులు మాత్రం కనీసం దాతల ఫోటోలను వేయకుండా ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి మండల ప్రాథమిక పాఠశాల భవనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 44 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వాటిలో కొన్ని పాఠశాలలు శిథిలవస్థలో ఉన్నాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా రాజీవ్ గాంధీ నగర్‌లో కూకట్‌పల్లిలో దాత ఎమ్మెల్సీ నవీన్ కుమార్ సహాయం తో, వారి తాతయ్య అమ్మమ్మ మాధవరం రామచంద్ర రావు, మాధవరం సుశీలమ్మ స్మారకంగా రెండు పాఠశాల భవనాలను నిర్మించారన్నారు. అదేవిధం గా రాబోయే రోజుల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను దాతల సహాయంతో నూతన భవనాలను నిర్మిస్తామని, ప్రభుత్వాలు మారినా కూకట్‌పల్లిలో మాత్రం అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే అన్నారు. దాతల సహాయంతో పాఠశాల భవనాలను కట్టిస్తే అధికారులు మాత్రం కనీసం ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని, దాతల ఫోటోలు లేకుండా ప్రోటోకాల్ లేకుండా పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా బాధాకరమని తెలిపారు. ఇలా చేస్తే రాబోయే రోజుల్లో దాతలు ఎవరూ ముందుకు రారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలపై పెట్టిన దృష్టితోనే ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ విద్యార్థులు చేరారని, పాఠశాల భవన నిర్మాణాన్ని ఏర్పాటుచేసిన దాతలు కొండలరావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ కుమారి, ఎంఈఓ ఆంజనేయులు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ముద్దం నరసింహ యాదవ్, సతీష్ గౌడ్, సబిహా గౌసుద్దీన్, రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాస్తవ కథనాల ప్రతిబింబం నవతెలంగాణ

- కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
వాస్తవ కథనాల ప్రతిబింబం "నవతెలంగాణ దినపత్రిక" అని అనుదినం జనస్వరంతో పాఠకులను, తాడిత, పీడిత ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న నవతెలంగాణ పత్రిక ప్రవర్తమానంగా ఎదగాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అన్నారు. సోమవారం చింతల్ చంద్ర నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో (నవతెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్) ను సీనియర్ రిపోర్టర్ సరస్వతి నరేందర్ రాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియాలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటు ప్రజల పక్షాన సంచలన కథనాలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. నవతెలంగాణ పత్రికకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, డెస్క్ సిబ్బందికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కటకం జయరాం, మాజీ వార్డు సభ్యులు పెండ్లి భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జి.సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్ రెడ్డి, అభిరామ్ గౌడ్, తేజ యాదవ్, టింకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని బస్తీలలో నూతన వీడీసీసీ రోడ్లు



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్
కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో నూతన వీడీసీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఇటీవల అయ్యప్ప దేవాలయం వీధిలో నిర్మించిన నూతన వీడీసీసీ రోడ్డు పనులను సోమవారం జీహెచ్ఎంసీ ఏఇ రషీద్ ఇతర అధికారులతో కలసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలను పాటించి, రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, మహ్మద్ సోఫీ, వర్క్ ఇన్ స్పెక్టర్ రాములు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రజావాణిలో వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో
రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ మెస్ చార్జీలు, పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాల హాస్టల్స్ మెస్ బిల్లులు సమారు రూ.6,300 కోట్లు పెండింగులో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై గత ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. వార్డెన్లు అప్పులు తీసుకొచ్చి హాస్టల్స్ నడుపుతున్నారన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతి గృహాలకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఆరేండ్లుగా రాష్ట్రంలో రూ.7,800 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల కాకపోవడం వల్ల పేద, బడుగు, బలహీన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అనేక సార్లు ఉద్యమాలు చేసినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ఈ ప్రభుత్వం బకాయిలను విడుదల చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పెడతామని గత ప్రభుత్వం అనేక సార్లు హామీనిచ్చి విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఈ ప్రభుత్వమైనా కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని కోరారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో స్విఫ్ట్ వైస్‌గా నడుస్తున్న జూనియర్, డిగ్రీ కళాశాలలను రెగ్యులర్‌గా నడిచేలా చూడాలని, జూనియర్ కళాశాల లేని మండలాలకు నూతన జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. మేడ్చల్ నియోజవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత బిల్డింగ్ లేకుండానే మూడు రూంలలో కొనసాగించడం సరికాదనీ, వెంటనే సొంత భవనం నిర్మించాలని కోరారు. జిల్లాలో గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పూర్తికాకముందే ఇంటర్మీడియట్ ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి తమ కళాశాలలో అడ్మిషన్ తీసుకోండి అని ఒత్తిడి చేస్తున్నారని, అలాంటి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, టీచర్స్, వర్కర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాన్ని రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్, వంశీ, మనీకండు, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్‌రావు, కార్తీక్, అవినాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అనుదీప్, శివసాయి, మనీష్, అజయ్, గిరిధర్, రాకేష్, భూపతి పాల్గొన్నారు.

స్టాఫ్ నర్స్‌ల సర్టిఫికెట్లు పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో
సికింద్రాబాద్‌లోని హరిహర కళా భవన్‌లో ఉన్న హైదరా బాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సోమవారం స్టాఫ్ నర్సుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసినట్టు డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటి తెలిపారు. 426 మంది క్యాండిడేట్స్‌కు గాను 420 మంది హాజరైనట్టు తెలిపారు. ఆరుగురు గైర్హాజరు అయినట్టు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 31వ తేదీన పోస్టింగ్స్ ఇవ్వనున్నట్టు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన డాక్టర్ మల్లు రవిను సోమవారం ఢిల్లీలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సమస్యల పరిష్కారం కోసం 'ప్రజావాణి'

- అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిసున్నట్లు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం డీసీ అధ్యక్షతన అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు సమస్యల పరిష్కారించాలని కోరుతూ ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా పెన్షన్ కోసం వికలాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. దోమల బెడద సమస్యలతో పాటుగా, ఇతర వేర్వేరు సమస్యలపై ప్రజలు ఆయనకు వినతి పత్రం అందచేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను డీసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఈఈ రాజు, డీసీపీ సాంబయ్య, ఏఎంహెచ్ఓ మంజుల, ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్, ఏఈ లక్ష్మి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

'భాషా పండితులకు న్యాయం చేయాలి'



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, పదోన్నతులు కల్పించి, న్యాయం చేయాలని ఎమ్మెల్సీ కోదండరాంను ఆర్‌యూపీపీ తెలంగాణ సభ్యులు కోరారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ 1927 రాష్ట్ర అధ్యక్షులు ఎండి. అబ్దుల్లా ఆధ్వర్యంలో, సోమవారం ఎమ్మెల్సీ కోదండరాంని, తార్నాకలోనీ ఆయన నివాసంలో కలిసి, ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, భాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల సమస్యలపై చర్చించారు. రెండు దశాబ్ద కాలం నుంచి పదోన్నతులు పొందని ఏకైక క్యాడర్ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు మాత్రమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని, రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం కచ్చితంగా సమస్యను పరిష్కరించి, పదోన్నతులు లభించే విధంగా తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా, రాష్ట్ర కోశాధికారి వి.ఎస్.ఎస్ శర్మ, రాష్ట్ర బాధ్యులు సాబీర్ పాషా, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రోహిత్ కుమార్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ప్రజలే నా బలం, బలగం



- ఎమ్మెల్యే కేపీ. వివేకనంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలే నా బలం బలగమని వారికి జీవితకాలం సేవకుడిగా సేవలందిస్తానని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలో 16వ రోజు" కృతజ్ఞత యాత్ర "స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి చేసే నాయకుడికే మా ఓటు అంటూ 85,576 ఓట్ల మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకే ఈ కృతజ్ఞత యాత్ర నిర్వహిస్తున్నానని తెలిపారు. నన్ను మీ ప్రతినిధిగా భావించి భారీ మెజార్టీతో ముచ్చటగా మూడవసారి అసెంబ్లీకి పంపిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ బండ కాలనీ వాసులు చెట్ల వెంకటేష్, మంజుల, గొలుసుల యాదగిరి, మల్లేష్, శివప్ప, చందన, అనిత, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలో నూతనంగా నిర్మించనున్న క్రైస్తవ సోదరుల ప్రార్థన మందిరాన్ని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో కలిసి శంకుస్థాపన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత హితం బీఆర్ఎస్ పార్టీ అభిమాతమని, అందులో భాగంగానే గత పది ఏండ్ల కాలంలో ప్రార్థన మందిరాల అభివృద్ధికి తమ పూర్తి సహాయ సహకారాలు అందించామని రానున్న రోజుల్లో మందిరాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ ఎస్.కమలాకర్, నవాబ్, ఇబ్రహీం, ఆంజనేయులు, మూసాఖాన్, మురళి, శ్రీనివాస్, ప్రసాద్, చిన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మహిళా అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని విన్ ప్యాలస్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమెతో పాటు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, రాష్ట్ర నాయకులు సత్యం శ్రీరంగంతోపాటు జిల్లాలోని ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని వారి పాత్ర మరువలేనిదని వ్యాఖ్యానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా కష్టపడి పనిచేసి టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ నియోజకవర్గాలను గెలిపించుకుని ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుని దేశంలో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకుని రావడంలో మహిళా సోదరీమణులు విశేష కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కూడా మహిళా కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన సోదరీమణులకు సముచిత స్థానం కల్పిస్తుందని దానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నావంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని కార్యకర్తలు మరో మారు సైనికుల్లా పనిచేయాలని వారు సూచించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, మహేష్ గౌడ్, శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

'ఆశా'లకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



నవతెలంగాణ-బాలానగర్
కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని పిహెచ్‌సి మెడికల్ అధికారులైన డాక్టర్ చందర్, డాక్టర్ మమతలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ వినతిపత్రం అందజేసారు. ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సెక్టోరియాల్ సమ్మె డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌లకు కనీస వేతనాలు రూ. 26లు ఇవ్వాలని, అదేవిధంగా ఎన్‌హెచ్ఎంకు బడ్జెట్ పెంచాలని, 45వ ఐఎల్‌సి సిఫార్సు ప్రకారం ఆశాలను కార్మికులగా గుర్తించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రతి నెల పెన్షన్ రూ.10లు చెల్లించి, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులకు నష్టం చేసే 4లేబర్ కోర్డులను రద్దు చేయాలని, అదే విధంగా విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ భాషమ్మ, అనిత, వినోద, పుష్ప, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు ఘన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మ హిళ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ని ఉస్మానియా విద్యార్థి నాయకులు గజ మాలతో సత్కరించారు. మంత్రిగా బాధ్య తలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా ఓయూకు వచ్చిన అమెను ఓయూ లా కాలేజీలో ఘనంగా శాలువా,గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ పీడీఎస్‌యూ లెనిన్ , పొలిటికల్ జేఏసీ చైర్మన్ కె చంద్రశేఖర్, టీఎస్ఎఫ్ అంబేద్కర్ పొలిటికల్ తెలంగాణ స్టూడెంట్స్ జేఏసీ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ, బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ రాజు అఖిల్, బాలు, సతీష్, సింహాద్రితో పాటు ఓయూ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేతావత్ సోమ్‌లాల్ నాయక్‌కు సన్మానం

ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగుడాలో నివాసముంటున్న పద్మ శ్రీఅవార్డు గ్రహిత కేతావత్ సోమ్‌లాల్ నాయక్‌ను సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్మానించారు. తాజాగా పద్మ పురస్కారాలలో సాహిత్య రంగాలలో ఈయనకు పద్మశ్రీ దక్కింది. హిందువుల పవిత్ర గంథం భగవత్ గీతను బంజారా భాషలోకి అనువదించటంతో ఈ పురస్కారం దక్కిన విషయం తెల్సిందే.16 నెలల పాటు కృషి చేసి భగవత్ గీతలోని 701 శ్లోకాలను ను బంజారా బాషాలోకి అనువదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్‌చారి, కాలేరు జైనవీన్, లింగా నాయక్, రవి నాయక్,కైలాష్‌పతి గౌడ్, సంపత్ తిప్పని, సంజయ్ జైన్, హరీష్ , రాధికా పాల్గొన్నారు.

కేర్ ఆస్పత్రిలో విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని కేర్ అస్పత్రిలో మరో గుండె మార్పిడి చికిత్స విజయవంతంగా నిర్వ హించినట్లు కేర్ అసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత పూర్ జిల్లాకు చెందిన 25 ఏండ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మిస్టర్ దినేష్‌కు గుండె డైలేటెడ్ కార్డియో మయోపతితో బాధపడుతున్నాడని, శ్వాస తీసు కోవడంలో కలిగిన ఇబ్బంది జీవితానికి అంత రాయం ఏర్పడిందనే భయందోళనలో ఉన్న రోగి ఆటోమేటిక్ ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డీఫ్రిబ్రి లేటర్ ఇంప్లాంటేషన్ చేయించుకున్నప్పటికి అతని పరిస్థితి మెరుగుపడలేదని తెలిపారు.కాగా నిపుణుల మార్గదర్శకత్వం కోరుతూ దినేష్ బంజారాహిల్స్‌లోని కేర్ అస్పత్రిలో ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్,గుండె మార్పిడి సర్జన్ అయిన డాక్టర్ నగేష్ని సంప్రదించారు. దీనితో డాక్టర్ నగేష్ వారి వైద్య బృందంతో వివిధ వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత,గుండె మార్పిడి సరైన చర్య అని నిర్ధారించినట్లు తెలిపారు. దీనితో రెండు నెలలకు సరైన గుండె దాతను గుర్తించి, కేర్ హాస్పిటల్స్‌లోని వైద్య బృందం, డాక్టర్. నగేష్ నాయకత్వంలో,మరొక అసు పత్రిలో రోడ్డు ట్రాఫిక్ ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన రోగి నుండి గుండెను సేకరించి గుండె మార్పిడి శస్త్ర చిక్సితను కేర్ అస్పత్రిలోని చీఫ్ కార్డియాక్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ నగేష్ వైద్య బృందం విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించామని తెలి పారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్సల వల్ల ఎంతో మం ది నిరుపేదలు పునర్జీవం పొం దుతున్నారని రాష్ట్ర జీవన్ దాన్ ఇన్‌చార్జి డాక్టర్ స్వర్ణలత చెప్పారు. అవయవదానంపై అవగాహన పెరిగితే చాలామందికి మేలు జరుగుతుంద న్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియాది కీలక పాత్ర అన్నారు. అవయవదానంపై అవగాహన పొందదానికి అవయవదానంలోను, అవయవమార్పిడి శస్త్రచి కిత్సల్లోనూ దేశంలోనే రాష్ట్రం తొలిస్థానంలో ఉన్న దని తెలిపారు. అవయవమార్పిడి శస్త్రచికిత్సను ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చేయిస్తున్నదన్నారు. అవయవదానం కోసం ముందు కొచ్చే వారి సమా చారాన్ని జీవన్‌దన్ వెబ్‌సైట్‌లో పెట్టామని ఎవరైనా బ్రెయిన్ డెడ్‌కు గురైతే బంధు వులకు కౌన్సెలింగ్ ఇచ్చి అవయ వాలు సేకరిస్తామని చెప్పారు.అతని అవయ వాలు సరిపోయే రోగికి అమర్చుతామని అమె వివరించారు. బంజారాహిల్స్ (సీఈఓ) సయ్యద్ కమాన్ హుస్సేన్ మాట్లాడుతూ అవయవదానంతో మరణించి కూడా జీవించవచ్చుని, ఇది ఎంతో మందికి పునర్జన్మను ప్రసాదిస్తుందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ అజిత్ సింగ్ అసుపత్రి మెడికల్ సూప రింటెండెంట్ మాట్లాడారు.

అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించండి

- సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట

డివిజన్ పరిధిలోని త్వరలోనే ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యేతలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం అమీర్‌పేట డివిజన్‌లోని ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్, సనత్ నగర్ డివిజన్ లోని కైలాష్ నగర్‌లో నూతనంగా నిర్మించనున్న మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంతాన్ని, సీ టైప్ కాలనీలోని పార్క్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ముందుగా యార్డ్‌ను సందర్శించి అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ, పనులు ప్రారంభించక పోవడానికి గల కారణాలను ఆయన అధికారులను ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన డిజైన్ ఫైనల్ చేయని కారణంగానే పనులు చేపట్టలేకపోయినట్లు వివరించారు. వెంటనే ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి అభివృద్ధి పనులను చేపట్ట దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే గ్రేవ్ యార్డ్ అభివృద్ధిలో మోడల్ కానున్నదని, సుమారు 14 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ యార్డ్ లో అన్ని సౌకర్యాలు కల్పిం చడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా అభివృద్ధి, నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అభివృద్ధి పనుల కోసం 2 కోట్ల రూపాయలను మొదటి విడతలో మంజూరు చేసినట్లు వివరించారు. స్థానికంగా ఉన్న పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనం కోసం మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల కోసం 3.30 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. సమస్యలను పరిష్కరించి వీలైనంత త్వరగా పనులు చేపట్టే లా చూడాలని కమిషనర్‌ను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన హాల్‌లో ఎలెక్ట్రికల్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, చిల్డ్రన్స్ క్రీడా పరికరాల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన అయన త్వరితగతిన గేట్ ఏర్పాటుకు, పెండింగ్‌లో ఉన్న ఎలెక్ట్రికల్ పనులను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా చిల్డ్రన్స్ క్రీడా పరికరాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకోవాలన్నారు. పార్క్‌లో పాత్ వేల అభివృద్ధితో పాటు మరిన్ని మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డీసీ జగన్, డీఈ మోహన్, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, ఎలెక్ట్రికల్ డీఈ అమర్నాద్, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్ రెడ్డి, సంతోష్, అశోక్ యాదవ్, శేఖర్, సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రాజేష్, పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు



- సికింద్రాబాద్‌లో పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్‌కు నాడు నేడు అన్ని చేసింది.. చేస్తుంది..కాంగ్రెస్ అని,10 ఏండ్లురాష్ట్రాన్ని దోచు కున్న వారికి మాట్లాడే అవకాశం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సికిం ద్రాబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమాను వ్యక్తం చేశా రు. సోమవారం నామాల గుండు టీఎన్ఆర్ గార్డెన్‌లో సికిం ద్రాబాద్ ఇన్‌ఛార్జ్, కంటెస్టెండ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ అధ్వర్యంలో జరిగిన సికిం ద్రాబాద్ బూత్ స్థాయి నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భట్టి మాట్లాడుతూ మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా కలసి మెలసి ఉండే ప్రాంతం సికింద్రాబాద్ అని,ప్రజా స్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఇక్కడి ప్రజల సమ స్యల పరిష్కారం కోసం కోసం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఉమ్మ డి రాష్ట్రంలో తెలంగాణ అన్యాయానికి గురైన విష యాన్ని గ్రహించి అందరినీ ఒప్పించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియదేనని అన్నారు. రాహుల్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ప్రజలకు త్రాగు నీటిని ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని, కృష్ణా నది, గోదావరి, మంజీర, గండి పేట నుండి నగరానికి నీటిని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని, రకరకాల విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రంలో కాంగ్రెస్ హయంలోనే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమా ర్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమా ర్, మాజీ కార్పొరేటర్ అదం ఉమా దేవి, అనిల్ కుమా ర్, కృష్ణకుమార్‌గౌడ్, అమర్నాథ్‌గౌడ్, సందీప్‌రాజ్, గంటరాజు, కిషోర్, సతీష్, మహీం దర్, షకీల్, వహీద్, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శిశు విహార్ ప్రాంగణంలో హెల్త్ సెంటర్ బిల్డింగ్‌ను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ రేట్ ప్రాంగణంలో సోమవారం హెల్త్ సెంటర్‌ను, మంత్రి అనసూయ సీతక్క హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఎక్కువగా ఉపయోగపడే ఐసోలేషన్, ఫార్మసీ, మెడికల్ స్టాఫ్ రెస్ట్ రూములు ప్రారంభించినట్లు తెలిపారు. బిల్డింగ్ ముఖ్య దాతలు అజయ్ గుప్తా, సీతా గుప్తా, వారి తల్లిదండ్రులైన హరినాథ్ గుప్తా, సంతోష గుప్తాల పేర్లు మీద నిర్మించినట్లు అదే విధంగా ఈ ప్రాజెక్టును రౌండ్ టేబుల్ ఇండియా ట్రస్ట్ వారి సహకారంతో నిర్మించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరుణ ఐఏఎస్ సెక్రటరీ అండ్ కమిషనర్ ఉమెన్ డెవలప్‌మెంట్, జి కే.సునంద జాయింట్ డైరెక్టర్ అడ్మిన్, అర్కే ఎస్ లక్ష్మీదేవి జాయింట్ డైరెక్టర్ స్కీమ్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ లెనిన్ శత జయంతి

- పాల్గొన్న జూబ్లీహిల్స్ జోన్ సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రపంచంలో మొట్టమొదటి కార్మిక రాజ్యం స్థాపించిన లెనిన్ ఆశయాలు కొనసాగిద్దామని సీపీఐ (ఎం) నాయకులు తెలిపారు. సోమవారం రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ రెండు బొమ్మల వద్ద కామ్రేడ్ లెనిన్ శత జయంతిని సీపీఐ(ఎం) పార్టీ జూబ్లీ హిల్స్ జోన్ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపం చంలో కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించి ఎనిమిది గంటలకు పని దినాన్ని పెట్టిన మహోన్నత వ్యక్తి లెనిన్‌నని, కార్మికులు కూడా రాజ్యాల్ని పరిపాలించొచ్చు అని ఆచరణాత్మకంగా నిరూపించిన ఆయన ఆశయాలు కొనసాగించాలన్నారు. భారతదేశంలో విప్లవం కోసం పోరాటం చేయా లని తెలిపారన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల చట్టాలు లేకుండా చేసి లేబర్ కోడులు పెట్టి, ఎనిమిది గంటల పని దినాన్ని ఎత్తివేసి కార్మికులను బానిసల లాగా పనిచేసే విధంగా చేస్తున్న, మోడీ ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించి , కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పైన ప్రజలందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్, టి.సాయి శేషగిరిరావు జె.స్వామి,జి.భిక్షపతి, టీ.భాగ్యరాజు ఏఆర్ నరసింహ,లక్ష్మణ్,రవి, కే సుధాకర్ పాల్గొన్నారు.

ఓయూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి

- ఓయూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ శ్రీనివాస్‌రావు తిరిగి నియామకం అయిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్వర్యంలో పుష్ప గుచ్ఛంఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టి.మహేందర్ మాట్లాడుతూ. చీఫ్ వార్డెన్‌గా డా. శ్రీని వాస్ రావుని తిరిగి నియామకం చెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యో గులు గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి వేతనా లు పెరగకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు,పెరిగిన ధరలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేకమందికి ఎప్పటికీ ఈఎస్ ఐ,ఈపీఎఫ్‌ల విషయంలో కాంట్రాక్టరులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. వారికి ఈఎస్ఐ పీఎఫ్‌లు సరి యైన సమయంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్య దర్శి సీతారాం,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,నాగరాజు, శివ, సహాయ కార్యదర్శులు నరేష్, లక్ష్మణ్, మహేందర్, పాల్గొన్నారు.

ఓయూ వీసీ,రిజిస్ట్రార్‌కు వినతి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ ప్రొ.రవీందర్,రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్వర్యంలో నేటికి అపరిష్కృత సమస్యలు పరిష్కారం కోసం సోమ వారం వినతిపత్రాన్ని అందజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏటా ఇచ్చే 15శాతం (1500) వేతనం, పదవీవిరమణ, 11వ పీఆర్‌సీ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కాపీని ఓయూ ఎన్టీవోస్ స్టాఫ్ అసోసియేషన్ ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఓయూ ఎంప్లా యిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులకు అందజేసి వారి సహాయ సహకారాలతో ఈ సమస్య లను పరిష్కరించటానికి సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా వెంకటేష్, సూర్యచందర్, డాక్టర్. వీరేశం, సి.శ్రీని వాస్, యూరాల.రాజేష్, అరుణ్, కె.శ్రీకాంత్, రాము, సంతోష్, శివ, చేతన్, అబిద్, శేఖర్, పాల్గొన్నారు.

'మార్చురీ' ప్రారంభం



నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరిలోని అర్టీసీ కాలనీలో ఉన్న స్వర్గ వాటికలోఅత్యాధునిక మార్చురీని ఎంసీఈఎంఈ కమాండెంట్, లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిదానా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్గ వాటిక వ్యవస్థాపక ట్రస్టీ, అధ్యక్షులు సురేందర్ పాల్ సింగ్ ఈ మార్చురీలో నాలుగు మృతదేహాలను భద్రపరిచే సామర్థ్యం పెద్ద ఏర్పాటు చేశామని అన్నారు తెలంగాణ ప్రభుత్వం, స్వర్గ వాటిక ట్రస్ట్ మధ్య సహకారంతో నడుస్తుంది తెలిపారు. దాతలకు ఉచిత దహన సంస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. ఎవరూ క్లెయిమ్ చేయని మృతదేహాల కు ఉచితంగా దహన సంస్కారాలు చేస్తున్నామని, పేద వారికి 50 శాతం తగ్గింపును అందిస్తున్నామని చెప్పారు. అంత్యక్రియల కోసం పూజా మందిరాలు కూడా స్వర్గవా టికలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే త్వరలో ఈసీజీ, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, సీబీసీ, హెచ్ బీ ఏ1సీ, ఛాతీ ఎక్స్‌రే ఆరోగ్య పరీక్ష లు అందించే ఎనీ టైమ్ క్లినిక్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వర్గ వాటిక నేత్రదానం కోసం ఎల్‌వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌తో సహకారం ఉందన్నారు.

ప్రజా సేవకుడిగా అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్రలు



- కాంగ్రెస్ నేత, సీఏ వేణు గోపాలస్వామి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా సేవకుడిగా అన్ని నియోజకవర్గాల్లో పాద యాత్రలు పాల్గొంటానని కాంగ్రెస్ నేత సీఏ వేణుగోపాలస్వామి అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఘనమైన మెజారిటీతో విజయ దుందుభి మోగించడం ఖాయమని కాంగ్రెస్ నేత, సి ఎ వేణుగోపాలస్వామి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్రకు మద్దతుగా అయన సోమవారం జూబ్లీహిల్స్‌లోని రోడ్‌నెంబర్ 1 నుంచి బంజారా హిల్స్ మీదుగా, సోమాజిగూడ వరకు పాదయాత్ర నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధమైన తీర్పు ఇచ్చారో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని తెలంగాణలోని మెజారిటీ స్థానాలను కాంగ్రెస్‌కైవసం చేసుకుం టుందని అయన అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తాము పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తా మన్నారు. ఖైరతాబాద్‌నియోజకవర్గ వ్యాప్తంగా ఈ పాదయాత్రలో కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రజక వృత్తి దారుల సమస్యలు వెంటనే పరిష్కరించండి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రజక వృత్తిదారుల సమస్యలపై పోరాడుదాం రజకులకు రక్షణ చట్టం చేయాలని జూబ్లీహిల్స్ జోన్ కార్యదర్శి భిక్షపతి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ట్యాంక్‌బండ మీద ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ నెలకు రూ.5000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రజక వృత్తిదారుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ జోన్ కార్యదర్శి భిక్షపతి, హిమ్మత్ నగర్ నాయకులు సుధాకర్, శ్రీనాథ్ , వెంకన్న, యాకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో కత్తిపోట్ల కలకలం

- యాచకుల మధ్య ఘర్షణ
- ఒకరు మృతి.మరొకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-బేగంపేట్

మద్యం మత్తులో ముగ్గురు యాచకుల మధ్య జరిగిన ఘర్షణలో అక్కడే నిద్రిస్తున్న మరొక యాచకుడిపై కత్తితో దాడి చేయగా అతడు అక్కడిక్కడే మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ మార్కెట్, మారేడుపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ముగ్గురు యాచకులు మధ్య మద్యం మత్తులో గొడవ పడ్డారు. దీంతో యాచకులు కలిసి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న మరో యాచకుడిని కత్తితో దాడిచేయగా అతడు అక్కడిక్కడే మృతి చెం దాడు. అంతటితో ఆగ కుండా మారేడపల్లి దేవా లయం వద్ద ఫుట్ పాత్‌పై నిద్రిస్తున్న మరో యాచ కుడిని కత్తితో దాడిచే యగా అతని పరి స్థితి విషమంగా ఉండ టంతో అతనిని గాంధీ అసుపత్రికి తరలించి నట్లు పోలీసులు తెలి పారు. స్థానికులు కేకలు వేయడంతో అక్కడి నుంచి హత్యకు పాల్పడ్డ ముగ్గురు అక్కడినుంచి [illegible] తెలియజేశారు. మార్కెట్ మారేడ్‌పల్లి పోలీ సులు ముగ్గురు నిందితుల కోసం గాలిస్తు న్నట్లు తెలిపారు. అనంతరం పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

- బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

కార్యకర్తల రుణం వెల కట్టలేనిదని బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు పేర్కొన్నారు. బంజారా హిల్స్ లోని లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్ రమణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే తమ పార్టీ నాయకులు విజయం సాధించాలని అహర్నిశలు పాటు పడ్డారని అన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలలో సికింద్రాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీధర్ రెడ్డి,కార్పొరేటర్లు మన్నే కవితరెడ్డి, వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,మహా లక్ష్మీరామన్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు మహేష్ యాదవ్, నారాయణమ్మ భారతి నాయక్,మామిడి నర్సింగ్ రావు, మైనార్టీ నాయకులు ఎం డి అర్షిద్, డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా వస్త్రలయం మాంగల్య గౌరి

- మాజీ ఎంపీ రేణుకచౌదరి



నవతెలంగాణ-బంజారాహిల్స్

అందరి సాంప్రదాయాలు సంస్కృతులకూ నిలయంగా మహిళా వస్త్రలయంగా మాంగల్య గౌరి నిలుస్తుందని మాజీ ఎంపీ రేణుకచౌదరి తెలిపారు. సోమవారం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లో ఏర్పాటు చేసిన నూతన షోరూంను నిర్వాహకులతో కలిసి అమె ప్రారంభించారు.అమె మాట్లాడుతూ చీర కట్టులో ఉన్న హుందాతనం మహిళకు మరెందులో లభించదని సాంప్రదాయ సంస్కృతుల పరంగా చీర కట్టు నిలు స్తుందని మాంగల్య గౌరి పేరులోనే అవన్నీ ఉన్నాయని ఇది వస్త్రాలయ నిలయంగా నిలుస్తుందని తెలిపారు. హిల్స్ ప్రాంతాలలో ఉండే వారందరికీ అందు బాటులోకి రావడం నిజంగా మాలాంటి వారితోపాటు అనేకమంది మహిళలకు పెళ్లిళ్లు ఇతర కార్యక్రమాలు చేసుకునే వారికి దగ్గరలో అందుబాటులో ఉండే షోరూ మ్ గా మంగళ గౌరి నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంగీత వాయిద్య కారులు మోడల్స్ పాల్గొన్నారు.

మెయింటేనెన్స్ వర్క్‌తో మూతపడ్డ రైల్వే గేట్



నవతెలంగాణ-అల్వాల్

బొల్లారం రైల్వే స్టేషన్ గేట్ మెయింటెనెన్స్ వర్క్‌తో మూతపడింది. అయితే ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు మెయింటేనెన్స్ పనులు అని బోర్డు పెట్టినా కానీ పనులు పూర్తయినట్టు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. దాంతో నిజామాబాద్ - కరీంనగర్ హైవే కనెక్టింగ్ రోడ్ కావడంతో వాహనదారులకు స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. స్థానిక వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ దేవదాస్ శంకర్ బలరాం మాట్లాడుతూ రైల్వే మెయింటెనెన్స్ వర్క్ త్వరగా పూర్తిచేసి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాం అని అన్నారు.

నాంపల్లి తహసీల్దార్‌కు ప్రశంసా పత్రం అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రెవెన్యూలో శాఖలో విశేష సేవలు అందిస్తున్న నాంపల్లి మండల తహసీల్దార్ ఎం ప్రేమ్ కుమార్‌కు ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే అయనను అభినందించారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు కనీసవేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్



నవతెలంగాణ - ధూల్ పేట్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ సౌత్ కమిటీ పరిధిలో ఫిబ్రవరి16 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జీహెచ్‌ఎంసీ కార్మికుల తో సదస్సు సంతోష్ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అన్నారు. వాళ్లకి వచ్చే పని, చేసే పని ముట్లు ప్రతి నెలా వచ్చేటట్లు చూడాలన్నారు. రాంకి ప్రయివేట్ సంస్థలకి జోక్యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచిన్నపటినుండి ధరలు నియంత్రించడం లో విఫలమయిందన్నారు. ప్రయివేటీకరణపేరుతో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిటిని ప్రయివేట్ చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి16జరిగే దేశవ్యాప్త కార్మిక, రైతాంగ బంద్ లో జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మీనా, ఎస్. కిషన్, జి యాదమ్మ, నర్సింహా, శ్రీను, పుష్ప, లాలమ్మ, పులమ్మ, కిష్టమ్మ సైదమ్మ, అరుణ, మంగ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు సరికాదు

- సీఐటీయూ చాంద్రాయణ గుట్ట కార్యదర్శి ఎస్.కిషన్

నవతెలంగాణ - ధూల్ పేట్

బీజేపీ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలనీ అవలంబిస్తూ, ప్రజలను మోసం చేయడం సరికాదనీ సీఐటీయూ చాంద్రాయణ గుట్ట కార్యదర్శి ఎస్.కిషన్ అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి16న జరిగే దేశ వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట లో ఉన్న చిన్న పరిశ్రమలలో సమ్మె నోటీస్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచిన్నపటినుండి కార్మిక, ప్రజా,రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదన్నారు. దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చుతున్నారనీ మండిపడ్డారు. పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయడం లేదనీ వాపోయారు. అతి తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీకి కార్మికులను గురి చేస్తున్నారన్నారు. కనిసవేతనాలు అమలు కోసం జరిగే ఈ పోరాటంలో చాంద్రాయణగుట్ట లో ఉన్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనీ విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జోన్ నాయకులు ఎండి గౌస్, రంగ నాయకులు, వీరన్న, మల్లేష్ విరేశ్ తదితరులు పాల్గొన్నారు.



నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- యువతకు ఉద్యోగాల కల్పన కోసం


సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్ పాత్ర కీలకం : డాక్టర్ జీ. రామేశ్వర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

యువత నైపుణ్యాలను పెంపొందించుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు అన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం 'సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్' లెవల్-4 పాత్ర కీలకమన్నారు. సోమవారం గచ్చిబౌలీలోని ఇంజినీర్స్ ఇనిస్టిట్యూషన్ అటనామస్ ఆర్గాన్ అయినటువంటి ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నైపుణ్యాల అభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ద్వారా పీఎంకేవీవై కార్యక్రమం నిర్వహించబడుతోందని తెలిపారు. యువత సాంకేతిక విద్యను అభ్యసించి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆప్ ఇండియా, శ్రీనిధి ఇనిస్టి ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలేజీ మధ్య పరస్పర ఒప్పందం కుదిరిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలేజీ డైరెక్టర్ డాక్టర్ సీవీ టోమీ, టీమ్ సభ్యులు డాక్టర్ డాక్టర్ జీవీ ప్రవీణ్, డాక్టర్ కుమారస్వామీ, సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ ఇన్నెగంటీతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఉప్పల్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఉప్పల్



ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండలం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందని... ఆనాటి నుండి ఈనాటి వరకు విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఉప్పల్ నూతన మండల కమిటీ మండలంలో ప్రతీ విద్యార్థికి అండగా నిలబడాలన్నారు. ఉప్పల్ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలని సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన బిల్డింగ్ నిర్మించేంతవరకు పోరాటం చేయాలని కోరారు. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు పోరాటం చేయవలసిన అవసరం ఎంతో ఉందని కమిటీ నాయకులకు తెలియజేశారు. ప్రయివేటు కార్పొరేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను హింసిస్తున్న పాఠశాలలు, కళాశాలలపై పోరాటం రూపొందించాలన్నారు. 18 మందితో కమిటీ వేశారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆరుగురితో ఎన్నుకోగా కమిటీ మెంబర్స్ పదిమందిని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ ఉప్పల్ నూతన కమిటీకి ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ నుంచి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి తీగల అరుణ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ

గౌరవ అధ్యక్షులు కేతావత్ అనుదీప్ నాయక్, అధ్యక్షుడు మణికంఠ, కార్యదర్శి అవినాష్. ఉపాధ్యక్షులు జి.రాజేష్, శివ, జె.శ్రీమన్, సహాయ కార్యదర్శి బండారి సాయి చరణ్, బొడ్డుపల్లి శ్రీధర్, బాణావత్ సాయి చరణ్ నాయక్, కమిటీ మెంబర్లు సాయిరాం,అంజి,రాకేష్, చరణ్, వర్షిత్ యాదవ్ , గోవర్ధన్, కళ్యాణ్ రామ్, పవన్, సాయి చరణ్, అజయ్

PUBLIC NOTICE

Our client Sri Raja Shyam Reddy S/o Late J. Yadi Reddy entered Lease Agreement with the **M/s Reliance Communications Limited** and which was expired long back. Now my client giving this public notice as a last chance to the **M/s Reliance Communications Limited** for removing of the Big Tower from the schedule property which is in dangerous position and taking steps to prevent the damage of the property and human or otherwise my client is constrain to take steps.

SCHEDULE OF THE PROPERTY

Plot No.2, Sq.Yds.284.64, in Survey No.21, Situated at Kamalanagar, Vanasthalipuram, Hyderabad-500070, Boundaries as follows :East:: 25' Road, West:: Neighbours Land, North:: Land of First Party, South:: Land of First Party. If any person's/s is authonzed of M/s Reliance Communications Limited can contact to the address given below within one week from this publication.

S. ROJA RAMANI,
ADVOCATE
#H.No.5-4-699, Kamalanagar,
Vanasthalipuram, Hyderabad
+919618246590

IN THE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 24 Of 2024

Between:
Smt.Veerareddy Kiranmayi & others ...Plaintiffs
AND
TO WHOM SO IT MAY CONCERN, ...Defendants
To
TO WHOM SO IT MAY CONCERN ....Defendant No.1

Sir
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare to the plaintiffs are as the legal heirs of the deceased Late Veerareddy Prasanna Kumar. The above suit is posted to **05-02-2024 at 10.30 A.M.** for summons to all concern if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
KASOJU YADAGIRI
ADVOCATE
Sri Sai Nilayam, 9-1-33/29/A,
Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE AT: HYDERABAD
O.S. No. 358 of 2024

Between:
1.Yelligaddala Hemalatha, W/o. Late Yelligaddala Kalidas,A/a.40 years, Occ: House hold,
2.Yelligaddala Rohit, S/o.Late Yelligaddala Kalidas, A/a.20years, Occ: Student,
3.Yelligaddala Sanjana, D/o.Late Yelligaddala Kalidas,A/a.19 years, Occ: Student,
(All are R/o.18-1-297/2, Shivaji nagar, Kandikal Gate,Oxford Grammer School, Bandlaguda, Hyderabad, Telangana-500053) ....Plaintiffs
AND
1.The Tahsildar, Bandlaguda Mandal, Hyderabad, District.
2. All concerned .....Defendants

To,
All Concerned,
Whereas the Plaintiffs herein above have filed the above suit for declaration of legal status to declare them as legal heirs of Late Yelligaddala Kalidas who died on **dt.29-12-2019**, anyone having any objection has to appear either in person or through pleader with defense if any **on 22-02-2024 at 10:30am** on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE COURT)
Sd/-
V.NagaNarashimha
Advocate
Hyderabad
Cell: 9010503483

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.3280 OF 2021

Between:
B.Laxmi ...Plaintiff
AND
Ch.Balamma ...Defendants.

To,
1.Smt.Ch.Balamma, W/o Ch.Chennaiah, Aged about 65 years, Occ: Housewife R/o.BJR Nagar, Filmnagar Sy.no.403, Shaikpet Village, Banjara hills, Hyderabad - 500 096.
2.Uppari palli Govind, S/o Ch.Chennaiah. Aged about 32 years, Occ: Pvt. Employee, R/o BJR Nagar, Filmnagar Sy.no.403, Shaikpet Village, Banjara hills, Hyderabad - 500 096. ...Defendants

Whereas the Plaintiff has instituted as suit against you all defendants for recovery of money, above named defendants no.1 and 2 are hereby summoned to appear in this court either in person or by a pleader duly instructed **on 07/02/2024 @ 10:30 a.m.** Take notice that in default of your appearance before the above said Hon'ble Court, exparte orders will be passed against you.

//By the order of the Court//
M/s G.NANDA GOPAL, S.DALJITH SINGH, P. SHRAVAN KUMAR GOUD,
Advocates
Suite # 308, Mallik Chambers, Hyderguda, Hyderabad-29.
Ph. 9849619912

IN THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT AT: KUKATPALLY, RANGA REDDY DISTRICT.
S. O. P. No. 13 of 2023

Between:
KANUMURI VENKATESHWAR RAO AND OTHERS ...Petitioners.
And
The Manager
BANK OF BARODA & OTHERS AND ALL CONCERNED ...RESPONDENTS

NOTICE

Please take notice that my clients have filed Petition for Succession Certificate filed under section 372of the Indian Succession act 1925 to Declare the Petitioners are the Successors and Legal heirs of the Late KANUMURI SAMBASIVA RAO S/O KANUMURI KOTAIAH. against Respondents and the above case is posted **on 12-02-2024** for your appearance before The Hon'ble Senior Civil Judge at KUKATPALLY. Ranga Reddy Dist.in the above case either in person through an advocate on the above date **at 10.30 a.m.** if you fail to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
CH. SRINIVAS
Advocates
Cell:9912340012
Cell:6303366114.
Kukatpally

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL FORUM-III, HYDERABAD
E.A.No. 14 of 2023
C.C.No. 131 of 2018

Between:
Mr.P.Jagan s/o P.Babaiah ...Petitioner/Complainant
AND
HYDERABAD
M/s.MBC Farms and Agricultures (India) Private Ltd Rep.by it's Chairman, Mr.Dr.M.Balachander, and 4 other ...respondents/opp:parties

To:
1.M/s.MBC Farms and Agricultures (India)Private Ltd., (A subsidiary o M/s.Sri Chandra Farms and Resorts) Director of Rep.by it's Chairman, Mr.Dr.M. Balachander,
2.Mr.B.Vijay Kumar, Vice Chair man of M/s.MBC Farms and Agricultures (India)Private Ltd., (A subsidiary of M/s. Sri Chandra Farms and Resorts)
3.Mr.B.Narsing Rao, Managing Director of M/s.MBC Farms and Agricultures(India)Private Ltd.,
4.Mr.A.Ashok Kumar, Director of M/s.MBC Farms and Agricultures (India)Private Ltd.,
5.Mr.K.Ganesh Babu, Director of M/s. MBC Farms and Agricultures (India)Private Ltd.,
Address for all above (Presently office shifted to): Off: Srikara Housing and Resorts 2-109, 1st floor Sri Nagar near H.P Petrol Bunk Chaitanyapuri, Dilshuknagar Hyderabad.
...Respondents/Opp. Parties

Take notice that the petitioner/ Complainant here in filed Executive Petition by no EA: 14/2023 in C.C: 131 of 2018 against you all respondents/opp: parties 1 to 5 The case is posted for hearing on the day of **9th february 2024**. Therefore you all are hereby may appear before the said Hon'ble Consumer Forum. **at 10.30 am** by person or through Advocate, failing which matter will be decided in your absence.

"By Order of the Court"
Rajesh Kumar Singh
Counsel for Complainant

IN THE COURT OF THE IST ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII MM COURT, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.No. 661 Of 2023

Between:
Smt.Golla Rajini and another ...plaintiffs
AND
TO WHOM SO IT MAY CONCERN & another ...Defendants
To.
WHOM SO IT MAY CONCERN ....Defendant No.1

Sir,
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare the plaintiffs herein are as the legal heirs of the deceased Golla Srikanth Yadav. The above suit is posted to **14-02-2024 at 10.30 A.M.** for summons to all concern if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
KASOJU YADAGIRI
ADVOCATE
Sri Sai Nilayam, 9-1-33/29/A,
Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

BEFORE THE HON'BLE TELANGANA STATE COMMISSION AT: KHAIRATABAD
F.A.I.A.NO 875 /2023
IN
F.A.NO.351 /2023

BETWEEN:
Sri.Kapil Kedla S/o.Late Arjun Kedla Aged about: 37 Yrs Occ: Business R/o.H.No.16-2-147/F/1 /1, Anand Nagar Malakpet, Hyderabad-500036
...APPELLANT/PETITIONER
AND
1.M/s National Insurance India Co.Ltd Rep. by its Branch Manager & Anr
3.INTECH Insurance and surveyors and loss Assessors Pvt Ltd Rep.by its Authorized Signatory, office at Suit No.403, 4th floor, Altos A & M Trade Centre, Himayat nagar, Hyderabad Telangana-500029
...RESPONDENTS/OPP.PARTIES

In obedience to the directions of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission in FA No.351/2023 dated **24-01-2024** directed the Petitioner to get the Notice published in the local edition of Nava Telangana News paper, and accordingly the publication is being made. The matter now stands posted to **28-2-2024**, for Respondent No.3, appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.

//By Orderof state Commission//
A.NAVEEN KUMAR
ADVOCATE
Res: 15-93, P&T Colony
Dilsukhnagar, Hyd-60
Cell: 9700380730, 9440234117
Counsel for Appellant

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT : AT L.B.NAGAR
O.S.NO.1192 OF 2022

BETWEEN:
M/s. IDBI Bank Limited, Registered Office at IDBI Tower, World Trade Complex, Cuffe Parade, Mumbai - 400005 and a branch office at Plot No 15 &28, Srinivasa Chambers, Mansoorabad X Roads, Beside Big Bazar, L.B.Nagar, Hyderabad - 500074, represented by its Power of Attorney Holder, Mr. Ramesh R.K. S/o. Mr. R.Radhakrishnan, Aged about 59 years, occ: Assistant General Manger & Recovery officer, R/o. Hyderabad. ..... Plaintiff
AND
Mrs. Mohammadi Unnisa Begum W/o. Mr.Mohd. Azam Aged about 33 years, Occ: Private Employee, H.No.2-4-64/DS/108, Flat No.108, Dhaani 9 Square, Upparapally, Rajendranagar, Hyderabad - 500048.
ALSO AT :
Mrs. Mohammadi Unnisa Begum W/o. Mohd. Azam, Aged about 33 years, Occ: Private Employee, C/o. M/s. Deccan Function Hall, H.No.17-1-178/A/24, Laxmi Nagar, Santhoshnagar, Hyderabad - 500059. .....Defendant

Please take notice that the above named Plaintiff bank has filed above O.S. against you, for recovery of its Rs.17,22,760/- and also along with subsequent interest you are hereby summoned to appear in the above court on 27-02-2024 at 10.30 A.M. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- **V. Suresh Babu**
Advocate
F.No.104, Padmaja Residency,
CTO Colony, Kothapet,
Hyderabad -35

మహారాజశ్రీ ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో (AP)
O.S.NO. 79/2018

Between:
P.కృష్ణ ప్రసాద్. ...వాది
మరియు
లిన్యూ పవర్ వెంచర్ (P) Ltd ఛైర్మెన్ అండ్ C.E.O.వగైరాలు ...ప్రతివాదులు

నోటీసు

TO,
D6.అభి షేక్ శర్మ లిన్యూ పవర్ వెంచర్ (P) Ltd.ప్లాట్ నెం.44, రోడ్డు నెం.2 సాగర్ సొసైటి, బంజారా హిల్స్ హైదరాబాద్-500034

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు వాయిదా తేది **12.2.2024** న ఉదయం **10.30** లకు మీరు గాని మీ తరపున అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై, మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలేయును లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించదరు
ఒంగోలు
29.01.2024

ఇట్లు
కె చంద్రశేఖర్
వాది తరపున న్యాయవాది
ఒంగోలు ప్రకాశం జిల్లా

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL FORUM-III, HYDERABAD
E.A.No. 13 of 2023
C.C.No. 130 of 2018

Between:
Mr.Gopinath S/o.P.Prasad Charyulu ..Petitioner/Complainant
AND
M/s.MBC Farms and Agricultures (India)Private Ltd Rep.by it's Chairman, Mr.Dr.M.Balachander, and 4 other ...RESPONDENTS /OPP:PARTIES

To:
1.M/s.MBC Farms and Agricultures (India) Private Ltd., (A subsidiary o M/s.Sri Chandra Farms and Resorts) Director of Rep.by it's Chairman,
Mr.Dr.M.Bala chander ,
2.Mr.B.Vijay Kumar, Vice Chair man of M/s.MBC Farms and Agricultures (India)Private Ltd., (A subsidiary of M/s. Sri Chandra Farms and Resorts)
3.Mr.B.Narsing Rao, Managing Director of M/s.MBC Farms and Agricultures(India)Private Ltd.,
4.Mr. A.Ashok Kumar, Director of M/s.MBC Farms and Agriculture s(India) Private Ltd.,
5.Mr.K.Ganesh Babu, Director of M/s.MBC Farms and Agricultures (India) Private Ltd.,
Address for all above (Presently office shifted to): Off: Srikara Housing and Resorts 2-109, 1st floor Sri Nagar near H.P Petrol Bunk Chaitanyapuri, Dilshuknagar Hyderabad.
...Respondents/Opp.Parties

Take notice that the petitioner/ Complainant here in filed Executive Petition by no EA 13/2023 in C.C.130 OF 2018 against you all respondents/opp: parties 1 to 5 The case is posted for hearing on the day of **9th february 2024** Therefore you all are hereby may appear before the said Hon'ble Consumer Forum **at 10.30 am** by person or through Advocate, failing which matter will be decided in your absence.

"By Order of the Court"
Rajesh Kumar Singh
Counsel for Complainan

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT SECUNDERABAD
OS.NO.269 OF 2023

BETWEEN:
M/s. IDBI Bank Limited, Registered Office at IDBI Tower, World Trade Complex, Cuffe Parade, Mumbai - 400005 and a branch office at Amsri Faust, Opp: Deccan Chronicle, S.D.Road, Secundera bad - 500003, represented by its Power of Attorney Holder, Shri.V. Pratap Reddy, S/o. V. Chandra shekhar Reddy, Aged about 43 years., S/o.V. Chandrashekhar Reddy, Aged about 43 years, Occ: Assistant General Manager & Branch head, R/o. Hyderabad. ..... Plaintiff
AND
1. M/s Rajeshwar Metals, A Proprietary firm H.No. 2-2-51/5, Opp: Mittal Chambers Pan Bazar, Secunderabad - 500003.
2. Mrs. Mafi Devi W/o. Late Lakharam L Chodhari, Aged about 40 years, Occ: Business, H.No. 4-5-202, 1st Floor, Pan Bazar, Secunderabad - 500003.
ALSO AT :
Mrs. Mafi Devi W/o. Late Lakharam L Chodhari Aged about 40 years, Occ: Business Malwara, Parwa, Jalor, Rajasthan - 343041. .....Defendant s

Please take notice that the above named Plaintiff bank has filed above O.S. against you, for recovery of its Rs.11,14,975.56/- and also along with subsequent interest you are hereby summoned to appear in the above court on 26-02-2024 at 10.30 A.M. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- **V. Suresh Babu**
Advocate
F.No.104, Padmaja Residency,
CTO Colony, Kothapet,
Hyderabad -35

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, AT WARANGAL
OS.No. 453 of 2022

Between:-
Md. Rahamath Ali ...Platitiff
And
Dudekula Ahmedi Begum & others ...Defendants
To
DEFENDANT NO.2: Syed Pasha, S/o. Abdul Azeez, Age: 36 years, Occu: Business, R/o: H.No.2-119, Khazi Galli, Shamshabad, Hyderabad. Cell No.739635 94449.
DEFENDANT NO.3 Syed Shabuddin, S/o Khasim Saheb, Age: 46 years, Occu. Business, R/o. H.No.4-16B/L/A, Ahmed Nagar, Shamshabad Hyderabad. Cell No. 9347445025 and 9100390374

Please take notice that the plaintiff has filed the above suit for recovery of money against you & others. The above case is posted **08-02-2024** for your appearance: Therefore you are hereby directed to appear before the Hon'ble court on **08-02-2024 at 10:30 am** falling which the matter will be decided in your absence

//BY THE ORDER OF THE COURT//
CH.SWAMYNATHAN
ADVOCATE
H.NO.12-1-70. S.V.N.ROAD, WARANGAL

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S.No.971 OF 2023

BETWEEN:
SHEELA CHANDRA MOULII ... PLAINTIFF
AND
THE TAHASILDAR, KEESARA MANDAL
And another ... DEFENDANTS
To,
ALL CONCERNED

NOTICE

Please take notice that the Plaintiff herein has filed the above suit to declare him as legal heir of Late Sheela Beerappa and Late Sheela Gangamma, the matter is posted on **12.02.2024** by the Hon'ble Court to receive the objections of persons opposing.
If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on **12.02.2024 at 10:30 A.M** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this NOTICE,

[BY ORDER OF THE COURT]
E.JHANSI,
ADVOCATE,
#2-2-1118/3/C, 2nd Floor, Above Bank of Baroda, Shivam Road, TilakNagar, Hyderabad - 500044

IN THE COURT OF THE XV ADDITIONAL DISTRICT SESSIONS JUDGE, RANGA REDDY, AT: KUKATPALLY.
E.P. No. 12 of 2019

Between:
ORIX Leasing & Financial Services India Ltd ...Decree Holder
AND
S.M.Soma Sekhar & Ors ...Judgment Debtors
To,
1.Mr.S.M.SOMA SEKHAR S/o.Mr.Nethaji Sreeramula aged Major, Occ: business, R/o.B-20, Rolling Hills, Anjaiah Nagar, Gachibowli,Hyderabad – 500002. ...Judgment Debtor No.1
2.Ms.M.SREEDEVI SREE RAMULA, W/o/ S.M.SomaSekhar, age: major, Occ: not known, R/o. B-20, Rolling Hills, Anjaiah Nagar, Gachibowl,Hyderabad – 500002. ...Judgment Debtor No.2
3.Mr.NETHAJI SREERAMULA, S/o.late.S.M.Ratnam, age: 70 yrs, Occ: not known, Resident of Flat No.103, Plot No.158, Swastik Towers, Motinagar, Kukatpally Municipality, Ranga Reddy District. ...Judgment Debtor No.3

Whereas in the above-named Execution Petition No.12 of 2019 the decree-holder, has applied for the sale of scheduled property mentioned in the Execution Petition;
You are hereby informed to appear before the Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the Execution Petition or who shall be accompanied by some person able to answer all such questions as on **28 th day of February 2024** has been affixed for settling the terms of the proclamation of sale. If you fail to appear on the date mentioned above, then the case will be heard and proceed further.

//By Order of Court dated 15.12.2023//
By Order of XV Additional District & Sessions Judge, Ranga Reddy District Courts, at: Kukatpally.
Advocate for Decree Holder
Ms.Shireen Sethna Baria, Vakils
Associated 4-4, 4th Floor, Surya Towers, 1-7-4 to 19, Sardar Patel Road, Secunderabad - 500 003
Tel No. 0402784 7110

LOST OF DUCUMENT

1.Sri.**Gujjilla Shankaralah S/o Chandraiah,** Aged about 54 years, Occ:Business, R/o H.No: 3-79, Kallakal Village, Manoharabad Mandal, Medak District, I have lost my original link Documents vide. **1).Doc.No.1225/2011, 2).Doc.No. 1258/ 2016**, while I was traveling from Kandlakoya to Medchal by Bus along with documents Bag **on 02.01.2024.** If any person found the same shall be return to the undersigned address. Sri, Gujjilla Shankaraiah S/o Chandraiah, R/o Kallakal Village, Manoharabad Mandal, Medak District. Cell.No. 9032002262.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DISTRICT AT: CHEVELLA
E.P.NO. 35 OF 2023
In
O.S. NO. 290 OF 2020

Between:
T.Jai Singh ...PLAINTIFF/DECREE HOLDER
Vs.
Gopilal Chauhan and others ...DEFENDANTS /JUDGEMENT DEBTORS
To,
1.**(R-2)**A.Raju, S/o late A.Jangaiah, aged about 31 years, Occ:Agriculture, R/o.H.No.3-6-290 /16, Hyderguda, Hyderabad, TS
2.**(R-3)** A.Giri, S/o late A.Jangaiah aged about 30 years, Occ: Agriculture, R/o.H.No.3-6-290/16, Hyderguda, Hyderabad, TS.
Sir,
Please take Notices that the above-named Petitioner/Decree Holder instituted the above EP against you and others to execute a registered sale deed in favour of plaintiff/Decree holder in respect of suit schedule property i.e., land to an extent of Ac.13-12 guntas in Sy.No.111 & 116 situated at Mudimyal village, Chevella Mandal, R.R.District. The above case is posted **on 6-2-2024** for your appearance.
Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court **at 10.30 A.M. on 6-2-2024.** Other wise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K. SANJEEVA REDDY
Advocate
HNo.7-2-320/P, Padmasri Hills,
Bandiaguda Jagir Village,
Under Bandlaguda Jagir
Municipal Corporation, Ranga
Reddy District, Telanagana State-
500 086.Cell: 9840633048

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO. 360 OF 2022

Between:
Banothu B.C.Naik @Banothu Chandroo Naik, S/o.B.Hari, ...Plaintiff
AND
Sade Janardhan, S/o.S.Ramaiah & 21 Others ...Defendants
To
Kubra Fatima, D/o.S.M.Ahamed @ Akbar Age.Major, Occ:Pvt. Employee, R/o.H.No.17-1-376/H/ B/37, Near Sanotsh Nagar Colony Saidabad, Hyd: 59, Telangana ...Defendant No.2
S.M.Ahamed, S/o.Syed Shabbir Ahamed Age.MajorOcc: Business, R/o.H.No.17-2-592, Saidabad Colony Hyd:59, Telangana ...Defendant No.3
K.Nageshwar Rao,S/o.K.Jangaiah Age.Major, Occ:Business,R/o.Flat No.202, Ravi Kiran Apartments, Vinay Nagar, Saidabad, Hyd:59, Telangana ...Defendant No.14
G.Laxmi, W/o.G.Swamy Age. Major, Occ:House Wife, R/o.H.No. 3-13-865/1/A, Shivamma Nagar L.B.Nagar, Saroornagar, R.R.Dist - 500 074, Telangana ...Defendant No.15

Please take notice that, the above said Plaintiff in the above suit has filed suit against you and others, to declare the Regd. Sale Deeds No's Un-Registered Agreement of Sale **On 15.04.1983**, Un-Registered Sale Deed, Dated. **09.05.1984** By the Stamp Vendor Syed. Mohammad, in the premises of City Civil Court, Hyderabad, 5195/2001, Dated.**01.06.2001**, 10 322/2003, Dated.**07.11.2002**, At SRO Peddamberpet, 4228/2017, Dated.**17.03.2017** At SRO, L.B. Nagar, A.P, 718/IV/1987, Dated. **19.08.1987**, 6494/1991, Dated. **15.06.1991**, At Hyderabad East, As Null And Void and Not Binding On the Plaintiff & Grant of Perpetual Injunction, against the Defendants. The above suit is posted **to 09.02.2024**. You are hereby summoned to appear before this Hon'ble Court **on 09.02.2024, at about 10.30 A.M.,** either in person (or) through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULED PROPERTY

All that the OPEN PLOT bearing No. 236, admeasuring 500 Sy. Yards (or) 418.05 Sy. Meters, in Sy. No. 266, situated at Pedda mberpet Kalan, Peddamberpet Village & Gram Panchayat, Hayathnagar Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana, is bounded by;
North: Plot No. 237
South: Plot No.235 Part
East: Plot No.239
West: 25' Wide Road

(BY ORDER OF THE COURT)
M/s.CHAKRAVARTHY TALLURI
Advocates & Associates
Hayathangar - Ranga Reddy
Cell.99890 66858, 94910 55858
Counsel for the Plaintiff

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | జనవరి30, 2024 | www.navatelangana.com

కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసిన లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

సిద్ధిపేట జిల్లాలోని శ్రీకొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయ నూతన చైర్మెన్‌గా ఎన్నికైన లక్ష్మారెడ్డి చర్లపల్లి కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను సోమవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీదేవియాద్ లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. మల్లన్న క్షేత్రానికి వచ్చే వారికి అన్ని రకాల సదుపాయాల కల్పనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఐ మహేందర్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ- ఘట్కేసర్

ఎనిమిది నెలలుగా ఘట్కేసర్ సీఐగా విధులు నిర్వహించిన ఎం. మహేందర్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయనకు మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీసు సిబ్బంది, కబడ్డీ క్రీడాకారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎనిమిది నెలలుగా ఘట్కేసర్ ప్రజలతో మంచి అనుబంధం ఏర్పడిందన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎంతో మంచివారని కొనియాడారు. నాలుగేండ్ల పాపా కిడ్నాప్ కేసును 24 గంటల్లో ఛేదించి పాపాను సురక్షింతంగా తీసుకురావడం ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. అనంతరం మహేందర్‌రెడ్డిపై పూలు చల్లుతూ ప్రత్యేక వాహనంలో పోలీసుస్టేషన్ నుంచి ఘట్కేసర్ పట్టణం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసీఐలు అశోక్ శేఖర్, శ్రీకాంత్, ప్రజాప్రతినిధిలులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో అక్రమ నిర్మాణాలతో నయా దందా

● అడిగినంత ఇచ్చుకో.. నచ్చినంత కట్టుకో ● నోటీసుల పేరుతో దందా ● నోటీసు కో రేటు ● నిఘా లేదు.. నియంత్రణ లేదు ● చక్రం తిప్పుతున్న సిబ్బంది ● ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి

ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. సర్కిల్ పరిధిలోని రామంతాపూర్, హబ్సిగూడ, చిల్కానగర్, ఉప్పల్ డివిజన్లలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అయినా అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. చిల్కానగర్ డివిజన్‌లో అక్రమంగా షెడ్డు నిర్మాణం అధికారుల కనుసన్నల్లోనే చేసినట్టుగా ప్రజలకు ఆరోపిస్తున్నారు. రామంతాపూర్‌లోని భరత్‌నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్న అధికారుల పట్టింపు లేదంటే పెద్ద మొత్తంలో అమామ్యాలు తీసుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.



నవతెలంగాణ-ఉప్పల్

అడిగినంత ఇచ్చుకో..నచ్చినంత కట్టుకో..

ఉప్పల్ సర్కిల్‌లో పరిధిలో ఇండ్లు కట్టుకోవాలంటే చాలా సులభమైన అనుమతి కొద్దిగా ఉంటే సరిపోతుందని, ఇక్కడ అధికారులకు అడిగినంత ఇచ్చి నచ్చినంత ఎన్నిక అంతస్తులైనా కట్టుకోవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఇక్కడ ఒక్కొక్కరి ఆదాయం మూడు పువ్వులు, ఆరు కాయలుగా అక్రమార్జన వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

సర్కిల్ అక్రమ నిర్మాణాలతో నయా దందనా?

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, చిల్కానగర్, హబ్సిగూడ, రామంతాపూర్ నాలుగు డివిజన్‌లలో అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చామంటూ నయా దందా కొనసాగిస్తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నా రు. నోటీసు ఇవ్వడం, నోటీసు ఒక రేటుతో దందా కొన సాగుతున్నట్లుగా సర్కిల్‌లో జోరుగా చర్చ జరుగుతోంది. దీంతో ఇక్కడ దోచుకున్నోళ్లకు దోచుకున్న ంత అనే చందంగా తయారైంది. ఇక్కడ ఉన్నతాధికారుల నిఘా, నియంత్రన లేకపోవడంతో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోయింది.



చక్రం తిప్పుతున్న స్రిబ్బంది..
పాతుకుపోయిన అధికారులు

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో పనిచేసే కిందిస్థాయి అధికారులు అక్రమ నిర్మాణాల్లో చక్రం తిప్పుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కొన్నేండ్లుగా ఇక్కడే పాతుకుపోయిన క్రింది స్థాయి సిబ్బంది అక్రమార్కుల ఆగడాలకు వత్తాసు పలుకుతున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ప్రభుత్వ కార్యాలయాల్లోనే సెటిల్‌మెంట్ చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ మొత్తంలో గండి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా సరిగా స్పందించడం లేదు.

ఉన్నతాధికారుల నిఘా వైఫల్యంతోనే అక్రమ నిర్మాణాలు



ఉప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. వాటిపై ఫిర్యాదు చేస్తే ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక్కడి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్లు ఎత్తే అలవాటు లేదు. ఉన్నతాధికారుల నిఘా వైఫల్యంతోనే అక్రమాల జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి.

-సీపీఐ(ఎం) ఉప్పల్ కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్

కర్రు కాల్చి వాత పెట్టినా మారడం లేదు

● పదేండ్లలో రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన బీఆర్ఎస్
● కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..
● టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వాఖ్యలు అహంకార పూరితమైనవని, ఓటమిని జీర్ణించుకోలేకనే నోరు జారుతున్నారని, ఇంకోసారి మా సీఎం రేవంత్‌రెడ్డిని కానీ, కాంగ్రెస్ సర్కారును విమర్శిస్తే నడి బజారులో బట్టలూడదీసి కోడతామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా తీర్పును గౌరవించడం చేతకాని కేటీఆర్ రేవంత్ రెడ్డిపై అనవసరమైన ప్రేలాపానలు పేలుతున్నాడని మండిపడ్డారు. గత ఎన్నికలలో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని విమర్శించారు. పిచ్చి పట్టిన వారిలా పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విధ్వంసం చేసిందన్నారు. గడీలకే పరిమితమైన పాలనను గ్రామాల్లోకి తెచ్చి ప్రజా పాలనను అందిస్తుంటే సహించలేకనే దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

పార్లమెంటు ఎన్నికల తర్వాత 'కారు' కనుమరుగు ఖాయం

అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని, పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో కారు పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. ఓటమి భయంతోనే కేటీఆర్, హరీష్‌రావులు అదుపుతప్పి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

పెండింగ్ పనులపై అధికారులతో సమావేశం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, ఇతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అధికారులతో సమావేశం అయ్యారు. వచ్చే వేసవి కాలం దృష్ట్యా మంచినీటి సరఫరాపై HMWSSB సీజీఎం నాగేందర్‌తో సోమవారం చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా రంగంలో రాణించాలి




● కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

యువత క్రీడారంగంలో రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. క్రీడలతో పాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సోమవారం నాచారం డివిజన్‌లోని ఎర్రగుంటలో సందీప్‌రెడ్డి మెమోరబుల్ ట్రోఫీలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి మెమోరబుల్ ట్రోఫీ నిర్వాహకులు రాజేష్, చింటు, కృష్ణారెడ్డి, నూతులకంటి రాజు, మహేష్ యాదవ్, గడ్డ క్రాంతి, నెమలి సునీల్ రెడ్డి, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి



● సర్పంచ్ శిల్పా యాదగిరి
● మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-శామీర్‌పేట

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొల్తూరు సర్పంచ్ శిల్పా యాదగిరి ప్రజలకు పిలుపునిచ్చారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేశారు. చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కణుతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 133 మందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన 56 మంది రోగులను మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఒమార్, డాక్టర్ అభిషేక్, డాక్టర్ కావ్య, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ దివ్య, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన గోవర్ధనగిరి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ సీఐగా గోవర్ధనగిరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. సీసీ ఎస్ ఎల్బీనగర్ నుంచి ఘట్కేసర్‌కు బదిలీపై వచ్చారు. దీంతో ఆయా పార్టీల మండల నాయకులు సీఐ గోవర్ధనగిరికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో అభినందించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన మద్ది మహేందర్‌రెడ్డి సైబర్ క్రైంకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఎస్ఐలు, మాజీ ఎంపీటీసీ కందుల కుమార్, బద్దం కుమార్, వెంకట్ రెడ్డి, శంకర్‌గౌడ్, వినోద్ రెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాస్, యంపాల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేస్తాం



● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
● పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కాప్రా

ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టే సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. నాచారం ప్రధాన రహదారి నుంచి సెయింటు ఫీటర్ స్కూల్స్ గుండా ఇంద్రానగర్‌కు వెళ్లే శాంతి గార్డెన్స్ వరకు, హెచ్‌ఎంటీ నగర్ వీధి నెంబర్ మూడులో రూ.కోటి 30 లక్షల పనులు ప్రారంభించారు. నాచారం వార్డు కార్యాలయం నుంచి నాచారం బార్డర్ ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు, కల్లు కాంపౌండ్ నుంచి నాచారం భక్త సమాజం వరకు రూ.70 లక్షలతో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మాజీ కోఆప్షన్ నెంబర్ విద్యా శ్రవంతి, టీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున గౌడ్, మల్లేష్ యాదవ్, అశ్వద్ధామరెడ్డి, రామకృష్ణ, దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, విఠల్ యాదవ్, చంద్రశేఖర్, యాదగిరి, కట్ట బుచ్చన్న గౌడ్, మారయ్య, మక్బూల్, పాండు నాయక్, ప్రీతిరెడ్డి, గుండు రమేష్ స్వామి, భూపాల్ రెడ్డి, టేకి రాజశేఖర్, మారయ్య, లక్ష్మణ్, గడ్డం శీను, రమణారెడ్డి, లడ్డు శివ, కార్డు శ్రీను తదితరులున్నారు.

శివమణి సింధూర్, శ్రీరామ్ నగర్ కాలనీల్లో..

కాప్రా డివిజన్ పరిధిలోని శివమణి సింధూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్‌తో కలిసి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రూ.2 కోట్లతో కాలనీలు సింధూర్ కాలనీ, వినాయక్ నగర్, యశోదమ్మ కాలనీ, శ్రీ చక్ర ఎన్‌క్లేవ్ కాలనీల్లో రోడ్లు వేస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, వాటర్ వర్క్స్, పార్కులు, కమ్యూనిటీహాల్ పెండింగ్ పనులను చేస్తామన్నారు. ప్రజల ఫిర్యాదులపై స్పందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో పాటు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ కేడర్ పాల్గొన్నారు.



ప్రజావాణికి 129 ఫిర్యాదులు



● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 129 ఫిర్యాదులు వచ్చినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. తమ సమస్యలను తెలపడానికి వచ్చిన ప్రజల నుంచి 129 ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

● సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్



నవతెలంగాణ-మేడ్చల్

కేంద్రంలోని బీజేపీ మతతత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ అన్నారు. సోమవారం సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని మేడ్చల్ పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆర్పీలు ప్రయివేట్ పరిశ్రమల కార్మికులు ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. దేశం వెళ్లిగిపోతుందని అచ్చదిన్ ఆయోగా, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కార్పోరేట్లకు బజారులో వేలం వేయటం అంటే భారతమాతను బజారులో నిలబెట్టినట్టేనన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు స్కీం వర్కర్లు అసంఘటిత రంగ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నీరుడి దేవేందర్, మండల నాయకులు రమేష్, నర్సింగ్‌రావు, ప్రేమలత, విజయ, భాగ్యమ్మ, బాలమణి, సుధాకర్ రావు, మంజుల, నర్సమ్మ పాల్గొన్నారు.

గూడెంగడ్డ, దొంగలగుట్ట తండాలకు .. రోడ్డు వేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామ అనుబంధ గ్రామాలైన జీవన్ రెడ్డి తోట నుంచి గూడెంగడ్డ, దొంగలగుట్ట తండాలకు రోడ్డు వేయాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. రావల్‌కోల్ గ్రామ అనుబంధ గ్రామాలైన గూడెంగడ్డ, దొంగలగుట్ట తండాల ప్రజలకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రెండు తండాలలో 400 మంది జనాభా నివసిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు సౌకర్యం లేక విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువు కోసం నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఉన్నదని వాపోయారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎక్కాలదేవి కొమురయ్య, గ్రామస్తులు తేజవత్ శారద, బానోత్ సుజాత, తేజవత్ కమల, తేజవత్ వంశీ, రాజు, సుజాత, పుల్ల తదితరులు పాల్గొన్నారు.

వాటర్ వర్క్స్ ఏజీఎంను కలిసిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో HMWSSB వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఏజీఎం సతీష్ కుమార్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సదర్భంగా కుషాయిగూడలో నెలకొన్న అనేక సమస్యలను వారిదృష్టికి తీసుకెళ్లారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ, వాటర్‌లైన్, అధికంగా వస్తున్న వాటర్ బిల్స్, పాడైపోయిన బోర్లు, కంపెనీలు వదులుతున్న కెమికల్ వ్యర్థాలను రెసిడెన్షియల్ డ్రయినేజీ లైన్లలో కలపడం వంటి అంశాలను చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏజీఎం సతీష్ కుమార్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పనగట్ల చక్రపాణి గౌడ్, పంజాల బాబు గౌడ్, కె. యాదయ్య, ఎల్‌సీటీ రాజు, నర్సింగ్ రావు, మణి కిరణ్, చల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళ



నవతెలంగాణ-జవహర్‌నగర్

తల్లిదండ్రులు దైవదర్శనానికి వెళ్లి వచ్చేసరికి ఓ మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సూరకంటి నాగరాజుకు (వృత్తి రిత్యా ఫోటోగ్రాఫర్) ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం ఉన్నారు. నిన్న ఉదయం 11:00 గంటలకు తన పెద్ద కుమార్తె సూరకంటి అనూషను (26) ఇంటిలో ఉంచి, కుటుంబ సమేతంగా ఏలూరు నర్సింహస్వామి గుడికి వెళ్లారు. వారు మధ్యాహ్నం అనూషకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్‌లో ఉంది. వారు ఇంటికొచ్చి బంధువుల ఇంట్లో వెతికినా కనిపించలేదు. దీంతో సోమవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సీఎంఆర్ కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విజయోత్సవ సభ



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజ యకేతనం ఎగురవేసిన సందర్భంగా శామీర్‌పే ట మండలం అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కాన్వెన్షన్‌లో సోమవారం మేడ్చల్ నియోజ కవర్గ ఇన్‌చార్జి చామకుర మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ భద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లు దీపి కా నర్సింహా రెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజేయందర్ రెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నందారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భాస్కర్ యాదవ్, సర్పంచులు గుండ్లపోచంపల్లి నాయకులు పాల్గొన్నారు.

ఇటీవల వస్తున్న సినిమాలన్నీ కేవలం డబ్బు సంపాదన కోసం వస్తున్నవే. సమాజానికి ఉపయోగపడే చిత్రాలు చాలా తక్కువగా వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కమర్షియల్ పాయింట్ ఆఫ్‌లో కాకుండా, సమాజానికి అవసరమైన సబ్జెక్ట్‌తో, రావాల్సిన మార్పును కోరుతూ, మహిళల్లో ఒక నూతన ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేసిన చిత్రం 'నెరు' అసలు ఆ సినిమాలో ఏముందో తెలుసుకుందాం...

నిశ్శబ్దాన్ని బద్దలు కొడుతూ.. 'నెరు'



కాలం మారింది

మహిళలు ఎదుర్కొంటున్న జటిలమైన సమస్యల పరిష్కారంగా అనేక తీర్పులు, చట్టాలు వెలువడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్లు ఏర్పాటు చేశాయి. ఇంతటి పరిణామాలు చోటుచేసుకుంటున్న పీక నొక్కి వేయబడుతున్న ఉదంతాలు ఉంటూనే ఉన్నాయి. ఈ కోణంలో దర్శకుడు జీతూ జోసెఫ్ "అవమాన భారాన్ని తమలోనే దిగమింగుకుని, విధి అనుకుని మనస్సును తేలిక పరుచుకుని నిశ్శబ్దంగా ఉండిపోవాలని మీరు అంటున్నారా? కాలం మారింది సార్. ఈ తరం అమ్మాయిలు అలా అనుకోవటం లేదు. వాళ్లు చాలా ధైర్యంగా చెప్పేస్తున్నారు. ఎవరు, ఎక్కడ, ఏం చేశారనేది. అది ఒప్పుకోకపోవడం మీ వయసు, మీ సంకుచిత మనస్తత్వమే కారణం' అనే బలమైన మాటలతో తెరకెక్కించిన చిత్రమే 'నెరు'.

సమాజంలో అడుగడుగునా ఆడపిల్లల ఎదుగుదలకు లింగవివక్షత, విద్య, పనిచేసే చోట, వరకట్నం మొదలగు సమస్యల రూపంలో అవరోధాలు ఎదురవుతూనే ఉన్నాయి. అయినా మహిళలు మొక్కవోని ధైర్యంతో సుప్రీంకోర్టు కేంద్రంగా చంపకం దొరై రాజన్(1951), షాబానో కేస్(1985), స్టేట్ ఆఫ్ రాజస్థాన్ వర్సెస్ జగ్గురామ్ కేస్ (2008), మోతీలాల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎంపి(2008), ఉత్పల్ & ANR.V. కేస్(2010), బచ్‌పన్ బచావో ఆందోళన్ (2011), వాలంటీర్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ పంజాబ్ కేస్ (2013), వరకట్న వేధింపుల వ్యతిరేక చట్టం 498-ఎ, నిన్న మొన్న వెలువడిన బిల్కిస్ బానోలాంటి కేసులను సైతం ఇంటి గుమ్మాలను బద్దలుకొట్టి, ఆటంకాలను అధిగమించి విజయం సాధించారు.

కథలోకి వెళితే...

తన తండ్రి సాయంతో సారా అనే అమ్మాయి పన్నెండేళ్లకే sculptor art (మనిషి రూపురేఖలు గీయగలిగే) ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రమాదవశాత్తూ చూపును కోల్పోతుంది. ఒకరోజు తల్లిదండ్రులు పెండ్లికి వెళ్ళడంతో ఇంట్లో ఒక్కతే ఉన్న సారాపై లైంగిక దాడి జరుగుతుంది. ధైర్యం చేసి కోర్టు వరకు వెళ్ళినా వ్యాపారవేత్త కుమారుడు కావటం వల్ల మొదట్లోనే కేసు ఓడిపోయే స్థితికి చేరుకోవటమేకాక తండ్రినే ముద్దాయిగా తేల్చే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేస్ టేకాఫ్ తీసుకున్న మోహన్ లాల్ (విజయ్ మోహన్‌గా లాయర్ పాత్రలో) ఎలా చేధించడానికి ప్రయత్నించాడనేది మిగతా కథ. అలా అని మోహన్ లాల్ హీరోలా రెచ్చిపోయి వాదించగానే కేస్ గెలిచేయలేదు. డిఫెన్స్ పాత్రలో నటించిన ప్రియమణి (పూర్ణిమ), తండ్రి పాత్రలో సిద్ధిఖ్ (లాయర్) చివరివరకూ ఓడిపోవడానికే అవకాశాలు సృష్టిస్తారు. స్టేషన్‌లో ఉన్న మెమరీ కార్డ్, వీడియోలు మాయం చేయిస్తారు. మోహన్ లాల్ టీమ్ ఎంతో రిస్క్ చేసి ఆధారాలు సంపాదిస్తారు. మోహన్ లాల్ కోర్టులో చెప్పిన డైలాగ్ 'నేరం చేసిన వాడికి శిక్ష పడకుండా ఉంటే చూపు లేనటువంటి ఈ అమ్మాయి శక్తినంతా కూడదీసుకుని, చేతులనే కళ్ళు చేసి నేరస్తున్ని Sculptor ద్వారా ప్రపంచముందు నిలబెట్టడానికి, తన మనోధైర్యాన్ని, పోరాటతత్వాన్ని అవమానపరిచినట్టవుతుంది' లాంటి మాటలు ఆలోచించేలా చేస్తాయి. సినిమాలో ఎక్కువ భాగం కోర్టు అవరణలో, ముగ్గురు లాయర్లు సిద్ధిఖ్, ప్రియమణి, మోహన్ లాల్ అయిన అనస్వర రాజన్ (సారా పాత్ర) నటన చిత్రానికి ప్లస్ పాయింట్. సాక్ష్యాధారాలతో, సెక్షన్లతో వాదప్రతివాదనలతో రసవత్తర పోటీ నడుమ తీసిన చిత్రం ఇది.

మార్పు చాలా అవసరం

సినిమా పాయింట్‌లో చివరికి న్యాయమే గెలిచిందనే అంశంపై కన్నా ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని పోరాడినా, న్యాయమే అన్యాయమవడానికి ఎన్ని రకాల కారణాలు చూపెట్టవచ్చో వెతికిపట్టి దర్శకుడు జీతూ జోసెఫ్ (దృశ్యం చిత్రం ద్వారా మనకు సుపరిచితుడు) ఇతను దర్శకత్వం వహించిన మమ్మీ అండ్ మీ చిత్రం మలయాళ సినీ చరిత్రలో అత్యంత విజయవంతమైన నిలిచింది. నెరును నిర్మించినతీరు ప్రశంసించదగ్గది. కచ్చితంగా సమాజంలో ఇంకా మార్పు రావలసిన అవసరం ఉన్న విషయంపై స్పష్టత ఇస్తూ తీసిన చిత్రం. చిత్ర యూనిట్ అంతా ఎవరి పరిధిలో వారు అద్భుతంగా మనసులు గెలిచారనే చెప్పాలి. ఆడపిల్లలకు స్ఫూర్తిని, చైతన్యాన్ని కలిగించే గొప్పనైన చిత్రం.

- మహేష్ బోగిని, 8985202723
హైదరాబాద్ విశ్వవిద్యాలయం

ప్రభుత్వ ఉద్యోగం వస్తే కాలు మీద కాలేసుకొని బతకొచ్చనేది చాలా మంది భావన. అందుకే యువత సర్కారీ కొలువు కోసం విపరీతంగా శ్రమిస్తుంటారు. ఉద్యోగం పొందినవారిలో కొందరు సక్రమంగా చేసుకుంటే.. మరికొందరు అడ్డదారుల్లో లంచాలకు అలవాటు పడి అక్రమంగా సంపాదిస్తుంటారు. అలా లెక్కకు మించి అక్రమార్జనతో దొరికిపోయిన ప్రభుత్వ ఆఫీసర్లు ఎంతో మంది ఉన్నారు. ఆదాయానికి వందల రెట్లు అధికంగా ఆస్తులు సంపాదించిన తీరు చూసి మనం విస్తుపోయాం. కానీ అదే ప్రభుత్వ ఉద్యోగం కోసం తన సొంత ఆస్తులను త్యాగం చేసిన వారి గురించి ఇప్పటి వరకు ఎవ్వరూ విని వుండరు. కానీ తమిళనాడులో ఓ మహిళా ప్రభుత్వ అధికారిణి తన కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని ఓ మంచి పని కోసం ప్రభుత్వానికి ఇచ్చేసి ఆదర్శంగా నిలిచారు. ఇంతకీ ఆమె దేనికోసం ఆ స్థలాన్ని ఇచ్చిందో చూద్దాం..

బిడ్డ ఆశకు జీవం పోసింది

ఆమె పేరు **అయి అమ్మాళ్ అలియాస్ పూర్ణమ్.** ఉండేది తమిళనాడులోని మధురై జిల్లాలో. ఒకరోజు ఉన్నట్టుండి జిల్లా విద్యాశాఖాధికారి ఆఫీసుకెళ్లారు. సంచిలో నుంచి నాలుగు కాగితాలు తీసి టేబుల్‌పై పెట్టారు. ఆ డాక్యుమెంట్స్ చూసిన వెంటనే ఆయన కళ్లల్లో నీటిచారలు. తన ఎకరంన్నర స్థలం.. సుమారు రూ.7 కోట్ల విలువ చేస్తుంది. ఆ స్థలాన్నే గవర్నమెంట్ స్కూల్‌కి ఇచ్చేశారు అమ్మాళ్. పంచాయతీ స్కూల్‌ను హైస్కూల్‌గా మార్చమని కోరారు. సక్రమంగానో.. అక్రమంగానో ఆస్తులు కూడ బెట్టుకోవడం తప్ప మరో ఉద్దేశం లేని మనిషులకు లేని రోజుల్లో రూ.7 కోట్ల భూమిని ఊరి పిల్లల చదువు కోసం ఇచ్చేశారు.

కూతురిపై ప్రేమతో...

కూతురు డిగ్రీ చదువుకుంటూ పేదల కోసం పోరాడుతుండేవారు. మురికివాడల్లో పిల్లలకు చదువు చెప్పేది. చదువు మాత్రమే బడుగుల జీవితాలను మారుస్తుందని ఆ బిడ్డ తల్లికి ఎప్పుడూ చెబుతుండేది. అలాంటి బిడ్డ చిన్న వయసులోనే కాలం చేసింది. కూతురు చనిపోయినా ఆమె ఆశయానికి జీవం పోసింది అమ్మాళ్. ఎప్పుడో పుట్టింటోళ్లు పెండ్లి కానుకగా ఇచ్చిన స్థలాన్ని పాఠశాల భవనం కోసం ప్రభుత్వానికి ఇచ్చేసింది. కెనరా బ్యాంక్‌లో క్లర్క్‌గా పని చేస్తున్న ఆమెకు నోట్ల కట్టలు చూడటం కొత్త కాదు. అయినా రూ.7 కోట్ల విలువైన భూమిపై ఆమెకు ఎలాంటి ఆశాలేదు. పేద పిల్లల చదువుల్లో తన బిడ్డను చూసుకోవాలనుకుంది ఆ తల్లి. ఇంతటి గొప్ప పని చేసినందకు రిపబ్లిక్ డే సందర్భంగా తమిళనాడు సీఎం స్టాలిన్.. ఆమె నిలువెత్తు సేవకు సెల్యూట్ చేశారు. ఆమెది ఎంత పెద్ద మనసో ఆ మోవుపై చెరగని చిరునవ్వు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఇప్పుడు ఆమె గొప్ప మనసు గురించి సోషల్ మీడియా వేదికగా ఎంతో మంది కామెంట్లు పెడుతున్నారు.





సహజ సిద్ధంగా...

- కొబ్బరినూనె, నిమ్మరసం సమపాళ్లలో కలిపి మాడుకు పట్టించాలి. 15 నిమిషాల తర్వాత తలను రసాయనాలు తక్కువగా ఉన్న షాంపూతో శుభ్రం చేసుకోవాలి. ఇది చుండ్రును తొలగించటమే కాక జుట్టు సహజంగా నిగనిగలాడేలా చేస్తుంది.
- పెరుగులో లాక్టిక్ యాసిడ్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. తాజా పెరుగును తలకు పట్టించండి. అది కురులకు రక్షణ కవచంలా సాయపడుతుంది. దీంట్లో కొద్దిగా మిరియాల పొడిని కలిపితే యాంటీ ఫంగల్‌గా పనిచేస్తుంది. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. జుట్టుకు కావాల్సిన తేమ అందుతుంది.
- తాజా వేపాకులకు, నానబెట్టిన మెంతులు కలిపి మెత్తగా పేస్టు చేసుకొని తలకు పట్టించాలి. వీటిల్లోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు శిరోజాలు రాలడం, చిట్లడం వంటి సమస్యలను కూడా తగ్గిస్తాయి. లేకపోతే కొన్ని ఆకులను నీళ్లలో వేసి కాచి చల్లారిన తర్వాత వాటితో తలను కడిగినా చుండ్రు నుంచి పరిష్కారం లభిస్తుంది.
- కలబంద ఎన్నో చర్మ సమస్యలతో పాటు దద్దుర్లు వంటి వాటినీ తగ్గిస్తుంది. కలబంద గుజ్జును తలకు రాసుకోండి. అర్ధగంట తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేస్తే సరి. మాడుకు చల్లదనాన్నివ్వడమే కాదు చుండ్రును తొలగించి, కురులను మెరిసేలా చేస్తుంది.

మణిపూర్‌లో మళ్లీ హింస

ఇంఫాల్ : జాతి ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతూనే ఉంది. తాజాగా ఖమెన్‌లోక్ ప్రాంతంలో జరిగిన ఘటనలో కుకీ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. అనేక ఇళ్లు, చర్చిలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గ్రామానికి రక్షణగా ఉన్న ఇద్దరు వ్యక్తులపై అస్సాం రైఫిల్స్‌కు చెందిన వారు కాల్పులు జరిపారని గిరిజన సంస్థ ఐటీఎల్ఎఫ్ తెలిపింది. అస్సాం రైఫిల్స్ కేంద్ర ప్రభుత్వానికి చెందిన పారామిలటరీ దళం. ఖమెన్‌లోక్ ప్రాంతం అత్యంత సమస్యాత్మకమైనది. ఇంఫాల్ లేదా సైకుల్ మీదుగా ఈ ప్రాంతానికి వెళ్లవచ్చు. గత నెలలో 'ది వైర్' పోర్టల్ ప్రతినిధులు ఆ ప్రాంతాన్ని సందర్శించేందుకు ప్రయత్నించగా కేంద్ర, రాష్ట్ర బలగాలు నిలువరించాయి. ఖమెన్‌లోక్‌లో అనేక చర్చిలు ఉన్నాయి. అవన్నీ మంటల్లో తగలబడుతుంటే కొందరు పైశాచిక ఆనందం పొందుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. మైతీ తెగకు చెందిన అరమ్‌బాయ్ తెంగాల్ గ్రూపు ఈ ప్రాంతంలోని అనేక గ్రామాలను తగలబెట్టిందని కుకీలు ఆరోపించారు. ఈ గ్రూపుకు చెందిన వ్యక్తులు సైకుల్‌లోని సెనమ్ కోమ్ ప్రాంతంపై దాడి చేశారని, గ్రామ వాలంటీర్లపై కాల్పులకు తెగబడ్డారని, రెండు గంటల పాటు కాల్పులు కొనసాగాయని కొందరు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా అరమ్‌బాయ్ తెంగాల్ సభ్యులు మణిపూర్ పీసీసీ అధ్యక్షుడిపై దాడి చేశారంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఓ లేఖ రాశారు. కేంద్ర బలగాలు, భద్రతా దళాలు, ఇంటెలిజెన్స్ సిబ్బంది ఉన్నప్పటికీ ఈ దాడి జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకూ దీనిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇదిలావుండగా సరిహద్దు పట్టణమైన మోరెహ్‌లో కుకీ తెగకు చెందిన వారు పెద్ద సంఖ్యలో ధర్నా చేశారు. తమ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న హింసాకాండలో 300కు పైగా చర్చిలు దగ్ధమయ్యాయి. 200 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదైనప్పటికీ చాలా వాటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

బీహార్‌లోకి రాహుల్ యాత్ర

కిషన్‌గంజ్ : కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర సోమవారం బీహార్‌లోకి ప్రవేశించింది. ఉదయం 8 గంటలకు పశ్చిమబెంగాల్‌లోని సోనాపూర్ నుంచి ప్రారంభమైన యాత్ర ఉదయం 11 గంటలకు బీహార్ సరిహద్దులోని కిషన్‌గంజ్ చేరుకుంది. ఈ సందర్భంగా కిషన్‌గంజ్ జిల్లాల్లో జరిగిన ర్యాలీల్లో రాహుల్ మాట్లాడుతూ బీజేపీ, ప్రధాని మోడీపై విమర్శలు ఎక్కుపెట్టారు. అయితే నితీష్‌కుమార్ ఇండియా వేదిక నుంచి బయటకు వెళ్లడంపై రాహుల్ స్పందించలేదు. మోడీ ప్రభుత్వానిది 'విద్వేష భావజాలం' అయితే, తమది ప్రేమ అనే భావజాలం అని అన్నారు. కొంత మంది ఎంపిక చేసిన బిలియనర్లకు దేశంలో ప్రజలందరీ డబ్బును మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్రంలో 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే వారిలో ముగ్గురు మాత్రమే ఓబీసీలని అన్నారు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న ఓబీసీలకు ఉద్యోగ, విద్యా అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన అనేది దేశానికి ఎక్స్‌రే లాంటదని, అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన నిర్వహిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ఈ దేశంలో పేదలు అన్యాయానికి గురవుతున్నారని, వారికోసమే ఈ యాత్ర అని రాహుల్ చెప్పారు. బీహార్‌లోని తూపమారి గ్రామం వద్ద యాత్రకు మధ్యాహ్న భోజన విరామాన్ని ప్రకటించారు. సాయంత్రం 4:30 గంటలకు మళ్లీ యాత్ర కొనసాగింది. కాగా, మంగళవారం బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ ర్యాలీని నిర్వహించనుంది. ఈ ర్యాలీలో మహాకూటమికి చెందిన నాయకులు హాజరుకానున్నారు.

రేపటి నుంచి బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజి తరువాయి)

9 వరకూ జరగనున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం ప్రసంగించనున్నారు. ఆ తరువాత ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపే తీర్మానంపై చర్చ ఉంటుంది. అలాగే మధ్యంతర బడ్జెట్‌పై కూడా చర్చించనున్నారు. పార్లమెంట్ సమావేశాలు కేవలం పది రోజులే కావడంతో, ఈ స్వల్ప కాలంలో ఏయే అంశాలు లేవనెత్తాలనే అంశంపై ప్రతిపక్షాలు చర్చిస్తున్నాయి. 17వ లోక్‌సభ గడువు జూన్ 16న ముగియనున్న విషయం తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల ముందు పార్లమెంట్ సమావేశం కావడం ఇదే చివరిసారి.

అటవీ, రెవెన్యూ భూసమస్యలు కొలిక్కి వచ్చేనా?

(మొదటిపేజి తరువాయి)

నిపుణులు అంటున్నారు. రాష్ట్రంలో అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఎన్ని ఎకరాల భూమి వివాదంలో ఉందనే సమాచారం రెవెన్యూశాఖ వద్ద గాని, ఇతర ప్రభుత్వ శాఖ వద్దగాని లేదు. స్వచ్ఛంద సంస్థలు, ఇతర భూ నిపుణుల అంచనా ప్రకారం తెలంగాణలో దాదాపు 2 లక్షల ఎకరాలు ఈ రెండు శాఖల మధ్య వివాదంలో ఉన్నాయి. చాలా వరకు అసైన్మెంట్ భూముల్లోనే ఈ వివాదం ఎక్కువగా ఉంది. ఎమ్మెల్యేల అధ్యక్షతన అప్పుడున్న అసైన్మెంట్ కమిటీలు మూడు దఫాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు స్థానిక పరిస్థితులను బట్టి 20 గుంటల నుంచి 2 ఎకరాల వరకు భూమిని పంపిణీ చేశారు. వాటికి లావోణీ పట్టాలు ఇచ్చిన రెవెన్యూశాఖ అధికారికంగా హద్దులు చూపించలేదు. లావోణీ పట్టాలు పొందిన వారికి స్థానిక పట్వారీలు ఇదే నీ సరిహద్దు అంటూ ఖాళీ ఉన్న స్థలాలను చూపించారు. భూమిని సాగు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. సదరు భూమి అటవీ శాఖకు చెందినది అంటూ చాలా గ్రామాల్లో నిరుపేదలు, చిన్న సన్నకారు రైతులను బెదిరించి, కేసులు పెట్టి బలవంతగా కందకాలు తవ్వడం, కంచెలు వేయడం లాంటి చర్యలు చేపట్టారు. తమకు రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టా ఉందంటూ లబ్ధి దారులు ఎమ్మార్వో, ఆర్డీవోలకు ఫిర్యాదు చేశారు. దాంతో కొన్ని ప్రాంతాల్లో అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. ఆ సర్వేలో ఇరు శాఖల మధ్య సయోధ్య కుదరక పోవడంతో 30 ఏండ్లుగా సమస్య కొలిక్కి రాలేదు.


అటవీ భూముల గుర్తింపులో ఏక పక్షం

రాష్ట్రంలో 1930కి ముందు నిజాం హయంలో సమగ్ర భూసర్వే చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సర్వే జరగలేదు. ఆ తర్వాత పలుమార్లు సర్వే కోసం సర్కార్ విఫలయత్నం చేసింది. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 95 శాతానికి పైగా భూములకు టిపనీ ఉంది. అయితే చాలా భూములు ఎందుకు వివాదంగా మారాయనేది చర్చనియాంశంగా మారింది. అటవీ శాఖ అధికారుల తీరుతోనే వివాదాలు ఎక్కువయ్యాయని విమర్శలు ఉన్నాయి. అటవీ భూములు నిర్ధారించేందుకు చాలా ప్రాంతాల్లో సరైన హద్దులు లేవు. దాంతో రిజర్వు ఫారెస్టు హద్దులు గుర్తించడం కష్టంగా మారింది. అటవీ అధికారుల సర్వే మెకానిజం ప్రకారం ఏక పక్షంగా గుర్తించారు. అయితే రెవెన్యూశాఖ ఇవేమి పట్టించుకోకుండా పట్టాలు పంపిణీ చేయడంతోనే సమస్యలు ఎక్కువగా ఉత్పన్నమయ్యాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

మధ్యంతర నివేధిక మరింత ఆలస్యం

ధరణి కమిటీ ఇప్పటి వరకు ఐదు సార్లు సమావేశాలు నిర్వహించింది. అందులో తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన సమస్యలను రెండు భాగాలుగా విభజించింది. చిన్న సమస్యలను తహసిల్దార్, ఆర్డీవో స్థాయి అధికారులకు, రెండవ స్థాయిలో కలెక్టర్లకు ఈ బాధ్యతలను అప్పగిస్తే కొంతవరకు తగ్గుతాయని కమిటీ ప్రాథమికంగా గుర్తించింది. వీటి పరిష్కారానికి ఈ నెలాఖరులోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని భావించినప్పటికీ ఇప్పట్లో అది సాధ్యం కాదని తెలుస్తోంది. వీటికి తోడు కమిటీ సభ్యుల మధ్య సమన్వయం లేక పోవడం కూడా ఆలస్యానికి కారణమని భావిస్తున్నారు. కమిటీ పనితీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వం సైతం అసంతృప్తిగా ఉందని సమాచారం.

సమగ్ర భూసర్వేనే సమస్యకు పరిష్కారం



సమగ్ర భూసర్వే జరిపితే తప్ప రాష్ట్రంలో భూముల సమస్యకు పరిష్కారం లభించదు. ఎందుకంటే భూమి హద్దులు, గుర్తించకుండా ధరణిలో ఎన్ని మార్పులు చేసినా ప్రయోజనం ఉండదు. ఒక వైపు భూ సర్వే చేస్తూనే ఇతర సమస్యలపై దృష్టి పెట్టాలి. అసైన్మెంట్ ల్యాండ్‌కు సంబంధించి మోఖమీద భూమి ఉండి పట్టాలు లేని వారికి, పట్టాలు ఉండి మోఖ మీద భూమి లేని వారికి సమగ్ర సర్వే జరిపి భూములు కేటాయించాలి. ఆ తర్వాత మిగులు భూమి ఉంటే ఇతర పేదలకు పంచాలి.

సాదిక్ అలీ, హైకోర్టు న్యాయవాది, భూ నిపుణులు

ప్రమాణ స్వీకారం కోసం ఎమ్మెల్సీల ఎదురు చూపు

(మొదటిపేజి తరువాయి)

చూసినా చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాకపోవడం వివాదంగా మారింది. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ట్రోల్ చేసింది. సీఎం కేసీఆర్ ఒత్తిడితోనే మండలి చైర్మెన్ రాలేదని విమర్శలు గుప్పించింది. అయితే ఈ ఆరోపణలను గుత్తా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. కోదండ రామ్, అలీఖాన్ ఇద్దరూ తనకు కనీసం సమాచారం ఇవ్వకుండా మండలికి వచ్చారని తెలిపారు. తాను ఈ నెల 25 నుంచి గొంతు నొప్పితో బాధపడుతున్నానని తెలిపారు. గవర్నర్ ఎట్‌హోం కార్యక్రమంతో పాటు 27,28, 29 తేదీల్లో ముంబాయిలో జరిగిన అల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌కు కూడా వెళ్ళలేదని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సంధ్బంగా మండలిలో మహేష్ కుమార్ గౌడ్ కలిసి ప్రమాణ స్వీకారోత్సవానికి సమయం ఇవ్వాలని అడగగా, ఈ నెల 31న సాయంత్రం 3.30 గంటలకు సమయం ఇచ్చానని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అదే రోజు వస్తే అందరితో ప్రమాణ స్వీకారం చేయిస్తానని తెలిపారు. శాసన మండలి చైర్మెన్‌గా పక్షపాతం లేకుండా వ్యవహరిస్తున్నాననీ, మీడియా ప్రతినిధులు తొందరపడి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు.

ప్రక్షాళనలో భాగంగా నూతన కమిటీలు

(మొదటిపేజి తరువాయి)

ద్వారా సోషల్ మీడియా టీమ్‌లను బలోపేతం చేయాలని కేసీఆర్ ఆదేశించారు. ఇందుకోసం ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. రెండు మూడు జిల్లాల్లో సమావేశాలను సైతం నిర్వహించారు. దీంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు స్పందించేందుకు వీలుగా మీడియా కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై కార్యకర్తలు, నాయకులకు శిక్షణనిచ్చేందుకు వీలుగా 'రీసెర్చ్ వింగ్స్'ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా నిపుణులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు వీలుగా పార్టీలోని ఉన్నత విద్యావంతులు, మేధావులు, విశ్లేషకులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యులతో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటన్నింటిపై లోతైన అధ్యయనం, పరిశీలన అనంతరం, ఆయా కమిటీలు, టీమ్‌లను, బాధ్యులను అధికారికంగా ప్రకటిస్తారని తెలంగాణ భవన్ వర్గాలు తెలిపాయి.

రావులకు తెలంగాణ భవన్ బాధ్యతలు...

మరోవైపు పార్టీ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్ బాధ్యతలను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డికి అప్పగించారు. ఆయనకు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సీనియర్ నేతలు బాలమల్లు, మారెడ్డి శ్రీనివాసరెడ్డి తోడ్పాటునందిస్తారు. టీడీపీలో సీనియర్ నేతగా ఉండి, ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించిన రావుల... ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్వహణలో సుదీర్ఘకాలం క్రియాశీలక పాత్ర పోషించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. తెలంగాణ భవన్‌ను కూడా ఎన్టీఆర్ ట్రస్టు భవన్ తరహాలోనే నడపాలని భావిస్తున్న గులాబీ బాస్... రావులకు ఉన్న అనుభవాన్ని ఆ మేరకు ఉపయోగించుకోవాలని భావించారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు తెలంగాణ భవన్ బాధ్యతలను అప్పగించినట్టు తెలిసింది. ఇప్పటి వరకూ ఆ బాధ్యతల్లో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి ఉన్న సంగతి విదితమే. దీంతోపాటు తెలంగాణ భవన్‌లో టీ-న్యూస్‌ను నిర్వహించటాన్ని తప్పుబడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆ ఛానల్ యాజమాన్యానికి నోటీసులిచ్చింది. ఈ క్రమంలో ఆ ఛానల్‌ను పూర్తిగా ఖాళీ చేయించి, మొత్తం భవనాన్ని పార్టీ కార్యకలాపాలకే వినియోగించుకోవాలని కేసీఆర్ నిర్ణయించినట్టు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలు

(మొదటిపేజి తరువాయి)

వరకు పోలింగ్ జరగనున్నది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. అనంతరం ఫలితాలు ప్రకటిస్తారు. కాగా ఏప్రిల్ మొదటి వారంలో 56 మంది సభ్యుల పదవీ కాలం పూర్తికానుంది. ఇందులో తెలంగాణ నుంచి మూడు స్థానాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు స్థానాలు ఖాళీకాబోతున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి పది మంది పదవీ విరమణ చేయనున్నారు. బీహార్, మహారాష్ట్రాల్లో ఆరు స్థానాల చొప్పున, పశ్చిమ బెంగాల్‌లో ఐదు, గుజరాత్, కర్నాటక రాష్ట్రాల్లో నాలుగు స్థానాల చొప్పున, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాల్లో మూడేసి చొప్పున, హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరఖండ్ రాష్ట్రాల్లో ఒక్కో స్థానం ఖాళీ కానుంది.

తెలంగాణ నుంచి వీళ్లే

(మొదటిపేజి తరువాయి)

మూడు స్థానాలు బీఆర్ఎస్‌కు చెందినవి. అసెంబ్లీలో ప్రస్తుత సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు రెండు, బీఆర్ఎస్‌కు ఒక స్థానం లభించే అవకాశముంది. పదేండ్ల తర్వాత తొలిసారి తెలంగాణ కాంగ్రెస్ నుంచి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వీళ్లే...

(మొదటిపేజి తరువాయి)

జరిగితే తొలిసారి రాజ్యసభలో టీడీపీ సభ్యుడు లేకుండా పోయే పరిస్థితి ఉంది.

విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ఉద్వాసన

(మొదటిపేజి తరువాయి)

నాలుగు నెలలుగా డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. ఒక్క గంప గోపాల్ మాత్రమే రెండు సంవత్సరాల ఐదు నెలలుగా పదవిలో ఉన్నారనీ, ఇతన్ని గత సర్కార్ 23 జులై 2021లో డైరెక్టర్‌గా నియమించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించబడిన డైరెక్టర్లను తొలగిస్తూ జారీ చేసిన ఈ ఉత్తర్వు వెంటనే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. కొత్త డైరెక్టర్ల నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇరు సంస్థలు వారి స్థానాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. కొత్త వారి ఎంపిక కోసం ప్రభుత్వ నిబంధనలకు అనుగునంగా నోటిఫికేషన్ జారీ చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

అందరి సహకారంతోనే : డీఎస్ చౌహాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యూహాత్మక ప్రణాళికలను అమలు చేయడం ద్వారా ముందెన్నడూలేని విధంగా మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సేకరిస్తున్నట్టు పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎంఆర్ విషయంలో తీసుకున్న చర్యలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలతో, ఏండ్ల తరబడి బియ్యం అప్పగింతలో మిల్లర్లు చేస్తున్న జాప్యాన్ని నివారించడానికి చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. దీంతో సీఎంఆర్ రికార్డుస్థాయిలో సేకరించినట్టు పేర్కొన్నారు. అధికారులందరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎందుకు సరిగ్గా ఆలోచించలేకపోయారు?

- మీరే చెప్పాలి :మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనకు ఓటు వేయని 80 వేల మంది (సంగారెడ్డి నియోజకవర్గం) ఓటర్లు పునరాలోచించుకోవాలని సంగారెడ్డి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన టి.జగ్గారెడ్డి కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను సంగారెడ్డి నియోజకవర్గం అభివద్ధికి, అక్కడి ప్రజల సంక్షేమం, సంతోషం కోసం ఎంతో చేశానని గుర్తుచేశారు. 70 వేల మంది ఓటర్లు నిరంతరం తనకు ఓటు వేస్తున్నారనీ, మిగిలిన వారు ఎందుకు సరిగ్గా ఆలోచించలేకపోయారో...? అని ప్రశ్నించారు. తనకు ఓటు వేసిన 70 వేల మందికి జవాబుదారీగా ఉంటాననీ, అలా అని ఎవరిపైనా తనకు కోపం లేదని స్పష్టం చేశారు.

రివర్స్ స్వీప్ పంచ్

- స్పిన్‌కు స్వీప్‌తో ఎదురుదాడి
- కంగుతిన్న టీమ్ ఇండియా

నిరాశపరిచిన రోహిత్ కెప్టెన్సీ

జనవరి 28, ఆదివారం, 2024. టెస్టు క్రికెట్‌కు ఇది ప్రత్యేకం!. కంచుకోట గబ్బాలో కరీబియన్లతో ఆసీస్ టెస్టు సవాల్ ఎదుర్కొగా.. పెట్టనికోట ఉప్పల్‌లో భారత్ ఇంగ్లాండ్‌ను ఎదుర్కొంది. అటు ఆస్ట్రేలియా, ఇటు టీమ్ ఇండియా హాట్ ఫేవరేట్‌గా టెస్టు సమరాన్ని షురూ చేశాయి. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం సాధించి గెలుపు బాటలు వేయగా.. ఆసీస్ ఏకంగా తొలి ఇన్నింగ్స్ లోటుతో డిక్లరేషన్ ఇచ్చింది. గెలుపు ధీమాతో దర్జా ప్రదర్శించిన భారత్, ఆసీస్‌కు గట్టి గుణపాఠం తప్పలేదు. ఛేదనలో భారత్ 28 పరుగుల తేడాతో, ఆస్ట్రేలియా 8 పరుగుల తేడాతో పరాజయం పాలయ్యాయి. రెండు చోట్ల ఆతిథ్య జట్లు, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనలిస్ట్‌లకు భంగపాటు ఎదురైంది. కానీ టెస్టు క్రికెట్‌ను మరింత ఆసక్తికరం, ఉత్కంఠభరితం చేసిన ఈ రెండు మ్యాచులు ఎప్పటికీ ప్రత్యేకమే!.

సొంతగడ్డపై గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన టీమ్ ఇండియాకు హైదరాబాద్ టెస్టులో ఓటమి ఊహించనది. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, స్పిన్ మాస్టర్లుగా అశ్విన్, జడేజా వైఫల్యం తొలి టెస్టులో ఓటమికి ప్రధాన కారణం!.


తొలి టెస్టులో రివర్స్ స్వీప్ ఆడుతున్న ఒలీ పోప్

నవతెలంగాణ-హైదరాబాద్ :

ఊహించని ఫలితం

ఎంతటి స్పిన్ పిచ్ అయినా, తొలి రోజు ఆటలోనే మాయ మొదలవటం అరుదు. ఉప్పల్ పిచ్ మరీ స్పిన్ స్వర్గధామం కాదు. స్పిన్నర్లకు ఎక్కువ మొగ్గు లభించినా.. పేసర్లకు అవకాశం ఉంటుంది. అటువంటిది, హైదరాబాద్ టెస్టు తొలి రోజు ఆటలో ఇంగ్లాండ్ 64.3 ఓవర్లలోనే కుప్పకూలింది. బజ్‌బాల్ ఆటతీరుతో ఇంగ్లాండ్ వికెట్లు కోల్పోయినా, భారత స్పిన్నర్ల మాయజాలం ఏదైనా ఇంగ్లాండ్ కథ రెండు సెషన్లలో ముగిసింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 50 ఓవర్లకు మించి ఆడుతుందని ఎవరూ అంచనా వేయలేదు. 36.5 ఓవర్లలోనే ఇంగ్లాండ్ ఐదు వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్ లోటు ఇంకా ఉండగానే.. బెన్ స్టోక్స్, జానీ బెయిర్‌స్టో, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జో రూట్ పెవిలియన్‌కు చేరారు. ఈ దశ నుంచి ఇంగ్లాండ్ కోలుకుని భారత్‌కు సవాల్ విసరటమే గొప్ప అనుకుంటే.. ఏకంగా సంచలన టెస్టు విజయమే సాధించింది. అసమాన పోరాట పటిమ చూపించిన ఇంగ్లాండ్ గెలుపు ఘనత ఆస్వాదించాల్సిందే. బెన్ స్టోక్స్ సేనకు అభినందనలు దక్కాల్సిందే. కానీ ఇందులో టీమ్ ఇండియా వైఫల్యమే ఎక్కువ కనిపిస్తుంది. ఒలీ పోప్ కండ్లముందు పరుగుల వరద పారిస్తుంటే.. నాయకుడిగా రోహిత్ శర్మ ప్రేక్షక పాత్ర వహించాడు.

ముంచిన స్వీప్! :

స్పిన్‌ను ఎదుర్కొవటంలో ఒక్కో ఆటగాడికి ఓ శైలి ఉంటుంది. టర్న్ అవుతున్న బంతిని స్ట్రయిట్ బ్యాట్‌తో ఆడటమా? బ్యాట్‌ను అడ్డంగా ఊపి ఎదుర్కొవటం మేలా? అనే చర్చ ఎప్పటికీ సజీవమే. ప్రధానంగా విదేశీ బ్యాటర్లు ఉపఖండ పిచ్‌లపై స్పిన్నర్లను స్వీప్ షాట్‌తో ఎదుర్కొనేందుకు ఇష్టపడతారు. హైదరాబాద్ టెస్టులో ఇంగ్లాండ్ అదే చేసింది. ఒలీ పోప్ 196 పరుగుల ఇన్నింగ్స్‌లో స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లే ప్రత్యేకం. భారత స్పిన్ త్రయం అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లు 50కి పైగా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడారు. ఇందులో 14 బౌండరీలు సైతం ఉన్నాయి. ఈ షాట్లతో ఇంగ్లాండ్ 72 పరుగులు పిండుకుంది. భారత స్పిన్నర్లపై ఎదురుదాడికి ఇంగ్లాండ్ బ్యాటర్లు, ప్రత్యేకించి ఒలీ పోప్ స్వీప్, రివర్స్ స్వీప్ షాట్‌ను ఎంచుకున్నాడు. కానీ స్వీప్ షాట్ ఆడకుండా రోహిత్ శర్మ ఫీల్డింగ్ మొహరింపులు చేయలేదు. బజ్ బాల్ వ్యూహంలో పడి బౌండరీ లైన్ దగ్గర ఫీల్డర్లను నుంచి రోహిత్ శర్మ రక్షణాత్మకంగా వ్యవహరించాడు. ఎదురుదాడి ఫీల్డింగ్‌కు సిద్ధపడలేదు. ఒలీ పోప్ ఇన్నింగ్స్ అసాంతం కవర్స్, లాంగ్ ఆన్ ఫీల్డర్లను ఉంచాడు. కానీ స్వీప్ షాట్లకు విరుగుడుగా ఎటాకింగ్ ఫీల్డింగ్ ఏర్పాటు చేయలేదు. బంతి బౌండరీలకు తరలిపోతుంటే చూస్తుండిపోయాడు . సహజసిద్ధంగా రోహిత్‌శర్మ ఎటాకింగ్ శైలి ఇష్టపడతాడు. కానీ హైదరాబాద్ టెస్టులో రోహిత్ శర్మ ఎందుకు రక్షణాత్మక శైలి వ్యూహం అనుసరించాడో తెలియదు.

> మూడేండ్ల కిందట భారత పర్యటన నిరాశపరిచింది. అందుకే ఈ సిరీస్ కోసం నా టెక్నిక్‌లో మార్పులు చేసుకున్నాను. ప్రపంచ శ్రేణి స్పిన్నర్లను ఎదుర్కొన్నప్పుడు ప్రతి బంతిని డిఫెన్స్ చేస్తే వికెట్ కోల్పోయే అవకాశాలు ఎక్కువ. అందుకే స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఎక్కువగా ఆడాను. బంతి ఎక్కడ పడుతుందో కచ్చితమైన అంచనా వేసినప్పుడు ఇది పని చేస్తుంది.
> - ఒలీ పోప్ 9

స్పిన్ వలలో మనమే

హైదరాబాద్ టెస్టులో టీమ్ ఇండియా వేసిన స్పిన్ ఉచ్చులో రోహిత్‌సేనే పడింది. ఒక పేసర్, ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగి ఇంగ్లాండ్ సాహసోపేత నిర్ణయం తీసుకుంది. కానీ తొలి ఇన్నింగ్స్ వైఫల్యం ఆ జట్టు బజ్‌బాల్ గేమ్‌ను తక్కువ అంచనా వేసేందుకు పని చేసింది. నిజానికి, అదే ఆ జట్టుకు పనికొచ్చింది. భారత స్టార్ స్పిన్నర్లు అశ్విన్, జడేజాలు తేలిపోయారు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్, జడేజా ద్వయం 63 ఓవర్లలో 257 పరుగులు సమర్పించింది. ఎకానమీ 4.07. తొలి ఇన్నింగ్స్‌లో 39 ఓవర్లలో 156 పరుగులు ఇచ్చింది. ఎకానమీ 4. ఓవరాల్‌గా మ్యాచ్‌లో ఈ జోడీ 413 పరుగులు ఇచ్చేసింది. అక్షర్ పటేల్ 107 పరుగులు ఇచ్చాడు. ముగ్గురు స్పిన్నర్లు కలిపి 520 పరుగులు సమర్పించారు. ఇక్కడే మ్యాచ్ టీమ్ ఇండియా చేజారింది. స్పిన్ పరిస్థితులు, సొంతగడ్డ అనుకూలత ఏవీ భారత్‌కు కలిసి రాలేదు.

231 పరుగుల స్వల్ప ఛేదన వైఫల్యానికి బ్యాటింగ్ లైనప్ బాధ్యత వహించగలదు. కానీ టెస్టులో విజయానికి కీలకం బౌలింగ్ దళమే. మనోళ్లు 20 వికెట్లు పడగొట్టినా.. అంతకముందు ధారాళంగా పరుగులు ఇచ్చారు.

నాల్గో రోజ్ స్పిన్ పిచ్‌పై 231 పరుగులు సైతం కష్టసాధ్యమే. రవీంద్ర జడేజా రనౌట్, అశ్విన్ స్టంపౌట్ కోరి తెచ్చుకున్నవే. ఉత్కంఠభరిత టెస్టు ఛేదనలో స్వీయ నియంత్రణ, క్రీజులో సహనం లోపిస్తే ఫలితాలు చేదుగానే ఉంటాయి. హైదరాబాద్ టెస్టు లోపాలను సరిదిద్దుకుంటేనే విశాఖ టెస్టులో లెక్క సమం చేసేందుకు భారత్‌కు మెరుగైన అవకాశాలు ఉండగలవు.



రాహుల్, జడేజా ఔట్

- గాయాలతో విశాఖ టెస్టుకు దూరం
- సర్ఫరాజ్, వాషింగ్టన్, సౌరభ్‌లకు పిలుపు

ముంబయి : ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో అనూహ్య పరాజయం చవిచూసిన టీమ్ ఇండియాకు విశాఖ టెస్టు ముంగిట గట్టి ఎదురు దెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టులకు దూరమవగా.. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, వికెట్ కీపర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ గాయాలతో రెండో టెస్టుకు అందుబాటులో ఉండటం లేదు. దేశవాళీ క్రికెట్ సంచలనం సర్ఫరాజ్ ఖాన్, లెఫ్టార్మ్ స్పిన్నర్ సౌరభ్ కుమార్, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లను బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ టెస్టు జట్టులోకి ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

గాయాల బెడద : భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు నాల్గో రోజు ఆటలో కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా గాయపడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో కీలక ఇన్నింగ్స్ నమోదు చేసిన కెఎల్ రాహుల్ కండరాల గాయంపై జట్టు ఫిజియోకు ఫిర్యాదు చేశాడు. రవీంద్ర జడేజా సైతం స్నాయువు కండరాల నొప్పితో బాధపడ్డాడు. దీంతో బీసీసీఐ వైద్య బృందం రాహుల్, జడేజా ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తుంది. రెండో టెస్టుకు విశ్రాంతి అవసరమని ప్రాథమికంగా భావించారు. ఇక, 290 ఫస్ట్‌క్లాస్ వికెట్లు కూల్చిన ఉత్తరప్రదేశ్ లెఫ్టార్మ్ స్పిన్నర్ సౌరభ్ కుమార్ టెస్టు జట్టుకు ఎంపికయ్యాడు. రంజీ ట్రోఫీలో వరుసగా భారీ శతకాలు నమోదు చేస్తున్న సర్ఫరాజ్ ఖాన్ తొలిసారి జట్టులోకి వచ్చాడు. భారత్-ఏ తరపున ఇంగ్లాండ్ లయన్స్‌పై నాలుగు అర్థ సెంచరీలు బాది ఫామ్‌లో ఉన్న వాషింగ్టన్ సుందర్ సైతం విశాఖ టెస్టు తుది జట్టు కూర్పుకు అందుబాటులో ఉండనున్నాడు.



విశాఖ టెస్టుకు భారత జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కె.ఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, జశ్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), అవేశ్ ఖాన్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరబ్ కుమార్.

బుమ్రాకు ఐసీసీ హెచ్చరిక

ఓ డీ మెరిట్ పాయింట్ జరిమాన



దుబాయ్ : భారత పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా జెంటిల్‌మెన్ గేమ్‌లో వివాదరహిత ఆటగాడు. ప్రత్యర్థి క్రికెటర్లతో తగాద పడటం అత్యంత అరుదు. అటువంటి ఘటన హైదరాబాద్ టెస్టులో చోటు చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఒలీ పోప్ రెండో ఇన్నింగ్స్‌లో అసమాన ఇన్నింగ్స్‌తో భారత బౌలర్లను విసిగించాడు. స్పిన్నర్లు, పేసర్ల ప్రణాళికలు ఏమీ పని చేయటం లేదు. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ 81వ ఓవర్లో ఒలీ పోప్ పరుగు తీస్తుండగా.. భారత స్టార్ ఉద్దేశపూర్వకంగా అతడికి అడ్డు నిలిచాడు. ఐసీసీ ఆటగాళ్ల నియామవళి ప్రకారం జశ్‌ప్రీత్ బుమ్రా సెవల్ 1 తప్పిదానికి పాల్పడ్డాడు. ఆర్టికల్ 2.12 ప్రకారం బుమ్రాను హెచ్చరించిన మ్యాచ్ రిఫరీ, ఓ డీ మెరిట్ పాయింట్‌ను సైతం ఇచ్చాడు. మ్యాచ్ రిఫరీ ముందు బుమ్రా తన తప్పిదాన్ని అంగీకరించటంతో ఈ అంశంలో తదుపరి సమీక్ష ఉండబోదు.

పృథ్వీ కుమార్‌కు సింగిల్స్ టైటిల్

ఆస్ట్రేలియన్ ఓపెన్ డెఫ్ చాంపియన్‌షిప్ విజేతగా భారత ఆటగాడు



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఈ ఏడాది భారత జోరు చూపించింది. రోహన్ బోపన్న పురుషుల డబుల్స్ చాంపియన్‌గా అవతరించి సరికొత్త చరిత్ర సృష్టించగా.. మరో భారత ఆటగాడు సైతం ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో టైటిల్ సొంతం చేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ డెఫ్ చాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ విజేతగా పృథ్వీ కుమార్ నిలిచాడు. పురుషుల డబుల్స్‌లో గ్లెన్ ఫ్లిండెల్‌తో కలిసి రన్నరప్‌గా నిలిచిన పృథ్వీ కుమార్.. సింగిల్స్‌లో చాంపియన్‌గా అవతరించాడు. సింగిల్స్ ఫైనల్లో హంగరీ ఆటగాడు గాబోర్ మాథెపై 6-1, 6-3తో పృథ్వీ కుమార్ వరుస సెట్లలో గెలుపొందాడు.

గత ఏడాది ఇక్కడ సింగిల్స్‌లో సెమీఫైనల్లో నిష్క్రమించిన పృథ్వీ కుమార్.. 2024లో టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. 'ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండు టైటిళ్లు సాధించటం గొప్పగా ఉంది. గత ఏడాది ఇక్కడ సెమీస్‌లో ఓడాను. భుజానికి గాయమైనా.. రెట్టించిన ప్రేరణతో ఆడాను' అని పృథ్వీ కుమార్ అన్నాడు.


గోపీచంద్

మహా శివరాత్రికి రిలీజ్

గోపీచంద్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. కన్నడ దర్శకుడు ఏ.హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో పోలీసు అవతార్‌లో ఫెరోషియస్‌గా కనిపించారు గోపీచంద్.
మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.
ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: రమణ వంక, ఎడిటర్: తమ్మిరాజు, ఆన్‌లైన్ ఎడిటర్: కిరణ్, డైలాగ్స్: అజ్జు మహంకాళి, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, వెంక, డాక్టర్ రవివర్మ.

నవ్వుతూ బయటికొస్తారు


అనిల్ పల్లాల

యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా 'హ్యాపీ ఎండింగ్'. అపూర్వ రావ్ హీరోయిన్. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్ కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత అనిల్ పల్లాల మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా యూత్ నచ్చేలా ఉంటూనే మెసేజ్ ఓరియెంటెడ్‌గా నిర్మించాం. ఈ కథలో పొటెన్షియాలిటీ ఉంది. 'వికీ డోనర్, ఓ మై గాడ్ 2' సినిమాల్లో మనం ఇబ్బంది అనుకునే అంశాన్ని ప్రధానంగా చూపించినా... కథలో అనేక ఎలిమెంట్స్ కీలకంగా ఉంటాయి. ఈ కథలోనూ అలాంటి లేయర్స్, ఎలిమెంట్స్ ఉంటాయి. ఈ మూవీ చూసిన తర్వాత ఒక ఆలోచనలో పడతారు. యష్, అపూర్వ ఇద్దరూ థియేటర్ నుంచి వచ్చిన నటులు. వీరి నటన ఆకట్టుకునేలా ఉంటుంది. సినిమా చూసి బయటకు వస్తున్నప్పుడు స్మైల్‌తో వస్తారు. మీ టైమ్ వృథా కాలేదని అనుకుంటారు. ఏషియన్ వాళ్ల ద్వారా మా మూవీని రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు.

నవచిత్రం

200 రోజుల్లో పుష్ప రూల్.. బిగిన్


అల్లు అర్జున్

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప ది రైజ్' సంచలన విజయం సాధించింది. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగానూ నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'పుష్ప-2 ద రూల్' చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఎప్పుడెప్పుడు ఈ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు చిత్ర యూనిట్ ఇటీవల ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించి అభిమానులకు, ప్రేక్షకులకు గుడ్ న్యూస్ అందించింది. అయితే మేకర్స్ సోమవారం మరో ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చారు. మరో రెండొందల రోజుల్లో పుష్ప రూల్ బిగిన్ కాబోతుందని, విడుదల తేదీని మరోసారి కన్‌ఫర్మ్ చేస్తూ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ లేటెస్ట్ రిలీజ్ అప్‌డేట్‌తో సినిమాపై అందరిలోనూ ఏర్పడిన అంచనాలకుమించి ఈ సినిమా ఉంటుందనే దీమాని మేకర్స్ వ్యక్తం చేశారు. రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం: సుకుమార్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: రామకృష్ణ - మోనిక నిగొత్రే, లిరిసిస్ట్: చంద్రబోస్, సీఈఓ: చెర్రీ.

పరిష్కారాలతో సీఎంని కలుస్తాం : దిల్‌రాజు



ఇటీవల పలువురు నిర్మాతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఇండస్ట్రీ గురించి చర్చించిన విషయాలు గురించి తెలియజేసేందుకు సోమవారం తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు మాట్లాడుతూ, 'సంక్రాంతి సినిమాల బరిలో నుంచి ఛాంబర్ కోరగానే 'ఈగల్' రిలీజ్ డేట్‌ని ఫిబ్రవరి 9కి మేకర్స్ మార్చుకున్నారు. అయితే అదే రోజు భైరవకోన తమ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. అనిల్ సుంకరతో, రాజేష్‌తో మాట్లాడితే వారు కూడా ఛాంబర్ వినతిని మన్నించి తమ డేట్‌ని ఫిబ్రవరి 16కి మార్చుకున్నారు. 9న 'యాత్ర 2' వాళ్ళు కూడా రిలీజ్ పెట్టుకున్నారు. పొలిటికల్ ఇష్యూస్ వల్ల డేట్ ముందే ఫిక్స్ చేసుకోవడం వల్ల వాళ్లు డేట్ చేంజ్ చేసుకోవడానికి ఒప్పుకోలేదు. అలాగే రజనీకాంత్ 'లాల్ సలాం' కూడా రిలీజ్ అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు పరిశ్రమ సమస్యలే కాదు పరిష్కారాలు కూడా మీరే తీసుకురండి, ప్రభుత్వాన్ని నుంచి ఏం సహాయం కావాలన్నా చేయడానికి మేము రెడీగా ఉన్నాము అని చెప్పారు. దీంతో ఉన్న సమస్యలన్నిటి మీద ఎల్లుండి ఈసీ మీటింగ్ పెట్టుకుని దాంట్లో సమస్యల పరిష్కారాలను తీసుకుని అతిత్వరలో సీఎంని కలుస్తాం' అని తెలిపారు.



మెప్పించే సైకలాజికల్ థ్రిల్లర్

గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ ఆన్'. మధుబాల, ఆదిత్య మీనన్ శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమా బిగ్ టికెట్‌ను నిర్మాత దిల్ రాజు, హీరోలు శ్రీకాంత్, ఆది సాయి కుమార్, అశ్విన్, తరుణ్ లాంచ్ చేసి సినిమా సక్సెస్ కావాలంటూ విష్ చేశారు. ఆస్ట్రేలియాలో జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్.. కర్టెన్ రైజర్ ఈవెంట్ ఆదివారం హైదరాబాదులో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గేమ్ ఆన్ చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ వేడుకలో భారత మహిళా మాజీ క్రికెట్ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, 'ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. గేమ్ థీమ్‌లో సాగుతూ యాక్షన్, రొమాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటాయి' అని చెప్పారు.

ఇక ప్రతి పెళ్ళిలోనూ వినిపిస్తుంది

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.
సోమవారం ఈ సినిమా నుంచి 'పన్నెండు గుంజల పందిర్ల కిందా..'లిరికల్ సాంగ్‌ను దర్శకుడు శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ పాట చూస్తుంటే తెలంగాణ మట్టివాసన కనిపిస్తోంది. సురేష్ బొబ్బిలి మ్యూజిక్, పెద్దింటి అశోక్ కుమార్ సాహిత్యం ఆకట్టుకున్నాయి. ఇక ప్రతి పెళ్లిలో ఈ పాట వినిపిస్తుందని అనుకుంటున్నా. నేను 'ఫిదా' సినిమాలో వచ్చిండే పాట రూపొందించినప్పుడు అదే ఆశించాను. తెలంగాణ యాసలో పాటలు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. చైతన్య రావ్ యాక్టింగ్ చాలా నేచురల్‌గా చేస్తున్నాడు. పాటలతో పాటు సినిమా కూడా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా' అని అన్నారు.



'ఈపాట మీ అందరికీ నచ్చుతుంది. ఈ ఏడాది 35 లక్షల పెళ్లిల్లు ఉన్నాయట. వాటిలో లక్షలాది పెళ్లిళ్లలో ఈ పాట మారు మోగుతుందని ఆశిస్తున్నా. పెళ్లి ప్రారంభం నుంచి అప్పగింతల వరకు అన్ని కార్యక్రమాలు ఈ పాటలో చక్కగా చిత్రీకరించారు' అని మామిడి హరికృష్ణ చెప్పారు. డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, 'ఈ మూవీలో ఈ పాట ప్రత్యేక ఆకర్షణ అవుతుంది. ఈ పాట విని అందరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని తెలిపారు.

ప్రేమికులు చూడాల్సిన సినిమా

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'ట్రూ లవర్'. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 9న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ మాట్లాడుతూ, 'లవర్స్ మధ్య ఉంటున్న మోడరన్ డే రిలేషన్స్ నేపథ్యంలో ఈ సినిమాను రూపొందించాను. నా లైఫ్‌లో నేను చూసిన అనేక ఇన్సిడెంట్స్ ఈ కథకు స్ఫూర్తినిచ్చాయి. సంఘర్షణ లేనిదే ప్రేమ రాదు. లవ్ అండ్ రిలేషన్ షిప్‌లో ఇద్దరి మధ్య పవర్ డైనమిక్స్ మారుతుంటాయి. ఒకరికి ఒకటి కావాలి, మరొకరికి ఇంకొకటి కావాలి. అక్కడే కాన్ ఫ్లిక్ట్ మొదలవుతుంది. మంచి ఎమోషనల్ డ్రైవ్‌గా సినిమా ఉంటుంది' అని అన్నారు.


మణికందన్, శ్రీ గౌరి ప్రియ

'మారుతి ఈ సినిమా ఫస్ట్ కాపీ చూసి నన్ను రమ్మని పిలిచాడు. ఈ సినిమా చూస్తున్నంత సేపు మా 'బేబీ' మూవీ చూస్తున్నంత ఎగ్జైట్‌మెంట్ కలిగింది. తెలుగులో మనమే రిలీజ్ చేద్దామని మారుతి అన్నారు. అలా ఈ ప్రాజెక్ట్ మా చేతిలోకి వచ్చింది. దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ కాంటెంపరరీగా ఈ సినిమాను రూపొందించారు' అని తెలిపారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, 'సినిమా చూస్తుంటే ఎంత రియలిస్టిక్‌గా చేశారనిపించింది. హీరో ప్రేమ, సర్దుకుపోవడం ఈ రెండింటి మధ్య అతను పడే కాన్‌ఫ్లిక్ట్ ఎంతో హార్ట్ టచింగ్‌గా ఉంటుంది' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.